


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప
మరియు
అన్నమయ్యజిల్లా

శనివారం 24 జనవరి 2026

పేజీలు - 08


## బద్వేలు టీడీపీలో తారా స్థాయికి చేరుకున్న



# అధిపత్య పోరు



**పోటాపోటీగా ఇరువర్గాలు బద్వేలు పోరుమామిళ్లలో లోకేష్ జన్మదిన వేడుకలు..**

**బద్వేలలో సూర్యనారాయణ రెడ్డి వర్గం ఏర్పాటు చేసిన ప్లెక్సీలు చించి వేసిన గుర్తు తెలియని వ్యక్తులు..**

**ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తం..**

**భారీ ర్యాలీలతో బల ప్రదర్శన చేసిన ఇరు వర్గాల నాయక్తులు కార్యకర్తలు..**

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గంలో గత కొద్దిరోజులుగా తెలుగుదేశం పార్టీలో ఆదిపత్య పోరు కొనసాగుతూ వచ్చింది. కొన్ని నెలల కిందట బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జి మార్పుపై తెలుగుదేశం అధిష్టానం ఐవిఆర్‌స్ నిర్వహించింది. బద్వేల్ నియోజకవర్గం లో గత 20 సంవత్సరాల నుంచి టీడీపీ పార్టీ నిలబెట్టిన నాయకుడిని గెలుపు నోచుకోకపోవడంతో ఆరా తీసిన అధిష్టానం బద్వేలు నియోజకవర్గం ఇన్చార్జిరి మార్పు చేస్తే పార్టీకి మేలు జరుగుతుంది అనే దృఢ సంకల్ప ముతో నియోజకవర్గ పరిధిలోని ప్రజలను ఐవిఅర్‌స్ ద్వారా ప్రస్తుతం నియోజకవర్గ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న మాజీ మంత్రి బీజవేముల వీరారెడ్డి మనవడు రితీష్ రెడ్డి నాయకత్వం వహిస్తుండగా అదే పార్టీకి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ డిసిసి బ్యాంకు చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ఇరువురి పేర్లను ఐవిఅర్‌స్ ద్వారా సేకరించడం మొదలు అప్పటి నుంచి వీరిద్దరి మధ్యన అధిపత్య పోరు తీరా స్థాయికి చేరుకోవడంతో ఆధిపత్యపరు వల్ల టిడిపి పార్టీ కి నష్టం జరుగుతుందని సందేహం రావడంతో కొద్దిరోజులుగా నియోజకవర్గ ఇన్చార్జి పై ప్రకటన చేయకుండా చెక్ పెట్టారు. రితీష్ రెడ్డి నాయకత్వాన్ని విభేదించిన వారు ఒక్కొక్కరు సూర్యనారాయణ రెడ్డి నాయకత్వం కావాలంటూ ప్రకటనలు చేయడంతో పాటు ఈ మధ్యకాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బద్వేల్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల మనోభావాలను ముఖ్యమంత్రి దృష్టికి సూర్యనారాయణ రెడ్డి వర్గానికి చెందిన పలువురు నాయకులు ఆయనకు వివరించారు. నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా సూర్యనారాయణ రెడ్డి సొంత మండలం అట్లూరు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించాలని చర్చలు జరుగుతుండగా వేల రూపాయలు గెలుపొందిన వారికి నగదు బహుమతులు ఇవ్వవలసి ఉండగా పోటీలు మేము నిర్వహిస్తాం మేము నిర్వహిస్తామంటూ రితీష్ రెడ్డి వర్గం సూర్యనారాయణ రెడ్డి వర్గం పోటాపోటీగా క్రికెట్ పోటీలు నిర్వహించడంతో టిడిపి పార్టీలో ఇరు వర్గాల మధ్యన పచ్చగడ్డి వేస్తే భగ్గుమన్న రీతిలో తీవ్రస్తాయికి చేరుకోవడం చేరుకున్నది. పోటాపోటీగా పోటీలోగెలుపొందిన వారికి ఇరు వర్గాల నాయకులు దాదాపుగా 15 లక్షల రూపాయలు నగదు బహుమతిని అందజేశారు. ఇటీవల కాలంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి ..మిగతా 8పేజీలో

## కలెక్టర్ నిశాంత్ కుమార్‌తో

# నల్లారి భేటీ



**పీలేరు మేజర్‌న్యూస్ :** ఇటీవల మదనపల్లి కేంద్రంగా కూటమి ప్రభుత్వం జిల్లాగా ప్రకటించడంతో నూతనంగా పరిపాలన ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఐఏఎస్ తో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. మదనపల్లి జిల్లా పరిధిలో ఉన్న నియోజకవర్గాల అభివృద్ధి, కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంశాలపై నాయకులు, ప్రజా ప్రతినిధులు ,అనుబంధ సంఘాలతో కలిసి ఆయన ఛాంబర్ లో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి జిల్లా పరిధిలో ఉన్న సమస్యలు తమ దృష్టికి వస్తే పరిష్కరిస్తూ తమ వంతు సహకారం ప్రజలకు అందించాలని ఆయన విన్నవించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాదర్బార్, ప్రజావాణి కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ నున్నట్లు తెలిపారు. అందులో భాగంగా రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు సుగువాసి ప్రసాద్ బాబు

## 43 ఎకరాల ప్రభుత్వ

# భూమి అన్యాక్రాంతం



**ఎంపీపీ ముద్దా వెంకట సుబ్బారెడ్డి ఆరోపణలు**

**పుల్లంపేట, మేజర్‌న్యూస్:** పుల్లంపేట మండలం అనంతసముద్రం రెవెన్యూ పరిధిలోని 43 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైనట్లు స్థానిక ఎంపీపీ (మండల ప్రజా ప్రతినిధి) ముద్ద వెంకటసుబ్బారెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఎంపీపీ చాంబర్లో పాత్రికేయలతో మాట్లాడుతూ, ఆయన ఈ తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఎంపీపీ వెంకటసుబ్బారెడ్డి, మండల తాసిల్దారు పుల్లారెడ్డి ..మిగతా 8పేజీలో

## ఘనంగా మంత్రి

# నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**రక్తదానం చేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం**

**500 పైగా రక్తదానం చేసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు**



**రాజంపేట, మేజర్‌న్యూస్:** తాతకు తగ్గ మనవడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా,ప్రజాసేవే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా నారా లోకేష్ ఆలోచనలు ఉంటాయని,నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలను నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక పార్టీ కార్యాలయం నందు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని జగన్ మోహన్ రాజు ప్రారంభించి వారు కూడా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు.



## ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

### కార్యకర్తల మధ్య కేక్ కటింగ్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, క్లస్టర్ ఇంఛార్జీ మహమ్మద్, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణారెడ్డి, మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, నాయకులు ఎద్దుల కొండ్రాయుడు, వెంకటస్వామి, ఫయాజ్, జబిబుల్లా, మడకశ్రీను, దక్కా రమేష్, పీరా, మల్లికార్జున, మారుతి, పూలబక్షు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభలో ఉపాధ్యాయ పాత్ర ప్రముఖం

### ఎంఇఓ వెంకట్రామిరెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** విద్యార్థుల విద్యాభివృద్ధి, వివిధ అంశాల్లోని ప్రతిభలో ఉపాధ్యాయుల పాత్ర ప్రముఖమైనదని ఎంఇఓ వెంకట్రామిరెడ్డి అన్నారు. స్థానిక భారతి ఎంపిపి పాఠశాల విద్యార్థులు అబ్దుల్ రెహమాన్, సుషాంత్ స్పెల్ బి పోటీల్లో ప్రతిభ కనబరచి జోనల్ స్థాయికి ఎంపికయ్యారు. ఎంఇఓ వెంకట్రామిరెడ్డి విద్యార్థుల ప్రతిభ పట్ల అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో కూడా మట్టిలో మాణిక్యాల వలె ఉత్తమ ప్రతిభావంతులు ఉన్నారని, వీరిని మెరుగుపర్చి వజ్రంలా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల దని సూచించారు. స్థానిక భారతి ఎంపిపి పాఠశాల విద్యార్థులు జోనల్ స్థాయి పోటీలకీ ఎంపిక కావడం హర్షణీయం అన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికయ్యేందుకు కృషి చేయాలని కోరారు. వసంత పంచమి సందర్భంగా సరస్వతి పూజా అనంతరం ఒకటో తరగతి విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి, పాఠశాల హెం ప్రసాద్, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, కవిత, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల మధ్య నారా లోకేష్ జన్మదిన వేడుక

### విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసిన టిడిపి శివ కొండారెడ్డి



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకను శుక్రవారం టిడిపి నగర మాజీ అధ్యక్షుడు సానపు రెడ్డి శివ కొండా రెడ్డి చిన్న చౌక్ ఎస్టి కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లల మధ్య కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువనేత నారా లోకేష్ పారిశ్రామికంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోయి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పెట్టుబడి దారులను ఆహ్వానించి, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్నదే మంత్రి నారా లోకేష్ ముఖ్య లక్ష్యమని చెప్పారు. యువగళం పాదయాత్రతో రాష్ట్ర చరిత్రలను తిరగరాసిన నారా లోకేష్ ఇలాంటి పుట్టినరోజులు నిండు నూరేళ్లు జరుపుకోవాలని, ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ లోకేష్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి రవిశంకర్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)





ఒక పక్క ఐటి శాఖ మంత్రిగా పరిశ్రమలు తీసుకొస్తూనే,విద్యాశాఖ మంత్రిగా విద్యకు టెక్నాలజీని జోడిస్తూ,నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారని,అదేవిధంగా మరో పక్క కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి,కార్యకర్తలకు అండగా నిలవడం జరిగిందన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత శిఖరాలను మంత్రి నారా లోకేష్ చేరుకోవాలని చమర్తి ఆకాంక్షించారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ,రక్తదానం ప్రాణదానంతో సమానమని,రక్త దాతలకు స్వయంగా చమర్తి జగన్ మోహన్ రాజు భోజనం వడ్డిచ్చి ధన్యవాదాలు తెలియజేశారు. మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు జగన్ మోహన్ రాజు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కలెక్టర్ నిశాంత్ కుమార్‌తో నల్లారి భేటీ

(మొదటి పేజీ తరువాయి)

మదనపల్లి ఎమ్మెల్యే షాజన్ భాషా, తదితర ఎమ్మెల్యేలతో కలిసి పక్షం రోజులకోసారి జిల్లా కార్యా లయంలో వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి వారికి న్యాయం చేసే విధంగా తగు జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన కలెక్టర్ కు తెలిపారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరే విధంగా చర్యలు చేపట్టాలని కూడా విన్నవించుకున్నారు.సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఐఏఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎలాంటి లోపాలు లేకుండా లబ్ధిదారులకు,ప్రజలకు చేరవేయడానికి తమ వంతు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

### నేతాజీని ప్రతి ఒక్కరూ

## ఆదర్శంగా తీసుకోవాలి

### మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర



**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు పట్టణం ప్రొద్దుటూరు రోడ్డులోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ కూడలిలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాచనూరు చంద్ర మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించి ఆయన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని మాచనూరు చంద్ర అన్నారు.దేశంలో అన్ని వర్గాలు, కులాలవారు ఒకే జెండా కిందికి నిలబడాలనేదే?? నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయం అన్నారు. నేతాజీకి మరణం లేదని ప్రతి ఒక్కరి గుండెల్లో ఆయన శాశ్వతం నిలిచిపోయారని తెలిపారు. ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించి ఆయన ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం భారత వాయు సేనలో విశిష్ట సేవలు అందించి పదవి విరమణ చేసిన గండికోట చెన్నకేశవులు ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాశం అనిల్ , పందిటి పెద్దయ్య, కొట్టే జయరాం, గుర్రం సత్యనారాయణ ,ఏ1 సురేష్, ఎల?సి పుల్లయ్య, హరి, రఘు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వసంత పంచమి వేడుకలు



**ముద్దనూరు మేజర్ న్యూస్:** ముద్దనూరు పట్టణంలోని శ్రీ సువిధ విద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో భక్తిశ్రద్ధలమధ్య వసంత పంచమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఇక్కడి పాఠశాల ఆవరణంలోని సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి వసంత పంచమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ మల్లీశ్వరి ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనేకమంది చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో వసంత పంచమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.

## భక్తి శ్రద్ధలతో వసంత పంచమి వేడుకలు

### కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** భక్తి శ్రద్ధలతో వసంత పంచమి వేడుకలను నిర్వహించినట్లు శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి వెల్లడించారు. శుక్రవారం పాఠశాల ఆవరణంలో దేవి సరస్వతి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఆయన మాట్లాడుతూ విద్యారంభానికీ ఈ పర్వదినం ఎంతో ముఖ్యమని, చిన్న వయసులోనే విద్యపై ఆసక్తి పెంపుదలకు అక్షరాభ్యాసం ప్రధాన ఉద్దేశమన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
శనివారం
24 జనవరి 2026

# యంగ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేపు ఉచిత వైద్య శిబిరం

**- వ్యవస్థాపక అధ్యక్షులు తగాది రాజశేఖర్ వెల్లడి**



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెంగళూరు నగరం,వైట్ ఫీల్డ్ నందు గల వైదేహి సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి వారి సహకరముతో రేపు అనగా (ఆదివారం) ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.కొత్తకోట పట్టణం,బీసీ కాలనీ,శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం ప్రక్కన ఉన్న ఎంపిపి పాఠశాలలో ఉదయం 11 గంటల నుండి 2 గంటల వరకు నిర్వహించబడునన్నారు.ఈ వైద్యశిబిరంలో క్యాన్సర్,గుండె,బి.పి. షుగర్,కీళ్ళు,ఎముకలు,కిడ్నీ,గ్యాస్ట్రో ఎంట్రాలజీ,ఈ.ఎన్.టి వ్యాధులతో బాధపడుతున్న మరియు (ప్లాస్టిక్ సర్జరీ అవసరం ఉన్నవారికి) అనుభవం ఉన్న వైద్యనిపుణులతో పరీక్షలు చికిత్స చేయబడునన్నారు.డా ఎన్.టి.ఆర్ వైద్యసేవ మరియు ఆయుష్మాన్ భారత్ పీఎంజెఏవై ద్వారా ఉచితంగా శస్త్రచికిత్స చేయబడునన్నారు.ఈ వైద్యశిబిరానికి ముఖ్య అతిథులుగా జి.వి.పల్లవి,నగర పంచాయతీ కమిషనర్,అబ్దుల్ షుకూర్,ఎంపిడిఓ, బావాజాన్,తహసీల్దార్,మెడికల్ ఆఫీసర్ మొహమ్మద్ ఎస్తాని,రెడ్డి శేఖర్ ఎం.ఈ.ఓ,గోపాల్ రెడ్డి సీఐ,సుజిత ఎం.ఎల్.హెచ్.పీ,బి.సుశీల ప్రధానోపాధ్యాయులు,రెడ్డమ్మ ఏఎన?ంలు హాజరవుతారన్నారు.ఈ వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.మరిన్ని వివరాలకు యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ 9916073322,లోకేష్ భరణి (వైదేహి హాస్పిటల్స్,బెంగళూరు) 9535197749 సంప్రదించాలన్నారు.

# గ్రూప్ రాజకీయాలకు స్వస్తి పలుకుదాం

**కూటమి పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేద్దాం..**
**పీలేరు శాసన సభ్యులు నల్లారి.!!**



పీలేరు మేజర్ న్యూస్ : గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలుకుతూ కూటమి పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకెళ్లాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణంలోని ప్రజా ప్రతినిధులు,కూటమి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, అభిమానులు ఆయనకు గజ పూల మాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు సుగువాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మన మీద నమ్మకంతో ప్రజల అభిప్రాయం మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మదనపల్లి పట్టణానికి జిల్లాగా ప్రకటించడం హర్షనీయమని ఆయన అన్నారు. గ్రూపు రాజకీయాలతో ఒరిగేది ఏమీ లేదని కూటమి పార్టీ ఆదేశాల మేరకు చంద్రబాబునాయుడు సరద్యంలోశ్రీ పార్టీ బలోపేతం కోసమే పని చేయాలని సూచించారు.

# పిటియంలో ఘనంగా నారాలోకేష్ జన్మదిన సంబరాలు



పెద్ద తిప్ప సముద్రం మేజర్న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి మరియు మానవవనర్ల శాఖ మంత్రివర్యులైన నారా లోకేష్ జన్మదిన సంబరాలను శుక్రవారం పిటియం స్థానిక బస్టాండ్ కుడలి వద్ద తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం నాయకులు కార్యకర్తల మధ్య టిడిపి మండల కన్వీనర్ ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి గూటం ఈశ్వరప్ప. మాజీ సింగల్ చైర్మన్ కిట్టన్న. మాజీ సర్పంచ్ రియాసత్ అలీ ఖాన్ లు నారా లోకేష్ జన్మదినం పురస్కరించుకొని కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.అనంతరం అన్నదాన కార్యక్రమం తో పాటు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పట్టా చంద్రమోహన్ రెడ్డి. మస్తాన్. రమేష్ రెడ్డి రామచంద్ర. సికిందర్. ప్రభాకర్. గ్రామ కమిటీ అధ్యక్షులు రవి. రామాంజి. మాజీ ఎంపిటీసీ చిన్న. కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి బలోపేతానికే నూతన కమిటీలు ఏర్పాటు

**- వైకాపా మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్ అహ్మద్ వెల్లడి**



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: క్షేత్రస్థాయిలో వైయస్సార్సీపిని బలోపేతం చేయడానికే నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు వైకాపా జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు,మాజీ ఎంపిపి పాగొండ ఖలీల్ అహ్మద్ పేర్కొన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని ఫామ్ హౌస్ నందు బి.కొత్తకోట మండలం రూలర్ పరిధిలోని గ్రామాలు బి.ఎల్.ఎలు మరియు అబ్జర్వర్లను ఎంపీటీసీలు,మరియు సర్పంచులు సమక్షంలో నియమించారు.ఈ సందర్భంగా ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకులు,కార్యకర్తలు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.పార్టీకి నిస్వార్ధంగా సేవలు అందించే వారికి పదవులలో తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు.తంబళ్లపల్లి నియోజకవర్గం వైసీపీ నాయకులు,కార్యకర్తలకు ఎమ్మెల్యే ద్వారకన్న అన్నివేళలా అండగా ఉంటున్నారని కొనియాడారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న కార్యకర్తలకు ఆర్థిక సహాయం చేస్తూ తానున్నానంటూ భరోసా కల్పిస్తున్నారన్నారు.బి.కొత్తకోట మండలం రూలర్ పరిధిలోని గ్రామాలు అబ్జర్వర్లుగా నియమితులైన వారు స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.అదేవిధంగా ఇప్పటినుండే ఒక ప్రణాళికను రూపొందించుకుని 2029లో తంబళ్లపల్లి ఎమ్మెల్యేగా మూడోసారి ద్వారకనాథ్ రెడ్డిని,ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిను రెండోసారి గెలిపించుకుందామని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి హరి,వైసీపీ మండల అధ్యక్షుడు ప్రదీప్ రెడ్డి, వైసిపి టౌన్ అధ్యక్షుడు సి.ఆర్ చిన్నకృష్ణ, వైస్ ఎంపీపీ ఖాదర్ వలీ, ఎంపీటీసీలు సుబ్బయ్య నాయుడు,రామసుబ్బారెడ్డి,ఎల్లప్, జయరామరెడ్డి, సర్పంచులు నాగిరెడ్డి,దేవేందర్ రెడ్డి,రవి,సాంబశివ, లక్ష్మీనారాయణ, కో- ఆప్షన్ మెంబర్ నాసర్, మండల వైసిపి నాయకులు,పాగొండ రఫీ,సబ్జీ, జయ, సాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీలేరులో ఘనంగా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



పీలేరు మేజర్ న్యూస్ : ఐటి మరియు మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో షమ, జిలాని దంపతుల ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంచిపెట్టారు.వారు మాట్లాడుతూ తాత గారి ఆశయం, తండ్రి గారి దార్శనికత పునికి పుచ్చుకొని విమర్శలకు తన పనితీరుతో తిప్పి కొట్టి, అవరోధాల్ని అధికమించి అఖండ విజయంతో రాష్ట్రంలో లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు రాష్ట్రానికి రప్పిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ తమదైన శైలిలో విద్యలో మార్పు తీసుకొస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు పునాదిగా నిలిచి యువ గళం సారథిగా నవ శకానికి నాంది పలికారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రముఖ నేత పోలిశెట్టి సురేంద్ర అలియాస్ (సాపల సూరి), కేజియన్ రెడ్డి భాష, షేక్ మోదిన్ భాష, బుజ్జు అతికా షఫీ, ఇస్మాయిల్, రెడ్డి ముని, నౌలాక్, అబిద్ అలీ, వసీం భాష, మహేష్, మహబూబ్ బాషా, పెద్ద పీర్ల హబీబ్, హేసానుల్లా, లడ్డు మరియు అల్లా బకష్ , బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు : సిద్ధవటం మండల టిడిపి నేతలు



సిద్ధవటం మేజర్ న్యూస్ : నవ్యాంధ్రప్రదేశ్ యువనేత, యువగళం పాదయాత్రతో ప్రజల కష్టాలను తెలుసుకొని వారి కష్టాలకు చరమగీతం పాడాలని దృఢ సంకల్పంతో రాజకీయాలలో పెను సంచలనం సృష్టిస్తూ వైసీపీ పార్టీ కంచు కోటగా ఉన్న మంగళగిరి నియోజకవర్గంలో లక్షకు పైగా మెజారిటీతో చరిత్రలో లేని విధంగా గెలుపొంది ఎమ్మెల్యేగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖల మంత్రిగా అలుపెరుగని కృషి చేస్తూ, ప్రజాసేవలో తండ్రికి మించిన తనయుడుగా పరుగులు తీస్తున్న మన యువ నాయకుడు, నారావారి నవ నాయకుడు శ్రీ నారా లోకేష్ గారికి 43వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ జనవరి 23వ తేదీన టిడిపి కుటుంబ సభ్యులు సిద్ధవటం మండలంలోని భాకరాపేట ఎన్టీఆర్ గ్రౌండ్లో భారీ కేకు కట్ చేసి ఒకరికొకరు తినిపిస్తూ లోకేష్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా సిద్ధవటం మండల సింగిల్ విండో చైర్మన్ దారపునేని దశరథ రామానాయుడు గారు మాట్లాడుతూ అగాధంలో ఉన్న మన నవ్యాంధ్రప్రదేశ్ ను తన యువగళం పాదయాత్రతో మేలుకొలిపి, ప్రజల కష్టాలను తెలుసుకొని నేడు ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రజలకు సేవ చేస్తున్న నారా లోకేష్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు ఇటువంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఐటీ హబ్ గా మార్చాలని, పార్టీని ప్రభుత్వాన్ని రెండు భుజాల మీద వేసుకొని నడిపిస్తున్న తన కు ఆ భగవంతుడు ఎంతో ఆయుషు, ఆరోగ్యాన్ని ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థించారు. మాజీ సిద్ధవటం మండల టిడిపి అధ్యక్షులు మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ మన యువ నాయకుడు, తండ్రికి తగ్గ తనయుడు శ్రీ నారా లోకేష్ గారికి 43వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు ప్రజల కోసం పడుతున్న కృషిని, ఆంధ్రప్రదేశ్ బావితరాల భవిష్యత్తు కోసం అనుసరిస్తున్న విద్యాసంస్కరణలను గుర్తు చేశారు. ఇప్పటికే అనేక పెద్దపెద్ద కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకొని శంకుస్థాపనలను నిర్వహించారని ఎలక్షన్ ముందు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా పాటిస్తూ మెగా డీఎస్సీ కానిస్టేబుల్ నియామకం మరియు ఐటి రంగంలో వేల సంఖ్యలో ఉద్యోగాల కల్పన సృష్టిస్తూ వారు చరిత్రను తిరగ రాస్తున్నారని అన్నారు. పిల్లల పుస్తకాల మీద నాటి తరం గొప్ప సంఘసంస్కర్తలను ముద్రించి పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు వారి పేర్లను పెట్టి పిల్లలకు వారి గొప్పతనాన్ని గుర్తుచేసే విధంగా మంచి నడవడికతో మెదులుతూ నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి అడుగుజాడల్లో నిధులుతో ఎంతో కఠిన పరిస్థితులను కూడా ఎదుర్కొంటూ రాష్ట్రానికి పెట్టుబడులు తెప్పిస్తున్నారని, టిడిపి భవిష్యత్తు నారా లోకేష్ గారి సంకల్పంతో ఎంతో బలంగా తయారవుతున్నదని వారికి పార్టీని మరియు ప్రభుత్వాన్ని నడిపించే బలమైన శక్తిని ప్రసాదించాలని ఆ భగవంతుడిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగూరు వీరభద్రుడు, సిద్ధవటం సింగిల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ రామానాయుడు, నిత్యపూజ స్వామి టెంపుల్ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్,మాజీ మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష, భాకరాపేట సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్ర,బొగ్గడి వారిపల్లి బొగ్గడి మహేశ్వర్ రెడ్డి,మూలపల్లి మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, మామిడి రమణారెడ్డి, చంటిగారిపల్లి వెంకట్రామిరెడ్డి, సుబ్బారెడ్డి, మాచుపల్లి సీనియర్ లీడర్స్ శేఖర్ రెడ్డి, పిచ్చిరెడ్డి, పొన్నవోలు సుబ్బయ్య, రమణరెడ్డి, జ్యోతి గొల్లపల్లి మల్లికార్జునరెడ్డి, మాధవరం పెగడ హరి ప్రసాద్, షేక్ ఖాదర్ బాషా, షేక్ కమల్ బి, ఉప్పరపల్లి మహిళా నియోజకవర్గ నాయకురాలు కోటపాటి సుబ్బమ్మ, భాకరాపేట వెంకట్రామయ్య నాయుడు ఈశ్వర్ నాయుడు,యువ నాయకులు కాడే శ్రీకాంత్,కాడే రెడ్డియ్య,కాడే శ్రీను, ఎర్ర నాగు శ్రీను, నరేంద్ర భూపతి నాయుడు, నరేష్ నాయుడు, భాస్కర్ నాయుడు మరియు మామిళ్ల మురళి రాయల్ తదితర మండలంలోనిటిడిపి కుటుంబ సభ్యులు నారా లోకేష్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి వారి యువనాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఉన్నత స్థానంలో నిలపాలని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఉజ్వల భవిష్యత్తును కల్పించాలని దానికి తగిన శక్తిని ఆ భగవంతుడు వారికి ప్రసాదించాలని వారందరూ కోరుకుంటూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు

# సరస్వతి శిశుమందిర్‌లో చిన్నారులకు అక్షరాభ్యాసం

**150 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం**

**భక్తిశ్రద్ధలతో సరస్వతీదేవి పూజ**



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణము లోని పోరుమామిళ్ల రోడ్డులో గల శ్రీ సరస్వతి శిశు మందిరం నందు శుక్రవారం సరస్వతి దేవి పుట్టిన రోజు సందర్భంగా ఈ మాఘ శుద్ధ పంచమి రోజు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వ హించారు. అక్షరాభ్యాసం కార్యక్రమం కొలత వేద పండితులచే హోమాధి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో సరస్వతి శిశు మందిర నిర్వాహకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 150 మంది తల్లిదండ్రులు తమ పిల్లల పేర్లు నమోదు చేసుకొని అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం చెన్నమ్మ కోటి రామకోటి రాజు, కొండ పల్లి సుభాష్, కండక్టర్ శ్రీనివాసులు, పల్లె రమేష్ రెడ్డి, పెద్ది సుధాకర్, బాల నరసింహులు , బోలా నారాయణ రిటైర్డ్ హెడ్మాస్టర్ శ్రీనివాసులు , సత్యం, స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసులు గారు ఉపాధ్యాయులు లు విద్యార్థుల తల్లిదండ్రులు చిన్నారులు కార్యక్రమంలో పాల్గొనారు.

# ప్రమాదంలో మృతి చెందిన పార్థివదేహాలను సందర్శించిన ఎమ్మెల్యే



**కడప రూరల్ మేజర్ న్యూస్:** కర్నూలు, కడప జాతీయ రహదారిపై నంద్యాల జిల్లా సిరివెళ్ల మెట్ట వద్ద బస్సు టైర్ పగిలి కంటైనర్ ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందిన నగరం 40 వ డివిజన్ మరియాపురం కు చెందిన నవీన్ కుమార్, అభిషేక్ పార్తివదేహాలను శుక్రవారం ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి సందర్శించి, పూలమాలలు వేసి అశ్రునివాళులు అర్పించారు. పుట్టెడి దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పి, మరణించిన వారి ఇరువురి కుటుంబాలకు పదివేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కష్టపడి పని చేస్తూ కుటుంబానికి ఆసరాగా నిలిచే ఇద్దరు యువకులు ఇలా అకాల మరణం చెందడం తీరనిలోటని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు.

# నగరంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరం**

**జువైనల్ హోమ్, వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాలు**





**కడప రూరల్, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఐటి, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం నగరంలో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి లోకేష్ పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. రక్తదాన శిబిరంలో పలువురు టిడిపి యువత, కార్యకర్తలు రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచి, యువగళం పాదయాత్రతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన లోకేష్ పోరాట పటిమ సాటిలేనిదని అన్నారు. ఆయన సాగించిన అలుపెరగని పోరాటమే నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి బలమైన పునాది వేసిందని ఆమె గుర్తు చేశారు. మంత్రిగా రాష్ట్రానికి భారీ పెట్టు బడులను తీసుకువస్తూ, ఐటీ రంగంలో ఆంధ్రప్రదేశ్ను అగ్రగామిక నిలబె ట్టేందుకు ఆయన చేస్తున్న కృషి అమోఘమని చెప్పారు. అటు విద్యారంగంలో సంస్కరణలు, ఇటు యువతకు ఉపాధి కల్పనలో లోకేష్ విజన్ రాష్ట్ర ప్రగతికి దిక్సూచిగా నిలుస్తుందని ప్రశంసించారు. ఆపదలో ఉన్నవారికి రక్తం అందించి ప్రాణదాతలుగా నిలవడమే లోకేష్ కు ఇచ్చే నిజమైన జన్మదిన కానుక అని అన్నారు. లోకేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం జువ్వైనల్ హోమ్, ప్రేమాలయం వృద్ధాశ్రమంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని, పిల్లలకు, వృద్ధులకు భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ ఈసీ 77 వ జయంతి వేడుకలు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఈసీ గంగిరెడ్డి 77 వ జయంతి సందర్భంగా పులివెందుల పట్టణం, పార్నపల్లి రోడ్ లోని దీనబంధు మానసిక వికలాంగుల ఆశ్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో డాక్టర్ ఈసీ గంగిరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు డాక్టర్ ఈసీ గంగిరెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా వైద్య రంగంలో పేద ప్రజలకు ఆయన చేసిన సేవలు ప్రజల మనసుల్లో చిరస్మరణీయం అన్నారు. అనంతరం మానసిక వికలాంగులకు పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఆశ్రమం నిర్వాహకులు జనార్దన్ రెడ్డి, సేవాసమితి సభ్యులు చాంద్ బాషా, రాజా తదితరులు పాల్గొన్నారు.

# వర్షాధార ప్రాంత అభివృద్ధి శిక్షణ కార్యక్రమం



**తొండూరు,మేజర్‌న్యూస్:** వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం గురించి రైతులకు అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కె రాజు గారి ఆధ్వర్యంలో తొండూరు రైతు సేవ కేంద్రం నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షదార ప్రాంతంలో రైతుల ఆదాయం పెరగడానికి వ్యవసాయము, పశీడ్ల తోటల పెంపకం, పాడి పరిశ్రమలతో పాటు గా వానపాముల తయారీ, తేనెటీగల పెంపకం, చేప పిల్లల పెంపకం, వంటి సమీకృత వ్యవసాయ పద్ధతుల ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చుని మండల వ్యవసాయ అధికారి కే రాజుగారు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల పశువైద్యాధికారి ఈ. రఘు బాలకృష్ణ మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకం, గొర్ల పెంపకం సైలెస్ ( పచ్చ గడ్డిని ఎక్కువ రోజులు నిల్వ చేయడం) వంటి మొదలైన వాటి గురించి వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆత్మ ఏటీఎం ఎస్. తరుణ్ చందా రెడ్డి మరియు నాగ సుబ్బరాయుడు, పకృతి వ్యవసాయ సిబ్బంది, వివిఎ సతీష్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# వల్లూరులో ఐచర్ లారీ ఢీ - వ్యక్తికి తీవ్ర గాయాలు

**జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం**

**గాయపడిన వ్యక్తిని రిమ్స్‌కు తరలింపు**



**వల్లూరు మేజర్‌న్యూస్:** కడప – తాడిపత్రి జాతీయ రహదారి వల్లూరు మండల పరిధిలోని ఏ.ఓబాయపల్లి గుడి సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది, టిఫిన్ సెంటర్‌లో టిఫిన్ చేసిన అనంతరం నడుచుకుంటూ తన పంచర్ షాప్ వద్దకు వెళ్లేందుకు రోడ్డు దాటుతున్న వ్యక్తిని వేగంగా వచ్చిన ఐచర్ లారీ ఢీకొట్టింది, ఈ ప్రమాదంలో బాధితుడికి తలకు తీవ్ర గాయాలు కాగా, విషయం తెలుసుకున్న వల్లూరు పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు, గాయపడిన వ్యక్తిని 108 అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వల్లూరు పోలీసులు తెలిపారు.

# విబిజిరామ్‌జీ చట్టం వద్దు మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టంనే అమలుపరచాలి

**కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జి ధ్రువకుమార్ రెడ్డి**



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజవర్గం సింహాద్రిపురం మండలం గురుజాలలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి సింహాద్రిపురం మండల పార్టీ అధ్యక్షుడు వైయస్ హర్ష రెడ్డి, పులివెందుల పట్టణ అధ్యక్షులు బోనాల కాధర్ వల్లి, పులివెందుల మండలాధ్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి,రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి రాయపాటి రాజా,నగర ఉపాధ్యక్షులు చంద్ర బాబులతోకలిసి విబి జీ రామ్ జి చట్టం వద్దు మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం అమలు పరచాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉంటే కేంద్రం 90% నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10% మాత్రమే నిధులు ఇస్తున్నందువల్ల ఇప్పటివరకు ఇబ్బంది జరగకుండా ఉపాధి కూలీలకు పని దొరకడమే కాకుండా కూలీల సొమ్ము ఎవరి బ్యాంకు ఖాతాలో వాళ్లకు వచ్చేవి అన్నారు అది కాకుండా విబి జీ రామ్ జీ చట్టం అమలు అయితే కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చాలి అందువల్ల రాష్ట్రాలు ఈ రుణాన్ని చెల్లించలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తారన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ ఆశ్రమంలోమంత్రి లోకేష్ ఘనంగా జన్మదిన వేడుకలు

**వృద్ధులకు దుప్పట్లు అన్న ప్రసాద వితరణ - ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ.**



బద్వేల్, మేజర్‌న్యూస్: ఐటి, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవా రం తెలుగుగంగ కాలనీ నందు వున్న ఆనంద నిలయంలో వృద్ధులు ఆశ్రమంలో అనాధ వృద్ధుల మధ్య మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుక లు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ తండ్రి బాటలో పయనిస్తూ రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరుపేదరికం నిర్మూలించే దిశగా అదే విధంగా పేదల కోసం అహర్నిశలు కృషి చేస్తూన్న రాష్ట్ర మంత్రి టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను వృద్ధాశ్రమంలో సర్వస్వం కోల్పోయిన అనాధలమధ్యన జన్మదిన వేడుకలు జరుపుకోవడం పూర్వజన్మ సుకృతం అని ఆమె కొనియాడారు. అనంతరం కేకు కట్ చేసి నారా లోకేష్ జన్మదిన అభినందనలు తెలిపారు. కార్యక్రమం అనంతరం వసితి గృహము లోని వృద్ధులకు అన్నదానం నిర్వహించారు అదేవిధంగా వారికి చలికాలం కావడంతో అవసరమైన మేరకు దుప్పట్లును బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చేతులమీదుగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమం నందు తెలుగుదేశం సీనియర్ నాయకులు కనుమర్లల్ల పూటి వరప్రసాద్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొలి శెట్టి నాగరాజా ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షుడు బాలాజీ గ్రూప్స్ ఎండి కె వి సుబ్బారావు సీనియర్ నాయకులు శివయ్య స్వామి చెవుల కృష్ణమూర్తి ఎల్లనూరు రమణ లకిడి విజయభాస్కర్ పెద్ద బసవయ్య దర్శి వెంకటసుబ్బయ్య. నూగుల వ్యాపారి వెంకటసుబ్బయ్య ఆశ్రమ నిర్వాహకుడు రవికుమార్ తదితర తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీలేరులోని శ్రీ భువన విద్యాలయంలో వసంతపంచమి అక్షరాభ్యాసం



పీలేరు మేజర్ న్యూస్: పీలేరులోని శ్రీ భువన విద్యాలయంలో శుక్రవారం వసంతపంచమి సందర్భంగా అక్షరాభ్యాసం పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విద్యారంభానికి ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం ఘనంగా ఏర్పాటు చేసింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో సరస్వతి దేవిని ప్రత్యేకంగా అలంకరించి, వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి విద్యాబుద్ధులు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల కరెస్పాండెంట్ జి.ఉమా రమాదేవి మాట్లాడుతూ, విద్యే జీవితానికి పునాది అని, వసంతపంచమి రోజున అక్షరాభ్యాసం చేయడం ఎంతో శుభప్రదమని తెలిపారు. చిన్న వయసులోనే విద్యపై ఆసక్తి పెంపొందించేందుకు ఇటువంటి సంప్రదాయ కార్యక్రమాలు ఎంతో అవసరమని ఆమె అన్నారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.గుణలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థుల్లో జ్ఞానం, సృజనాత్మకత పెంపొందించడంలో సరస్వతి దేవి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. అక్షరాభ్యాసం ద్వారా పిల్లల విద్యా ప్రయాణం శుభారంభం కావాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను తిలకించారు. కార్యక్రమం భక్తి భావంతో, ఆధ్యాత్మిక వాతావరణంలో సాఫీగా ముగిసింది.

## అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ దార్ల రాజశేఖర్



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు లోని ప్రభుత్వం బాలికల ఉన్నత పాఠశాల మరియు కళాశాల ( గర్ల్స్ హై స్కూల్) లో మధ్యాహ్న భోజన పథకం మిడ్ డే మీల్స్ ను పరిశీలించి అక్కడ ఉన్న విద్యార్థినులతో మాట్లాడి సమస్యలను తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి శెట్టిపల్లి పెంచలయ్య, చంద్ర పాల్గొన్నారు.

## రైల్వే కోడూరులో రక్తదాన శిబిరం



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : ప్రజాసేవే లక్ష్యం నారా లోకేష్ బర్త్?డే సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం పార్టీ కార్యక్రమానికి మానవత్వపు ముద్రా రైల్వే కోడూరులో ముక్కా రూపానంద రెడ్డి రక్తదాన సంకల్పం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని రైల్వే కోడూరు నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లిరైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో పెద్ద సంఖ్యలో యువకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి దాతకు సర్టిఫికెట్లు అందజేశారు. సమాజానికి అవసరమైన సమయంలో సేవ చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ముక్కా రూపానంద రెడ్డి పేర్కొన్నారు. ప్రజాసేవను ప్రధాన ధ్యేయంగా తీసుకుని తెలుగుదేశం పార్టీ నాయకత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని పాల్గొన్నవారు ప్రశంసించారు. ఈ కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందనను పొందింది.ఈ కార్యక్రమం లో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించిన యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి



రైల్వేకోడూరు పట్టణం ప్రసిద్ధ శ్రీ భుజంగేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు వసంత పంచమి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు, ఈ కార్యక్రమంలో లిరైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు, యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొని చిన్నారులకు ఆశీర్వాదాలు అందించారు. ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూలి,"విద్యకు, జ్ఞానానికి ప్రతీకగా నిలిచే వసంత పంచమి రోజున అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని.. విద్య, సంస్కృతి, సంప్రదాయాలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని.. నారా లోకేష్ సారథ్యంలో ఈనాడు ఆంధ్ర రాష్ట్ర విద్యాశాఖ ఎంతో అభివృద్ధి సాధించిందని.. ఇటు చదువు అటు ఉద్యోగ అవకాశాల కల్పనలో లోకేష్ ఆలోచన శైలి రాబోయే కాలంలో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తుందని" అన్నారు. కార్యక్రమం అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ముక్కా సాయి వికాస్ రెడ్డి గారిని పూలమాల వేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తులసి రామకృష్ణ ఆధ్వర్యంలో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

### - ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా - వైసిపి కౌన్సిలర్ల ఆరోపణలను తిప్పికొట్టిన శాసనసభ్యులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో 20వ వార్డు కౌన్సిలర్ తులసి,విశ్వ బ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆవారిల సంయుక్త ఆధ్వర్యంలో ఏపి ఐటి మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ శాసనసభ్యులు షాజహాన్ బాషా,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు మరియు తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులుపెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా తులసి రామకృష్ణలతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అలాగే లోకేష్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరుగుతుందన్నారు.ఏపీ రాష్ట్రానికి దిక్సూచి నారా లోకేష్ అని కితాబునిచ్చారు.ఏపీ రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్థానాన్ని భర్తీ చేసే సత్తా నారా లోకేష్ మాత్రమే ఉందన్నారు.114 ఏళ్ల మదనపల్లె వాసుల కల సాకారమైతే కనీసం కౌన్సిల్లో కృతజ్ఞత చెప్పిన సంస్కృతి కూడా ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లుకు లేదని ఎద్దేవా చేశారు.మదనపల్లి అభివృద్ధి గురించి మాట్లాడాలంటే వైసిపి కౌన్సిలర్లు పదిసార్లు ఆలోచించాలన్నారు.2009-14,ప్రస్తుతం 18 నెలల కాలంలో తాను చేసిన అభివృద్ధిలో పది శాతం చేసినా దమ్ము ఉంటే మాట్లాడేందుకు ఎక్కడైనా తాను సిద్ధమేనని ప్రకటించారు.గతంలో వైఎస?ర్సిపి నుంచి ఇద్దరు శాసనసభ్యులు మరియు మూడు పర్యాయాలుగా ఎంపీ ఉండి ఏమి అభివృద్ధి చేశారని నిలదీశారు.మదనపల్లి మదనపల్లెను పావుగా వాడుకొని ఆక్రమణలు,భూకబ్జాలకు పాల్పడ్డారని విమర్శించారు.మరొక్కసారి తెలుగుదేశం పార్టీ గురించి గానీ తన గురించి గానీ మాట్లాడితే చరిత్రహీనులుగా మిగిలి పోతారన్నారు.గడచిన 18 నెలల కాలంలో మదనపల్లె అభివృద్ధికి 75 కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందని ప్రకటించారు.ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆరు కోట్ల రూపాయల నియోజకవర్గంలో ఇవ్వడం జరిగిందన్నారు.మదనపల్లి పట్టణం టిప్పు సుల్తాన్ మైదానంలో మాజీ ముఖ్యమంత్రి మదనపల్లి అభివృద్ధికి 70 కోట్లు,పట్టణ అభివృద్ధికి 30 కోట్లు టిప్పు సుల్తాన్ మసీదుకు నిధులు,జామియా మసీదుకు నిధులు ఇస్తామని చెప్పిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ 1,2 డిపోల గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా),టిడిపి పట్టణ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ,మాజీ కౌన్సిలర్లు బాబు నాయుడు,రాధమ్మ,పులి మహాలక్ష్మి,నాగమణి,తమ్మిశెట్టి రామకృష్ణ,కొత్తిండ్లు దొరస్వామి నాయుడు,చీకలబైలు సర్పంచ్ మండ్యం ప్రభాకర్,కలిశం ప్రకాష్ నాయుడు,దేవా రమేష్,నాయి బ్రాహ్మణ సాధికార సమితి ప్రభాకర్,సికిందర్,హోటల్ శంకర,శివకృష్ణతోపాటు పెద్దసంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీటెక్ విద్యార్థుల ఉన్నత విద్యకు విదేశాల్లో విస్తృత అవకాశాలు





కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు మిట్స్ అల్యూమిని రిలేషన్స్ ఆధ్వర్యంలో కెరీర్ ఆపర్చునిటీస్ ఇన్ హైయర్ ఎడ్యుకేషన్ అనే అంశంపై శుక్రవారం అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి అయిన అంబటి చక్రధర్ రెడ్డి,మేనేజింగ్ డైరెక్టర్,జెరిసియా కన్సల్టెన్సీ,హైదరాబాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు విదేశాల్లో ఉన్నత విద్య చేయడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని,యూఎస్ఏ,యూకే,కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ, తైవాన్,జపాన్ వంటి దేశాల్లోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు ఇంజనీరింగ్కు సంబంధించిన మాస్టర్స్ (ఎంఎస్) మరియు పీహెచ్?డీ కోర్సులను అందిస్తున్నాయన్నారు.విద్యార్థుల విద్యార్హతలు,ఆసక్తి మరియు కెరీర్ లక్ష్యాలను బట్టి సరైన యూనివర్సిటీ మరియు కోర్సు ఎంపికలో సహకరిస్తామని,అలాగే వీసా డాక్యుమెంటేషన్,ఇంటర్వ్యూ సన్నాహాలు తన కన్సల్టెన్సీ ద్వారా అందిస్తున్నామని పేర్కొన్నారు.విద్యార్థులకు ఉన్నత విద్యలో అధునాతన తయారీ సాంకేతికతలు,రోబోటిక్స్,ఆటోమొబైల్,ఏరోస్పేస్ వంటి ప్రత్యేక విభాగాల్లో నైపుణ్యం పొందడానికి విదేశీ విశ్వవిద్యాలయాలు స్కాలర్షిప్‌లు,స్టైపెండ్లు ద్వారా అవకాశాలను కల్పిస్తున్నాయని తెలిపారు.ఆధునిక ప్రయోగశాలలు,పరిశోధన సదుపాయాలు మరియు పరిశ్రమలతో అనుసంధానం ద్వారా విద్యార్థులకు అంతర్జాతీయస్థాయి జ్ఞానం లభిస్తుందన్నారు.విదేశాల్లో ఎలక్ట్రానిక్స్,ఎలక్ట్రికల్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్లో ఉన్నత విద్య అభ్యసించడం వల్ల ప్రపంచ స్థాయి కెరీర్ అవకాశాలు,పరిశోధన మరియు ఇన్నోవేషన్లో పాల్గొనే అవకాశం,మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందడానికి విద్యార్థులు సరైన ప్రణాళికతో ముందుకు సాగడం అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో అల్యూమిని రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ జి.నాగశ్వేతా,ఆర్ అండ్ డి అసోసియేట్ డీన్ డాక్టర్ పి.శివయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి



పీలేరు మేజర్ న్యూస్ : సుభాష్ చంద్రబోస్" జయంతి సందర్భంగా శు క్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారిణి శ్రీమతి పద్మావతి, ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కిరణ్మయి, మెయిన్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్యారూఖాన్,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, సి ఆర్ పి లు మురళీధర్ రాజు నాగరాజ, మాధవి,శ్వేత, అశోక్, మరియు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

# జీవ జంతు కళ్యాణ్ దివాస్



రాజంపేట మేజర్ న్యూస్: జీవ జంతు కళ్యాణ్ దివాస్ ఉత్సవ సందర్భంగా శుక్రవారం రాజంపేట మండలం ఆకేపాడు గ్రామ నందు ఉన్న పశువులుకు పూజ కార్యక్రమలు చేయడం జరిగింది జంతు కళ్యాణ్ దివాస్ ఉత్సవం సందర్భంగా జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా రాజంపేట పశుసంవర్ధక శాఖ ఉపసంచారకులు డాక్టర్ కే విజయభాస్కర్ రావు మాట్లాడుతూ పశువుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమ దయ కరుణ కలిగి ఉండాలని వాటికి క్రమం తప్పకుండా వాక్సినేషన్ వేయించి వాటిని అనారోగ్యం గురికాకుండా కాపాడుకోవడం మన బాధ్యతని చెప్పారు ఉండాలని జంతు చట్టాల పైన అవగాహన కలిగుండాలని తెలియజేశారు మరియు ప్రాంతీయ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కే ప్రతాప్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యం గురించి వివరిస్తూ ప్లాస్టిక్ నుంచి జంతువులను కాపాడాలని జోనిటిక్ వ్యాధుల గురించి రైతులకు అవగాహన కల్పించి జెనెటిక్ వ్యాధు లు వ్యాపించకుండా టీకాలు వేయించుకోవాలని కుక్కల నుంచి వచ్చే రేబీస్ వ్యాధి నుంచి చాలా జాగ్రత్తగా ఉండాలని బేబీస్ వ్యాధి తపించకుండా క్రమం తప్పకుండా వేయించుకోవాలని రైతులకు తెలియజేశారు మరియు హెచ్ చేర్లపల్లి అధికారిని కే .భాగ్యవతి మాట్లాడుతూ జంతువుల సమక్షేమం దృష్టి పైన రైతులు మెరుగైన యాజమాన్ పద్ధతిలో అనుసరించాలని తద్వారా అధిక దిగుబడులను పొందొచ్చని రైతుల జీవన ఉపాధి పెరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది గంగరాజు ప్రియాంక పవన్ కళ్యాణ్ రాజేంద్ర. బాలాజీ రైతులు తదితరులు పాల్గొన్నారు..

## కలకడలో 25 మండలాల నుంచి విలేజ్ ఇమ్మర్షన్ ప్రోగ్రామ్



కలకడ మేజర్ న్యూస్ : ఈరోజు లోకల్ ట్రైనింగ్ సెంటర్ అన్నమయ్య జిల్లాలోని కలకడ లో 25 మండలాల నుంచి పంచాయతీ కార్యదర్శులు మరియు 19 మండలాల నుంచి డిప్యూటీ ఎంపీడీవోలు ట్రైనింగ్ సెంటర్ నందు విలేజ్ ఇమ్మర్షన్ అనే శిక్షణ కార్యక్రమం నిమిత్తం హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపు నుండి రాశీశ్రీఅస ఋరవ ఋఋఋవఎవత్ – రాదీవీ యూనిట్ నుండి స్టేట్ నుంచి స్పెషల్ అబ్జర్వర్ గా కీర్తన మేడం గారు కలకడ చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి విచ్చేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ డిప్యూటీ ఎంపీడీవోలు మరియు పంచాయతీ అభివృద్ధి అధికారులతో మాట్లాడుతూ అన్ని గ్రామా పంచాయతీలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క సూచనల మేరకు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కార్యక్రమంలో భాగంగా తడి పొడి చెత్త వేరు చేయడం మరియు పారిశుద్ధ్యము మెరుగుదల చేయడం అన్ని గ్రామాలలో వాహనము ద్వారా డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ చేయడము నిర్వహించాలని తెలియజేసి ఉన్నారు మరియు చెత్త నుండి తడి మరియు పొడి చెత్తను వేరు చేసుకోవడం చాలా ముఖ్యమైన కార్యక్రమం తడి చెత్త నుంచి అమూల్యమైన సంపద వర్మీ కంపోస్టు తయారీకి అవకాశం ఉందని తెలియజేశారు అలాగే పొడి చెత్తను సేల్స్ ద్వారా గ్రామపంచాయతీకి ఆదాయము చేపట్టవచ్చని తెలిపి ఉన్నారు అన్ని గ్రామ పంచాయతీలు రాబోయే రోజుల్లో చూడ చక్కని గ్రామాలుగా చెత్త రహిత గ్రామాలుగా తయారు చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కీర్తన మేడం గారు అలాగే ఎంపీడీవో కలకడ గారు, డిప్యూటీ ఎంపీడీవో గారు , పంచాయతీ కార్యదర్శి గారు, రిసోర్స్ పర్సన్ లు, సచివాలయం సిబ్బంది అలాగే 19 మండలాల నుంచి డిప్యూటీ ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

# తంబళ్లపల్లిలో టిడిపికి పూర్వవైభవం తీసుకొద్దాం

**- కార్యకర్తలకు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కొండంత అండ - తెదేపా సీనియర్ నాయకులు ఆర్.జె.వెంకటేష్ స్పష్టం**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలో పరిస్థితులను చక్కబెట్టేందుకు అధిష్టానం చర్యలు చేపట్టిందని,నాయకులు కార్యకర్తలకు ఏవైనా సమస్యలు ఉంటే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు నాలుగు నియోజకవర్గాల నాయకులు,కార్యకర్తలకు కిషోర్ కుమార్ రెడ్డి అందుబాటులో ఉన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ గత వైసిపి పాలనలో తంబళ్లపల్లెలో అడుగు పెట్టాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందని అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అక్కడ పర్యటించి పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారని ప్రశంసించారు.2024లో కూటమి ప్రభుత్వం అఖండ మెజారిటీతో విజయం సాధించిందని,తంబళ్లపల్లెలో మాత్రం ఓటమి పాలు కావడం జరిగిందన్నారు.ప్రస్తుతం ఆ నియోజకవర్గానికి ఇంచార్జ్ లేరని దీంతో నాయకులు,కార్యకర్తలకు తమ సమస్యలను ఎవరితో చెప్పుకోవాలో అర్థం కాక అసంతృప్తితో ఉన్నారన్నారు.తంబళ్లపల్లె నియోజకవర్గంతోపాటు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల టిడిపి నాయకులు,కార్యకర్తలకు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కొండంత అండగా ఉంటారన్నారు.నాయకులు,కార్యకర్తలు సమస్యలు ఏవైనా ఉంటే ఆయన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఇకపోతే ఇక్కడి ప్రజల చిరకాల ఆకాంక్ష అయినటువంటి జిల్లా సాధనలో ఆయన కృషి అమోఘమని కొనియాడారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్ద పట్టుబట్టి మరీ జిల్లాను సాధించారన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో నల్లారి కుటుంబం అన్నిళలా ముందుంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కంభం నిరంజన్ రెడ్డి,బోయకొండ ఆలయ మాజీ చైర్మన్ ఎస్.కె.రమణారెడ్డి,కొండ్రెడ్డి మద్దిరెడ్డి,టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్,డైరెక్టర్ జోళపాళ్యం దేవేంద్ర పెద్దఎత్తున టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# యునైటెడ్ జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**- జిల్లా అధ్యక్షులుగా బోనాసి జాన్ బాబు నియామకం - క్రైస్తవులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తాం**



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి నందు యునైటెడ్ జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీని శుక్రవారం పట్టణంలోని అక్షయ ఫంక్షన్ హాల్ నందు జరిగిన సమావేశంలో ఎనుకున్నారు.అన్నమయ్య జిల్లాలో గల క్రైస్తవ సంఘాల పాస్టర్లు,5 నియోజకవర్గాల నుండి ఈ సమావేశానికి హాజరయ్యారు.అనంతరం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఇందులో మదనపల్లెకు చెందిన బోనాసి జాన్ బాబును జిల్లా అధ్యక్షులుగా,కోశాధికారిగా జలజ ప్రసాద రావు,కార్యదర్శిగా పీలేరుకు చెందిన ఏ.డానియల్,ఉపాధ్యక్షులుగా రాయచోటికి చెందిన అంజన బాబు,పీలేరుకు చెందిన ధనరాజు,జాయింట్ సెక్రటరీలుగా సదుంకు చెందిన జాన్సన్,చిట్టిబాబు,జీవరత్నం,గుర్రంకొండకు చెందిన సుధాకర్,మొలకలచెరువుకు చెందిన సుధాకర్ రాజు,పుంగనూరుకు చెందిన సి.బాబు,ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా కలికిరికి చెందిన ఆనంద్,పుంగనూరుకి చెందిన ప్రసాద్,చౌడేపల్లికి చెందిన తిమోతి,మదనపల్లెకు చెందిన దేవమణి,సమూయేలు,ముఖ్య సలహాదారులుగా భక్తవత్సలంలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బోనాసి జాన్ బాబు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని క్రైస్తవ సంఘాలు,చర్చిల పాస్టర్లు సంయుక్తంగా యునైటెడ్ జిల్లా పాస్టర్ అసోసియేషన్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.క్రైస్తవులందరి కీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడడం,క్రైస్తవులకు మత పరమైన ఇబ్బందులు కలిగిన,ఎవరైనా దాడులు చేసిన వాటిని సమిష్టిగా ఎదుర్కొని అండగా నిలవడం,రానున్న రోజుల్లో జిల్లా కమిటీని మరింతగా విస్తరించి అందరిని భాగస్వాములు చేసి ముందుకు సాగుతామన్నారు.తనను జిల్లా కమిటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు చర్చి పాస్టర్లకు క్రైస్తవసంఘాల ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు అంజన బాబు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో క్రైస్తవ సంఘాలకు,క్రైస్తవ కుటుంబ సభ్యులకు,పాస్టర్లకు అండగా ఉంటూ అభివృద్ధి పథంలో ముందుకు సాగే విధంగా కృషి చేయడమే యునైటెడ్ జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ లక్ష్యమని పేర్కొన్నారు.ఇందులో భాగంగా నూతన కమిటీ ఎన్నుకోవడం క్రైస్తవులకు శుభపరిణామన్నారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లాలోని అన్ని మండలాల చర్చి పాస్టర్లు పాల్గొన్నారు.

## నారా లోకేష్ గారి 43వ జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



సిద్ధవటం మేజర్ న్యూస్ : రాజంపేట నియోజకవర్గం టిడిపి కార్యాలయం నందు చమర్తి జగన్మోహన్ రాజుగారి ఆధ్వర్యంలో యువ నాయకుడు భావితరాల ఆశాజ్యోతి టీడీపీ కార్యకర్తల ఆశా కిరణం, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి 43వ జన్మదిన సందర్భంగ ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరము కార్యక్రమంలో నియోజకవర్గంలోని యువకులు, నాయకులు, కార్యకర్తల నుండి విశేష స్పందన వచ్చింది. ఈ కార్యక్రమానికి సిద్ధవటం మండలంలోని టిడిపి నాయకులు పలువురు పాల్గొని తమ యువ నాయకుడు లోకేష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇటువంటి బృహత్తర కార్యాన్ని తలపెట్టి నిర్వహిస్తున్న నియోజకవర్గం ఇన్చార్జి శ్రీ చమతి జగన్మోహన్ రాజు గారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్, డాక్టర్ నాగూరి వీరభద్రుడు, సిద్ధవటం సింగల్ విండో చైర్మన్, దారపునేని దశరథ రామానాయుడు, నిత్య పూజ స్వామి దేవస్థానం చైర్మన్, జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి, కాడె శ్రీనివాసులు నాయుడు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్ర, పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి, తుర్ర ప్రతాప్ నాయుడు, నియోజవర్గ మహిళా లీడర్,కోటపాటి సుబ్బమ్మ, హరి ప్రసాద్, మహేశ్వర్ రెడ్డి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు మండలం శెట్టిగుంట గ్రామంలో డీసీఎమ?స్ చైర్మన్ జయప్రకాశ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర మినిస్టర్ ఆఫ్ స్టేట్ హెచ్?సీ?ఏం శ్రీ పెందుర్తి వెంకటేశ్ గారు మరియు లిరైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి గారి కుమారుడు యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై పాల్గొన్నారు. వసంత పంచమి పర్వదినం సందర్భంగా లక్ష్మీగారి పల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. విద్యార్థుల చదువుకు అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా విద్యాభివృద్ధిపై తమ కట్టుబాటును తెలుగుదేశం పార్టీ నాయకత్వం మరోసారి స్పష్టంచేసింది. అలాగే నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ నాయకుల త్యాగాలను స్మరించుకోవడం, యువతకు దేశభక్తి భావాలను నాటడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## లోకేష్ జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన తెలుగు యువత ఉపాధ్యక్షుడు జహంగీర్..!



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటి మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ జిల్లా యువత ఉపాధ్యక్షుడు భాష రక్తదాన శిబిరం లో ఆయన రక్తం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల అత్యవసర చికిత్సల సందర్భంగా ఒకరి ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి పలువురు ప్రాణాలు కాపాడాలని ఆయన తెలిపారు. రక్తదాన శిబిరాన్ని బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జి రితిష్ రెడ్డి సందర్శించారు అనంతరం శిబిరంలో రక్తదానం అందించే వారినిపరామర్శించి రక్తదానం చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రక్తదానం అనంతరం ప్రతి ఒక్కరికి పండ్లు సర్టిఫికెట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి కార్యకర్తలు రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం అందించారు..

## రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి



పులివెందుల మేజర్ న్యూస్: భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పులివెందుల పట్టణంలోని ఏపీ కార్ల లో అగ్రికల్చర్ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి వి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చు అన్నారు ముఖ్యంగా విద్యార్థులు హెల్మెట్ ధరించి సీట్ బెల్ట్ పెట్టుకొని వాహనాలు నడపాలన్నారు మద్యం సేవించి సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదన్నారు. ప్రమాద అరికట్టేందుకు ప్రతి వాహనదారులు తప్పనిసరిగా అధికారులు చెప్పే సూచనలు సలహాలు పాటించాలన్నారు. అనంతరం ట్రాఫిక్ సిఐ హాజీ వలి మాట్లాడుతూ ట్రాఫిక్ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులతో. పాటు వాహనాదారులకు ప్రజలకు అవగాహన ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం ప్రేమ్ కుమార్ అగ్రికల్చర్ కళాశాల ప్రిన్సిపల్ రమణారావు హార్టికల్చర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజ్. కళాశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలసపాడులో మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు



కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడులోని తెదేపా కార్యాలయంలో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రంతూ కేక్ కట్ చేసి.. నాయకులు, కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, కలసపాడు టౌన్ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ రెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ రసూల్, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈసీ గంగిరెడ్డి జయంతి వేడుకలు



**పులివెందుల మేజర్ న్యూస్ :** దివంగత నేత ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ ఈసీ గంగిరెడ్డి జయంతి వేడుకలను పులివెందుల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. డిగ్రీ కళాశాల రోడ్డులో ఉన్న వైఎస్ సమాధుల తోటలోని ఈసీ గంగిరెడ్డి సమాధి వద్ద రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి రెడ్డితో పాటు ఆమె తల్లి సుగుణమ్మ సోదరుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని మెయిన్ రోడ్ గంగిరెడ్డి పాత హాస్పిటల్ రిలయన్స్ స్మార్ట్ షాపింగ్ మాల్ పైన ఉన్న ఈసీ గంగిరెడ్డి ఫంక్షన్ హాల్ నందు జయంతి సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థనలో వైయస్ ప్రకాష్ రెడ్డి వైఎస్ ప్రతాపరెడ్డి వైఎస్ జోసెఫ్ రెడ్డి వైఎస్ మనోహర్ రెడ్డి తో పాటు మున్సిపల్ మాజీ చైర్పర్సన్ వైఎస్ ప్రమీలమ్మ వైయస్ మాధవి వైఎస?ర్సిపి మండల వేముల మండల కన్వీనర్ నాగేల్ల సాంబశివారెడ్డి రాష్ట్ర నూర్ భాషా సంఘం మాజీ అధ్యక్షుడు ఓతూరు రసూల్ ప్రభావతమ్మ నారాయణరెడ్డి తో పాటు వైఎస్ కుటుంబ సభ్యులు వైఎస్ఆర్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు వైఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ జనార్ధన్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. జయంతిని పురస్కరించుకొని పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకలకు భారీగా బయలుదేరిన టిడిపి నాయకులు



**కలసపాడు మేజర్ న్యూస్ :** మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా డిసిసి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి డాక్టర్ రాజశేఖర్ పిలుపుమేరకు మండలంలోని టిడిపి నాయకులు పామూరి బాలిరెడ్డి మండల టిడిపి యువ నాయకులు చంద్రగిరి ప్రహల్లాద రెడ్డి కల్లూరి దుగ్గి రెడ్డి ఆధ్వర్యంలో పోరుమామిళ్లలో చెరుకూరి రవి ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు కు భారీగా బయలుదేరిన కలసపాడు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ,ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మాజీ ఎంపిటిసి కడియం రామసుబ్బయ్య నాగేశ్వరరావు కలసపాడు జిలాని కొండపేట కృష్ణారెడ్డి రామాపురం శివారెడ్డి ముదిరెడ్డి పల్లె రామాంజనేయ రెడ్డి ఎం మల్లికార్జున జి రమణారెడ్డి సింగరాయ పల్లె ఓసూరి రమేష్ తలారి నరసయ్య సుబ్రహ్మణ్యం కలసపాడు మండలం టిడిపి నాయకులు ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటే చంద్రబాబు.. అవినీతి అంటే జగన్: టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి

పులివెందుల మేజర్ న్యూస్: పులివెందులలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారధి రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేను తెలియజేసేది ఏమంటే.. మొన్న జగన్ ఒక సంవత్సరంన్నర తర్వాత తాను ఆంధ్రరాష్ట్రంలో పాదయాత్ర చేస్తానని, ప్రజల్లో మమేకం అవుతానని, ప్రజా సమస్యలు తెలుసుకుంటానని గోదావరి జిల్లాలో వారి కార్యకర్తలతో చెప్పడం నేను విన్నాను, మీరు విన్నారు. ఈయన పాదయాత్ర చేయాల్సిందే. ఎందుకు చేయాలంటే.. తాను అధికారంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పరదాల చాటున, ఎలుక బొక్కలో ఎలుక దాక్కున్నట్టు దాక్కుని, ఐదు సంవత్సరాలు ఏ కార్యకర్తకు గాని ప్రజలకు గాని కనిపించలేదు. కాగడా వేసి వెతికినా కనిపించనే కనిపించలేదు. అదేవిధంగా తన తండ్రి తర్వాత తండ్రంతటి వాడు తన సొంత చిన్నాన్నను మధ్యరాత్రిలో నిద్రలేపి అత్యంత క్రూరంగా హతమార్చడం.. ఆ విషయాలన్నీ కూడా ఆయన పాదయాత్రలో ప్రస్తావిస్తే మరీ మరీ మంచిది. జగన్ పాదయాత్ర కాదు కదా, తలకిందులుగా పెట్టి యాత్ర చేసినా, కప్ప గంతులు వేసినా, పొర్లు దండాలు పెట్టినా ఇక అధికారంలోకి రావడం అనేది కళ అనేది తెలుసుకోవాలి ?ఆయన 2019 నుంచి 2024 వరకు ఆయన పరిపాలనా దక్షతను చూసే ప్రజలు 11 సీట్లతో పంగనామాలు పెట్టడం జరిగింది. ఈసారి ఆ రెండు పంగనామాలు కూడా ఉండవు, నిండు సున్నా వస్తుంది. అని ఆయన అన్నారు. దీనికి వారం ముందు రాయలసీమ ఎత్తిపోతల పథకం గురించి ఆయన మాట్లాడటం జరిగింది. ఆయన హయాంలోనే రాయలసీమను సస్యశ్యామలం చేస్తానంటే ఎన్జీటీ దానికి ఇంజంక్షన్ ఇచ్చింది. మరి చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టును నిలిపివేశారని చెప్పడం శోచనీయం. గతంలో 2014–19 మధ్య చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 90% డ్రిప్ ఇరిగేషన్ రాయలసీమకే కాకుండా యావత్ రాష్ట్రానికి ఇచ్చారు. కానీ జగన్ హయాంలో డ్రిప్పును పూర్తిగా రద్దు చేశారు. చంద్రబాబు నాయుడు 2024లో మళ్ళీ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎస్సీ ఎస్టీలకైతే 100%, ఓసీలకైతే 90% డ్రిప్ ఏర్పాటు చేశారు. అమరావతి రాజధానికి 33 వేల ఎకరాలు అవసరమని ఆనాడు అసెంబ్లీలో సన్నాయి నొక్కులు నొక్కిన ఇదే జగన్, అధికారంలోకి వచ్చాక



మూడు రాజధానుల పేరుతో అమరావతిని నాశనం చేశారు. చంద్రబాబు నాయుడు హయాంలో పోలవరం పనులు 75 శాతం పూర్తయితే, ఈయన 5 శాతం కూడా పూర్తి చేయలేదు. నిజంగా జగన్‌కు ధైర్యముంటే, మొనగాడైతే అసెంబ్లీలోకి వెళ్లి ప్రజా సమస్యల పైన చర్చించమనండి. అప్పుడే అతనికి పాదయాత్ర చేసే అర్హత వస్తుంది. ప్రజల చేత ఎన్నిక కాబడి కూడా దేవాలయం లాంటి అసెంబ్లీలోకి మీ 11 మంది వెళ్లలేకపోతున్నారంటే మీరు ఎంత పిరికిపందలో అర్థమవుతోంది. ఈరోజు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రరాష్ట్రం వాయువేగంతో ముందుకు పోతా ఉంది. దావోస్ లాంటి ప్రాంతాల్లో మైనస్ 10 డిగ్రీల చలిలో కూడా కోటు వేసుకోకుండా పెట్టుబడుల కోసం చంద్రబాబు లోకేష్ శ్రమిస్తున్నారు. జగన్ హయాంలో వచ్చిన పరిశ్రమలు ఎన్ని? సున్నా! నీకు 37 కేసులు ఉన్నాయి, నువ్వు జైలుకు పోవడం ఖాయం. అని అన్నారు నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటి మహానుభావుడు జన్మించిన రోజున నీ గురించి మాట్లాడటం నాకే సిగ్గుకరంగా ఉంది. నువ్వు చంద్రబాబు నాయుడి కాలి గోటికి కూడా సమానం కావు. నక్కెక్కడ నాగలోకమెక్కడ ప్రజలు 2019లో చేసిన పొరపాటుకు ప్రాయశ్చిత్తం చేసుకున్నారు. జగన్ రాజకీయ సమాధి ఇక ఖాయం."అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వృత్తి నైపుణ్య శిక్షణని సద్వినియోగ పరుచుకోవాలి - ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర

వేంపల్లె మేజర్ న్యూస్: ప్రభుత్వం అందిస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర వెల్లడించారు. శుక్రవారం ఆ కళాశాలలో పిఎం ఉష కార్యక్రమం కింద కుట్టుమిషన్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద మంది విద్యార్థులు, దాదాపు 30 రోజుల పాటు వృత్తి నైపుణ్య కుట్టుమిషన్ శిక్షణని అందిస్తున్నట్లు తెలిపారు. పిఎం ఉష కోఆర్డినేటర్ డా.సతీష్ మాట్లాడుతూ విధ్యార్థినీలకు సముచిత శిక్షణని అందించి, దీని ద్వారా మహిళల ఆర్థికా స్వాలంబనకు దోహద పడుతుందన్నారు. ఉన్నత విద్యా కమిషన్, యాక్సిస్ పాయింట్ సాఫ్ట్వేర్ సంస్థ పర్యవేక్షణలో ఇద్దరు రిసోర్స్ పర్సన్స్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. శిక్షణ అనంతరం సర్టిఫికేట్ లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.బాలకొండ గంగాధర్,



డా.మల్లేశ్వరమ్మ, డా.నాగలక్ష్మిదేవి, వాణి, సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, మాధవరావు, రాజారెడ్డి, ప్రసాద్, పిడి తేజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## షష్టి ఉత్సవ కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు

### శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామికీ విశేష పూజలు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక గాండ్లవీధిలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి ఉత్సవాల కార్యక్రమంలో స్థానిక పంచాయతీ మాజీ ఇంఛార్జ్ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు పాల్గొన్నారు. శుక్రవారం ప్రారంభమైన ఈ కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆలయ అర్చకులు, ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. అర్చకులు శేషగిరిరావు, హరిప్రవీణ్ నేతృత్వంలో గణపతి పూజ, పుణ్యహా వాచనం, సంకల్పాలు, వివిధ అభిషేకాలు తదితర విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాజీ ఇంఛార్జ్ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు కు శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు సాంబశివుడు, రాజగోపాల్ రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పులివెందులలోని శ్రీ సరస్వతీ విద్యా మందిరంలో చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందులలోని శ్రీ సరస్వతీ విద్యా మందిరం పాఠశాలలో శ్రీ సరస్వతీ మాత జన్మదినమైన మాఘ శుద్ధ పంచమి, మూల నక్షత్రం పురస్కరించుకొని సామూహిక అక్షర స్వీకార మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 60 మంది చిన్నారులతో పాటు వారి తల్లి దండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను విజయవంతం చేశారు. మూడు సంవత్సరాల పిల్లలకు వేద మంత్రోచ్చరణల మధ్య అక్షరాభ్యాసం చేయించి, విద్యా జీవితానికి శుభారంభం చేశారు. ఈ కార్యక్రమాన్ని హోమంతో ప్రారంభించి, అక్షర స్వీకార కార్యక్రమంతో ముగించారు. అనంతరం బాసర నుండి తీసుకువచ్చిన కుంకుమ ప్రసాదాన్ని అందరికీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. విద్య, సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించే ఈ కార్యక్రమం పిల్లల భవిష్యత్తుకు శుభ సూచకంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

## 43 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం

(మొదటి పేజీ తరువాయి)

ఏకపక్షంగా వ్యవహరిస్తూ, ఒక వర్గానికి మాత్రమే ప్రభుత్వం చెప్పినట్లు ప్రవర్తిస్తున్నట్లు ఆరోపించారు. గ్రామంలోనే "లేని వారి భూములను తెదేపా నాయకుడికి ముట్ట చెప్పి, సాగుకు సహకరిస్తున్నారు" అని ఆయన విమర్శించారు. ఈ విషయంలో పలుమార్లు వినతిపత్రాలు మండల సర్వసభ సమావేశంలో పలుమార్లు తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి స్పందన ఎటువంటి కానీ చర్యలు కానీ తీసుకోవడం లేదని ఆయన విచారం వ్యక్తం చేశారు.

**తాసిల్దారు నిరాకరణ**

ఈ ఆరోపణలపై వివరణ కోరినప్పుడు, తాహసిల్దారు పుల్లారెడ్డి వాటిని పూర్తిగా నిరాకరించారు. ఆయన, "ఈ ఆరోపణలు వాస్తవం కావు. వారి వారికి ప్రభుత్వం అప్పుడు కేటాయించిన అధికారిక రికార్డులను ఆధారంగా చేసుకుని మాత్రమే అన్ని చర్యలు తీసుకోబడ్డాయి" అని స్పష్టం చేశారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**తొండూరు మేజర్‌న్యూస్:** రేపు అనగా 24.01.2026వ తేదీ, శనివారం ఉదయం 09.30 గంటల నుండి మధ్యాహ్నం 14:00గంటల వరకు 11కెవి మల్లెల టౌన్ ఫీడర్ లైన్ షిఫ్టింగ్ పనుల కారణంగా 33/11కె.వి. మల్లెల సబ్‌స్టేషన్ పరిధిలోని మల్లెల గ్రామములో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది.దయచేసి ప్రజలు మరియు రైతులందరూ సహకరించవలసినదిగా విద్యుత్ ఏ ఈ వి. బాలసంజీవులుఒక ప్రకటనలో తెలిపారు

## బద్వేల్‌లో టీడీపీలో తారా స్థాయికి చేరుకున్న ఆదిపత్య పోరు

(మొదటి పేజీ తరువాయి)

తారక రామారావు వర్ధంతి సందర్భంగా రితిష్ రెడ్డి వర్గం సూర్యనారాయణ రెడ్డి వర్గం పోటాపోటీగా భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వారి వారి వర్గాలతో భారీ ప్రదర్శనతో బద్వేల్ పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అది మరవక ముందే ప్రస్తుత ఐటీ శాఖ, విద్యా శాఖ జన్మదిన వేడుకలకు సంబంధించి నెల్లూరు రోడ్డులో సూర్యనారాయణ రెడ్డి వర్గం చెందిన కార్యకర్తలు దాదాపుగా వంద అడుగుల ఫ్లెక్సీ ఏర్పాటు చేయగా గుర్తు తెలియని వ్యక్తులు చించి వేయడంతో ఇరువురు వర్గాల కార్యకర్తల మధ్య ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరుగుతాయని నేపథ్యంలో బద్వేల్ సర్కిల్ పరిధిలోని అర్బన్ సీఐ లింగప్ప ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎక్కడా కూడా జన్మదిన వేడుకలలో గొడవలు జరగకుండా చర్యలు చేపట్టారు. డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి వర్గం ప్రస్తుతం బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి రితిష్ రెడ్డి వర్గం పోటాపోటీగా లోకేష్ జన్మదిన వేడుకలు సంబంధించి నాయకులు కార్యకర్తల సమక్షంలో భారీ కేకులను ఏర్పాటుచేసి వారి వారి కార్యకర్తలతో పోటాపోటీగా బర్తడే కేకు కట్ చేసి తమ తమ వర్గాలతో బల నిరూపణ చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన కార్యకర్తలకు పసందైన విందు భోజనాలు ఏర్పాటు చేశారు.ఎన్నడు లేని విధంగా మొట్టమొదటిసారిగా పోరుమామిళ్ల పట్టణంలో ని కార్యకర్తలు అదేవిధంగా చుట్టుపక్కల మండలాలు అయినా కలసపాడు, కాశి నాయన బికోడూరు, మండలాల నుంచి ఇరువురు నాయకులు తమ వర్గానికి చెందిన కార్యకర్తలతో పోరుమామిళ్ల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి బల నిరూపణ కోసం లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ ఆదిపత్యపో రు ఇలాగే కొనసాగితే రానున్న స్థానిక ఎన్నికలలో టిడిపి పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. ఎటు వెళితే ఎలాంటి ఇబ్బందులు వస్తాయి అని గతంలో వైసీపీ ప్రభుత్వ పాలనలో టిడిపి కార్యకర్తలు నలిగిపోయామని ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంలో తమ సమస్యల పరిష్కరించుకొని పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలు ఆలోచిస్తున్న తరుణంలో బద్వేల్ నియోజకవర్గంలో రెడ్డి సామాజిక వర్గం చెందిన ఇరువురు నాయకులు ఆధిపత్యం కోసం బాహాబాహీగా పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహించడంతో ఎటు వెళ్ళాలో దిక్కుతోచని స్థితిలో టిడిపి కార్యకర్తలు అయోమయంగా తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా వెంటనే అధిష్టానం స్పందించి ఇరువురిని పిలిపించి ఇరువురి తో చర్చించి ఒకే తాటిపై పార్టీని బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టకపోతే పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులుఆందోళన చెందుతున్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా ఆధిపత్య పోరులో ఇరు వర్గాలు ఘర్షణ పడకుండా పోరుమామిళ్ల సీఐ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గా నీలాంటి సంఘటనలు వాటిల్లకుండా కార్యక్రమాలు పూర్తి చేశారా ప్రణాళిక రచించారు. బద్వేల్ నియోజకవర్గ ఆదిపత్య పోరుపై తెలుగుదేశం పార్టీఅధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

## ఘనంగా వసంత పంచమి మరియు నేతాజీ జయంతి వేడుకలు




మైదుకూరు , మేజర్‌న్యూస్: మైదుకూరు మండలం లెక్కలవారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో వసంత పంచమి మరియు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలలో భాగంగా శ్రీ సరస్వతీ మాత చిత్రపటానికి పూజలు నిర్వహించి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల అలంకరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజ్ఞానానికి మూలం చదువుల తల్లి సరస్వతి మాత ఆశీస్సులు ప్రధానమని జ్ఞాన సరస్వతి దేవి ఆశీస్సులతోనే నవ సమాజ నిర్మాణం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో పయనించుటకు మూల కారణమని తెలియజేశారు. అలాగే జాతీయ ఉద్యమ నాయకుడైన నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హిందూ ఫౌజును స్థాపించి భారత జాతీయ సైన్యాన్ని రూపకల్పన చేసి స్వాతంత్ర్య సాధన కోసం వీరోచితంగా పోరాడిన ధీరుడని తనకు లభించిన అత్యున్నతమైన ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి దేశ సేవకు భారతీయుల బానిసత్వాన్ని రూపుమాపి స్వతంత్ర పౌరులుగా నిలపాలన్న సమున్నత ఆశయంతో పోరాడిన త్యాగమూర్తి అని కొనియాడారు. మనమందరము అటువంటి త్యాగమూర్తుల జీవితాలను మననం చేసుకుంటూ నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములమై దేశ సేవలో పునీతులు కావాలని పిలుపునిచ్చారు ఈ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పి రాజశేఖర్ రెడ్డి, సాదిక్ మహమ్మద్, రామిరెడ్డి, మనోహర్ రెడ్డి, గజ్జల వెంకటేశ్వర రెడ్డి, ఓబులేసు, లక్ష్మీదేవి,చంద్రకళ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కమలాపురంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### నారా లోకేష్ సేవా దృక్పథానికి కేరాఫ్‌గా కమలాపురం వేడుకలు – యువత, విద్యార్థుల అభివృద్ధే నారా లోకేష్ లక్ష్యం కేక్ కటింగులో – ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి..





కమలాపురం మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ–విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను శుక్రవారం కమలాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి కేక్ కట్ చేసి టిడిపి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టి నారా లోకేష్?కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో నారా లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు, ముఖ్యంగా కొప్పర్తి పారిశ్రామిక వాడలో పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా సహకరించారని పేర్కొన్నారు, అలాగే రాష్ట్రంలో విద్యార్థులు దేశ విదేశాలతో పోటీ పడే విధంగా నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక వసతులు కల్పించడంలో నారా లోకేష్ చూపుతున్న దూరదృష్టి రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు, మేధావి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుమారుడిగా తన ప్రతిభను, నాయకత్వాన్ని నారా లోకేష్ మరోసారి నిరూపించుకుంటున్నారని ప్రశంసించారు, అనంతరం కమలాపురం నగర పంచాయతీలోని దయానంద సరస్వతి సేవా ఆశ్రమంలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి వారికి దుప్పట్లు పంపిణీ చేశారు, అలాగే ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు,రాఘవరెడ్డి, ఖాదర్ బాషా, దివాకర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, ఎల్లారెడ్డి, వల్లూరు మండల అధ్యక్షుడు లేవాకు, నాగేశ్వర్ రెడ్డి సుబ్బారెడ్డి, శంకర్ యాదవ్, ధర్మారెడ్డి శంకర్ రెడ్డి, టీవీ సుబ్బారెడ్డి, మస్తాన్, రెడ్డి కరీం టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



పెనగలురు మేజర్ న్యూస్ : ఐటి మరియు మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. తిరుపతి జిల్లా పెనగలూరు మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పెనగలూరు మండలం టిడిపి అధ్యక్షులు ఎంజర్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్ కి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజర్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ తాత గారి ఆశయం, తండ్రి గారి దార్శనికత పునికి పుచ్చుకొని విమర్శలకు తన పనితీరుతో తిప్పి కొట్టి, అవరోధాల్ని అధికమించి అఖండ విజయంతో రాష్ట్రంలో లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు రాష్ట్రానికి రప్పిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ తమదైన శైలిలో విద్యలో మార్పు తీసుకొస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు పునాదిగా నిలిచి యువ గళం సారథిగా నవ శకానికి నాంది పలికారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద కిష్టయ్య నాగేశ్వర్ నాయుడు నరేష్ బాబు రాంప్రసాద్ నాయుడు, జయరామయ్య నాయుడు మరియు టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి భవిష్యత్తు టిడిపి నాయకులు నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలను రైల్వేకోడూరు టిడిపి యువ నాయకులు సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ ఆధ్వర్యం లో కళాత్మకంగా వినోదాత్మకంగా ఆయన చిత్రపటం మీద అద్భుతమైన సినీ గీతాన్ని ఆలపిస్తూ జన్మదిన కార్యక్రమాన్ని రైల్వే కోడూరు నడిబొడ్డున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ కేకే చౌదరి,టిడిపి నాయకులు కస్తూరి విశ్వనాథ నాయుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు, క్లాసు వన్ కాంట్రాక్టర్ పాటూరి శ్రీనివాసులు రెడ్డి,కట్టా గుండయ్యనాయుడు తదితరులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో పంతగాని నరసింహ ప్రసాద్ రచించిన నారా లోకేష్ పై చక్కటి గీతాన్ని సినీ డాన్సర్లతో అద్భుతంగా నృత్యం చేశారు ఈ కార్యక్రమం అనంతరం పంతగాని నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజకీయ వారసుడు రాష్ట్ర దశ దిశ నిర్దేశకులు నారా లోకేష్ ఆధ్వర్యంలో ఈ రాష్ట్రం సుభిక్ష పాలన నడుస్తోందని పారిశ్రామిక దిగ్గజాలతో అలుపెరగని వీరుడిలా ప్రముఖ దేశాలను సందర్శించి అక్కడ పారిశ్రామికవేత్తలతో చర్చించి ఆంధ్ర రాష్ట్రంలో పెట్టు బడుల వర్షాన్ని కురిపిస్తున్నారని అన్నారు పంతగాని చేపట్టిన ఈ కార్యక్రమం చూడడానికి వచ్చిన జనాలు ఒక్కసారిగా కేరింతలు కొట్టి శభాష్. పంతగాని నీ పేరును నిలబెట్టుకున్నావు అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పోతురాజు నవీన్, హేమరాజ్, ముత్యాల కిషోర్, కస్తూరి దినేష్, మల్లెం హేమంత్, పోతురాజు సుమన్, మైనారిటీ నాయకులు జుబేర్, మస్తాన్ పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువత



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం నాడు రాయచోటి పట్టణం మండిపల్లి భవన్ నందు మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాలు మేరకు టిడిపి నేత మడితాటి శ్రీనివాసులు రెడ్డి,రాయుడు కాలని టిడిపి నాయకులు రంజిత్ రాయల్, మూడవ వార్డు ఇంచార్జి ఖాదర్ వలి ఆయన అనుచరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి ఆధ్వర్యంలో యువత స్వచ్ఛంగా రక్తదానం చేశారు.రక్తదానం చేసిన వారికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి,యువనాయకులు మౌర్యా రెడ్డి ల చేతులమీదుగా సర్టిఫికెట్స్ ను అందజేశారు.ఈ సందర్భంగా మడితాటి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయన్నారు. నియోజకవర్గం తో పాటు ఇతర ప్రాంతాల నుండి టీడీపీ శ్రేణులు బారి గా తరలి వచ్చి రక్తదానం చేసినట్లు వారు వివరించారు.

# మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేళ పలు సేవా కార్యక్రమాలు

**- రక్తదాన శిబిరం,రోగులకు పండ్లు బ్రెడ్డు పంపిణీ - టిడిపి పట్టణ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ వెల్లడి**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు టిడిపి పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఇందులో భాగంగా మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు పొందుతున్న రోగులకు వారి బంధువులకు బ్రెడ్డు,పాలు,పండ్లను పంపిణీ చేశారు.అనంతరం ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు,పట్టణ అధ్యక్షుడు అరుణ్ తేజలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి పాలనలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నటువంటి యువనేత నారా లోకేష్ పుట్టినరోజు వేల సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.రాష్ట్రంలోని యువత భవిష్యత్తు కోసం పుట్టినరోజున కూడా ఉద్యోగ కల్పన ధ్యేయంగా దావోస్ నగరంలో ఉన్న లోకేష్ బాబుకు మదనపల్లి నియోజకవర్గ ప్రజల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.ఏపీలో యువతకు ఒక రోల్ మోడల్ అని,ఆయన స్ఫూర్తితో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఏపీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి నారా లోకేష్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ 1,2 డిపోల గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా),జిల్లా ఉపాధ్యక్షురాలు తలారి రాధా,రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పోతబోలు సుధాకర్,మాజీ కౌన్సిలర్ పులి మహాలక్ష్మి సహదేవ నాయుడు,గంగారపు రామ్మూర్తి నాయుడు,ఎంపిటిసి సభ్యులు బెల్లె రెడ్డి ప్రసాద్,డ్యాన్స్ రెడ్డి,యర్రబల్లి వెంకటరమణారెడ్డి,ఆర?ర్ వీధి బాబా,రామకృష్ణ ఆచారి,బాబు నాయుడు,వెంకటేష్,బిల్డర్ రామకృష్ణ, ముద్దుకృష్ణమ నాయుడు,టిఎన్ఎస్ఎఫ్ ప్రభాకర్,సుబ్రహ్మణ్యం రెడ్డి,ధన యాదవ్,దాదు,బావాజాన్, కొత్తిండ్లు దొరస్వామి నాయుడు, అమరనాథ్, శ్రీరాములు, కాశీ శ్రీరామ్ వాల్మీకి, హోటల్ శంకర, ఇక్బాల్,నాగమణి,శ్రీరామ వినోద్,రఘుపతి నాయుడు,మల్లెం ప్రకాష్ నాయుడు,బండి అమర,ప్రణవ్ రాయల్,కలిశం ప్రకాష్ నాయుడు,పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి వికాస్‌లో అక్షరాభ్యాసం



చిట్వేలి మేజర్‌న్యూస్ : స్థానిక శ్రీ సాయి వికాస్ హైస్కూల్ లో శుక్రవారం మాఘశుద్ధ పంచమి ని పురస్కరించుకొని సరస్వతి పూజా కార్యక్రమం నిర్వహించారు.మాఘశుద్ధ పంచమి సందర్భంగా ఉదయంసామూహిక అక్షరాబ్యాస కార్యక్రమం నిర్వహించారు. పలువురు తల్లిదండ్రులు తమ పిల్లతో వచ్చి సామూహిక అక్షరాబ్యాస కార్యక్రమంలో పాల్గొని శ్రీ సరస్వతి దేవి కి పూజలు చేశారు.అనంతరంపురోహితులు చేత పిల్లలకు అక్షరాబ్యాసంచేయించారు. ఈసందర్భంగా3నుంచి 5సంవత్సరాల పిల్లలు 36మందిని పాఠశాలలో చేర్పించారు. అలాగే 9వతరగతిచదువుతున్నవారిని 10వ తరగతికి ప్రమోట్ చేయడంతో పాఠశాల తిరిగి పునాప్రారంభ మైంది. పాఠశాల కరస్పాడెంట్ తిరుమల రెడ్డెయ్య మాట్లాడుతూ తమపాఠశాలలో నిర్వహించిన అక్షరాబ్యాస కార్యక్రమానికి స్పందించి పలువురు తల్లి దండ్రులు చిన్నారులకు అక్షరాబ్యాసం చేయించడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలల్లో నిర్వహిస్తుంటే చాలా మంచిదని సంస్కృతి సాంప్రదాయాలను పాటించిన పాఠశాల గా అందరూ భావిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్వేల్‌లో నారాలోకేష్ జన్మదినాన్ని సేవా దిశగా మార్చిన టీడీపీ శ్రేణులు



చిట్వేల్ మేజర్ న్యూస్ మండలంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. లోకేష్ పుట్టినరోజును పురస్కరించుకుని మండల ఇంచార్జ్ కాకర్ల నాగార్జున నాయుడు, ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సేవా ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని యువత, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని 75మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వేడుకలను కేవలం పుట్టినరోజు సంబరాలకు పరిమితం చేయకుండా, ఆపదలో ఉన్నవారికి ఉపయోగపడే రీతిలో నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాకర్ల నాగార్జున నాయుడు, మాట్లాడుతూ, లోకేష్ బాబు, జన్మదినాన్ని సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేయడం, లోకేష్ నాయకత్వంపై వారికి ఉన్న నమ్మకానికి నిదర్శనమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాగార్జున నాయుడు, రెడ్డయ్య నాయుడు, దినేష్ నాయుడు, నకుల్ నాయుడు, మధు నాయుడు, లారీ సుబ్బరాయుడు, కోటేశ్వరరావు నాయుడు తదితర టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బి.టి.కళాశాలలో విజయవంతంగా ముగిసిన కార్యశాల

**- ప్రిన్సిపాల్ డాక్టర్ గన్నవరం శ్రీదేవి హర్షం**




మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని చారిత్రాత్మకమైన బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధి నైపుణ్యాలపై మూడు రోజులపాటు జరిగిన కార్యశాల విజయవంతంగా ముగిసింది.మూడవ రోజైన శుక్రవారం నాడు డిజిటల్ ఎడ్యుకేషన్,అక్రిడిటేషన్ మరియు ఇనిస్టిట్యూషనల్ గ్రోత్ అనే అంశాలపై బ్లాక్ బక్ ఎడ్యుకేషనల్ సొసైటీ నుండి విచ్చేసిన రిసోర్స్ పర్సన్స్ కుమారి భవ్య,కుమారి జాహ్నవి కార్యశాలలో పాల్గొన్న వారికి చక్కని అవగాహన కల్పించారు.అనంతరం జరిగిన సమాపనోత్సవానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గన్నవరం శ్రీదేవి అధ్యక్షత వహించారు.ఆమె విద్యార్థులను మరియు సదస్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ మూడు రోజులపాటు నేర్చుకున్న ఉపాధి నైపుణ్యాలను అధ్యాపకులు,విద్యార్థులు మరింత మెరుగుపరచుకొని,తమ కెరీరుని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన వాయల్పాడు ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.పెద్దప్పరాజు మాట్లాడుతూ అధ్యాపకులకు అలాగే విద్యార్థులకు ఎంతో ఉపయుక్తమైన ఇలాంటి కార్యశాలలు మరిన్ని జరగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.వివిధ కళాశాల నుండి వచ్చి కార్యశాలలో పాల్గొన్న అధ్యాపకులు,విద్యార్థులు సదస్సు తమకు ఎంతో ఉపయుక్తమైందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.అనంతరం కార్యశాలలో పాల్గొన్న సదస్యులందరికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మలిగి రాఘవరెడ్డి,ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ జి.చిన్నారెడ్డి,సీనియర్ అధ్యాపకులు డాక్టర్ శైలజ సి.ఎస్. ఐ.క్యూ.ఎ.సి.కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.శ్రీనివాసులు,ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన?స?స్ కో-ఆర్డినేటర్ సేగు రెడ్డెప్పరెడ్డి,కళాశాలకు చెందిన అతిథి అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది,పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులు,అధ్యాపకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బద్వేలు సత్యసాయి స్కూల్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**బద్వేలు, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని సత్యసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో ఈరోజు వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని విద్యాధిదేవత అయిన శ్రీ సరస్వతి దేవి పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.

**ముఖ్య విశేషాలు:** సరస్వతీ పూజ, హోమం: వసంత పంచమి సందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా హోమం మరియు శాంతి పూజలను నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, ధూప దీప నైవేద్యాలతో పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అందరికీ సద్బుద్ధి కలగాలని ఈ హోమం నిర్వహించారు.

**అక్షరాభ్యాసం:** ఈ శుభ ముహూర్తాన చిన్నారులకు 'అక్షరాభ్యాసం' కార్యక్రమం నిర్వహించారు. విద్యాభ్యాసాన్ని ప్రారంభించే చిన్న పిల్లల చేత పలకపై ఓంకారమును దిద్దించి, అక్షర లోకంలోకి వారిని సాదరంగా ఆహ్వానించారు.

సాంస్కృతిక కార్యక్రమాలు: విద్యార్థులు సరస్వతీ స్తోత్రాలు మరియు భక్తి గీతాలను ఆలపించారు. వసంత పంచమి ప్రాముఖ్యతను, చదువు యొక్క విశిష్టతను ఉపాధ్యాయులు ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు.

**యాజమాన్యం సందేశం:** "విద్యార్థులకు కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడమే మా పాఠశాల ముఖ్య ఉద్దేశ్యం. అమ్మవారి ఆశీస్సులతో విద్యార్థులందరూ విద్యా రంగంలో రాణించాలని కోరుకుంటున్నాము" అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## టిడిపి సీనియర్ నేత ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు

అనాథ వృద్ధుల మధ్య మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



**వేంపల్లె మేజర్‌న్యూస్:**తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత దేశం వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. శుక్రవారం రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను స్థానిక అమ్మ అనాథ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. అనాథ వృధ్ధుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు చేపట్టారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. అలాగే మంత్రి లోకేష్ బాబుకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లంగి భాస్కర్ రెడ్డి, మల్లంగి గోపాల్ రెడ్డి, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, పోతిరెడ్డి శివ, భానుకిరణ్, పురుషోత్తంరెడ్డి, మల్లారెడ్డి, ప్రకాష్ ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగన్ వ్యాఖ్యలు ఆక్షేపణీయం

### కక్ష సాధింపు చర్యలతోనే వైకాపా ఘోర పరాజయం

### ఏపిసిసి అగ్రనేత డా.నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలు ఆక్షేపణీయం అని ఏపిసిసి అగ్రనేత డా.నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతీకార రాజకీయాలు ఎలా ఉంటాయో మూడేళ్ల తర్వాత ఏపి సిఎం చంద్రబాబుకు తెలుస్తాయని వైఎస్ జగన్ వ్యాఖ్యలు శోచనీయమన్నారు. కక్ష సాధింపు రాజకీయ చర్యలతోనే గత సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా ఘోర పరాజయాన్ని చవి చూసిందని ఎద్దేవా చేశారు. 150 స్థానాల నుంచి 11 స్థానాలకు పడిపోవడం ఇప్పటికీ జా?నం కలగకుండా అవే మాటలు మాట్లాడడం సెల్ఫ్ గోల్ తప్ప మరేమీ కాదన్నారు. అలాగే ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి పోతాను.. లేదంటే పోను అని వైఎస్ జగన్ వ్యాఖ్యలు అవివేకం, అజా?నం అన్నారు. ఇప్పటికైనా వైఎస్ జగన్ తో సహా మిగతా ఆ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వెళ్లి సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. కక్ష సాధింపు రాజకీయాలకు స్వస్తి చెప్పాలని తులసిరెడ్డి అన్నారు.

## మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా వివేకానంద ఆశ్రమంలో అన్నదానం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** ఓబులాపురం గ్రామ సమీపంలో సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమంలోని అవ్వతాతలకు శుక్రవారం మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కలసపాడు మండలం లింగ రెడ్డి పల్లె గ్రామానికి చెందిన జి వినోద్ కుమార్ రెడ్డి రితేష్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రితేష్ రెడ్డి యువసేన అధ్యక్షుడు గోడి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ మీద అభిమానంతో అనాథలకు, పేదలకు సహాయం చేయాలనే యువసేన ఏర్పాటు చేశామన్నారు. పుట్టినరోజులు, పెళ్ళి రోజులు నాడు దుబారా ఖర్చులు చేయకుండా అభాగ్యులకు అన్నం పెట్టడం చాలా సంతృప్తిని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు వెంగరాయుడు, సుధాకర్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, మనోజ్ కుమార్ భద్ర తదితరులు పాల్గొన్నారు.

## గిడ్డంగివిధి అంగనవాడీ సెంటర్‌లో వసంత పంచమి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వసంత పంచమి సందర్భంగా శుక్రవారం గిడ్డంగివిధి అంగనవాడీ సెంటర్, మెర్జ్ అంగన్ వాడీ సెంటర్ లలో అక్షర భాష్యం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగనవాడీ సూపర్ వైజర్ లక్షుమ్మ పిల్లలకు సరస్వతి దేవి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడీ టీచర్లు పద్మావతి, వనిత, పద్మ, అంగనవాడీ ఆయాలు పాల్గొన్నారు.

## శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ పార్వతీ కళ్యాణం హరికథా కాలక్షేపం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని అగస్త్యేశ్వర ఆలయంలో జరుగుతున్న హరికథ సప్తాహములో భాగంగా ఆరవ రోజు ఆలయ ఈవో మరియు సహాయ కమిషనర్ జే.వెంకటసుబ్బయ్య, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అన్నమాచార్య కళాపీఠము హైదరాబాద్ వాస్తవ్యులు, మృదుమధుర గాయకులు, హాస్య చక్రవర్తి, సినిమా నటులు, తెలుగు విద్వాన్, ఆల్ ఇండియా రేడియో గాయకులు కాకర్ల హనుమంతు భాగవతార్ వారిచే యడవల్లి రమణయ్య భాగవతర్ వారి సహకారంతో శ్రీ పార్వతీ కళ్యాణం హరికథా కాలక్షేపం నిర్వహించారు.

## కామసముద్రం పాఠశాలలో వసంత పంచమి వేడుకలు



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలం కామసముద్రం ప్రాథమికోన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలు అత్యంత వైభావంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ పండుగ వాతావరణాన్ని భక్తి శ్రద్దలతో నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యార్థులు పుష్పాలతో అలంకరించిన వేదిక వద్ద భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, వసంత పంచమి పండుగ యొక్క చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతను పిల్లలకు వివరించారు. విద్య, కళలు, సంగీతం, సాహిత్యం వంటి రంగాలలో విజ్ఞానం పొందేందుకు సరస్వతి దేవి ఆశీస్సులు ఎంతో అవసరమని అయన పేర్కొన్నారు.అలాగే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ మంచి విలువలు అలవర్చుకుని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూడా పిల్లలకు మార్గదర్శకంగా నిలుస్తూ పండుగ సందేశాన్ని వివరించారు. విద్యార్థులు భక్తిగీతాలు, నృత్యాలు, ప్రసంగాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకను మరింత ఆకట్టుకునేలా నిర్వహించారు. పాఠశాల ఆవరణ మొత్తం పసుపు వర్ణంతో, పూల అలంకరణలతో శోభిల్లింది. ఈ వేడుక విద్యార్థుల్లో భక్తి, సంస్కృతి, విద్యా విలువలను పెంపొందించడంలో ఎంతో దోహదపడిందని పాఠశాల సిబ్బంది తెలిపారు.

## నారా లోకేష్ జన్మదిన వేడుకలకు రక్తదానం చేసిన టిడిపి కార్యకర్త రాజు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని కమ్మవారిపల్లె గ్రామం నందు టిడిపి యువ నాయకుడు చెరుకూరి రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలకు చెరుకూరి రవికుమార్ వర్గీయుడు చెన్నారెడ్డి పల్లె గ్రామానికి చెందిన ఓబులాపురం రాజు తమ గ్రామంలోని టిడిపి కార్యకర్తలతో హాజరై రక్తదాన శిబిరంలో తన మిత్రులతో కలిసి రక్తదానం చేయడం జరిగింది. తనలాంటి నమ్మకమైన మిత్రులు, వందలకొద్ది యువకులు, ద్వితీయ శ్రేణి నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీలు చెరుకూరి రవి వెనుక ఉండబట్టి తన ఆస్తులు కోల్పోతున్నప్పటికీ పార్టీ కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేస్తున్నడం చాలా సంతోషకరం అని టిడిపి యువ నాయకుడు ఓబులాపురం రాజు తెలిపారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుక



**కలసపాడు మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఐటి, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం కలసపాడు మండలంలొ ఎగువ తమలపల్లె గ్రామ పంచాయతీలోని తమలపల్లె సింగరాయపల్లె లొ ఘనంగా జరిగాయి. యువ నాయకుడు చంద్రగిరి ప్రహ్లాద రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి లోకేష్ పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచి, యువ గళం పాదయాత్రతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన లోకేష్ పోరాట పటిమ సాటి లేనిదని అన్నారు. ఆయన సాగించిన ఆలు పెరగని పోరాటమే నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి బలమైన పునాది వేసిందని గుర్తు చేశారు. . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో అన్నమయ్య జిల్లా విద్యార్థుల ప్రతిభ



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా విద్యార్థులు హర్షప్రియ మరియు కాశి విశ్వగౌడ్ లు రూపొందించిన ప్రాజెక్ట్ సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో 4వ స్థానం సాధించినట్లు జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19 నుండి 23 తేదీ వరకు 5 రోజుల పాటు తెలంగాణరాష్ట్రం సంగారెడ్డిలోని గ్లాడియం ఇంటర్నేషనల్ స్కూల్ నందు సౌత్ ఇండియా సైన్స్ పెయిర్ నిర్వ హించారన్నారు. ఇందులో 8 రాష్ట్రాల నుండి 270 ప్రాజెక్టులను ప్రదర్శించారన్నారు. సుండుపల్లి మండలం తిమ్మసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న హర్ష ప్రియ, కాశి విశ్వ గౌడ్ లు రూపొందించిన త్రీడీ ఆకారాలను అవగాహన చేసుకుని వినియోగించడం అను ప్రాజెక్టు సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో నాల్గవ స్థానం సాధించిందని ఆయన తెలిపారు. వీరికి తెలంగాణ ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్ 1400 రూపాయల నగదు, మెమెంటో, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. గణిత ఉపాధ్యాయుడు పద్మరాజు అశోక్ రాజు వీరికి గైడ్ టీచర్ గా వ్యవహరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె.సుబ్రమణ్యం, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ యన్.అనురాధ, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యా యులు రేవులూరి చంద్రశేఖర్ విద్యార్థులను మరియు గైడ్ టీచర్ ను అభినందించారు.

## గ్లోబల్ సీబీఎస్ఈ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి

**- చైర్మన్ బి.గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు**

**- పాఠశాలకు వరించిన వరల్డ్ కాన్ క్లేవ్ అవార్డు**






మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ : మదనపల్లి మండలం, ఆరోగ్యవరం సమీపంలో వున్న గ్లోబల్ సీబీఎస్ఈ స్కూల్ (డే కమ్ రెసిడెన్షియల్ క్యాంపస్)లో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, విజ్ఞానం, కళలకు అధిష్టాత్రి అయిన శ్రీ సరస్వతి దేవిని ప్రత్యేక పూజలతో ఆరాధించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ వేడుకలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తిగీతాలు, ప్రసంగాలతో వసంత పంచమి ప్రాముఖ్యతను చాటారు. సరస్వతి పూజ అనంతరం విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక ఆశీస్సులు అందించారు. ఇదే కార్యక్రమంలో గ్లోబల్ సీబీఎస? స్కూల్?కు వరల్డ్ కాన్?క్లేవ్ అవార్డు లభించడం గర్వకారణంగా నిలిచింది. విద్యా రంగంలో నాణ్యమైన బోధన, వినూత్న విధానాలు, ఆధునిక సాంకేతికతతో కూడిన విద్యా కార్యక్రమాలను అమలు చేస్తున్నందుకు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు లభించిందని పాఠశాల యాజమాన్యం వెల్లడించింది. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ బి.గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డు మా ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల ప్రతిభ, తల్లిదండ్రుల సహకారానికి గుర్తింపు అని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులను గ్లోబల్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బర్రెను ఢీ కొట్టి వెళ్లిపోయాడు ... న్యాయం చేయండి..

చిట్వేలి మేజర్ న్యూస్ : అమ్మకు జీవనాధారమైన బర్రెను అరటికాయల లగేజ్ వాహనం ఢీ కొట్టి వెళ్లిపోయిందని దీంతో తనకు జీవనాధారమైన బర్రె అక్కడికక్కడే మృతి చెందిందని. తనకు న్యాయం చేయాలని చిట్వేలి మండలం నేతివారిపల్లెకు చెందిన పాడి రైతు బొల్లిపల్లి సుబ్రహ్మణ్యం, గురువారం, చిట్వేలు ఎస్సై కు ఫిర్యాదు చేశారు. బుధవారం సాయంత్రం 6:30 గంటలకు తాను బర్రెలను మేపుకొని తిరిగి ఇంటికి వస్తుండగా చిట్వేలు వైపు నుంచి కోడూరు వెళ్లే అరటికాయలు రవాణా చేసే లగేజ్ వాహనం ఢీ కొట్టిందని డ్రైవర్ పట్టించుకోకుండా వెళ్లిపోయాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ వాహనాన్ని గుర్తించి తనకు న్యాయం చేయాలని కోరారు, తాను బతుకుతెరువు కోసం పంటలు సరిగా పండగ పోవడంతో పాడి మీద ఆధారపడుతున్నానని ఈ క్రమంలో తాను అప్పుచేసి 90 వేల రూపాయలకు బర్రెను తెచ్చుకొని పాలు అమ్ముకొని బతుకుతున్నామన్నారు. ఈ క్రమంలో ఆ బర్రె మృతి చెందడంతో తమ కుటుంబం బతుకుదెరువును కోల్పోయింది అన్నారు. కావున ఆ వాహనాన్ని గుర్తించి తీవ్రంగా నష్టపోయిన తనకు న్యాయం జరిగేలా చూడాలని చిట్వేల్ ఎస్సైను కోరారు.



## ధైర్య సాహసాలు, దేశభక్తికి ప్రతీక నేతాజీ : డైట్ లో ఘనంగా పరాక్రమ్ దివస్

రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: అసమాన ధైర్యసాహసాలు, త్యాగం, దేశభక్తికి ప్రతీక నేతాజీ చంద్రబోస్ అని డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం డైట్ ప్రాంగణంలో నేతాజీ జయంతిని పురస్కరించుకొని పరాక్రమ్ దివస్ ను ఘనంగా నిర్వహించారు. ముందుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, ఆయన దేశసేవను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ అసమాన ధైర్యసాహసాలు, త్యాగం, దేశభక్తి భారత యువతకు ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. నేతాజీ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ భారత స్వాతంత్ర్య పోరాటానికి నూతన దిశను చూపిందని తెలిపారు. నువ్వు నాకు రక్తం ఇవ్వు నేను నీకు స్వాతంత్ర్యం ఇస్తాను అనే ఆయన నినాదం దేశభక్తిని రగిలించిన మహా సందేశంగా చరిత్రలో నిలిచిందన్నారు. పరాక్రమ్ దివస్ ఉద్దేశ్యం యువతలో దేశభక్తి భావనను పెంపొందించడం ధైర్యం, త్యాగం విలువలను గుర్తు చేయడమేనన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు, చాత్రోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం.

పీలేరు మేజర్ న్యూస్ : కాకులారాంపల్లి గ్రామ పరిధి లోని నేచరల్ ఫార్మింగ్ ఎఫ్. పి. ఒ లో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులతో, వ్యాపారులతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెటింగ్ కన్సుల్టేన్సీ తో సమావేశం జరిగింది. కాన్సెల్టేన్సీ అధికారి పవన్ సాహు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లాలోని మామిడి రైతులు సమస్యలు గుర్తించి పరిష్కరించడానికి ఒక బృందాన్ని నియమించడం జరిగింది అని తెలిపారు. మామిడి సాగు ఖర్చులు, ఆదాయం మరియు రైతులు తెలిపినటువంటి ఇబంధులను తెలుసుకున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మాంగో బోర్డు ఏర్పాటు చెయ్యాలి అని అలాగే మామిడికి గిట్టుబాటు ధర కల్పించాలి, మరియు జిల్లాలో మాంగో జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చెయ్యాలి అని రైతులు అడిగారు. అలాగే యఫ్. పి. ఒ లు 75% సబ్సిడీ తో మామిడి కలెక్షన్ సెంటర్స్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. అలాగే ఎక్కువ మొత్తంలో ఫ్రూట్ కవర్లు యిచ్చే ప్రత్తిపాదనలు చేస్తామని తెలిపారు. కె.వి.కె శాస్త్రవేత్త శ్రీనివాసులు మాట్లాడుతూ ఇప్పుడు ఆశించే తేనెమంచు పురుగు మరియు పక్షి కన్ను తెగులు నివారణకు బప్రొఫెజైన్ 1.5 మీ. లి ం హేక్సకొనాజోలు 2 మీ. లి ంసుస్మాపోషకాల మిశ్రమం 5 గ్రాములు లీటర్ నీటికి కలిపి స్ప్రే చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన శాఖ అధికారి సుకుమార్ రెడ్డి, మామిడి రైతులు మరియు వ్యాపారస్థులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి కేంద్రీయ పాఠశాలల్లో 'ఆపరేషన్ సింధూర్'పై జిల్లా స్థాయి క్విజ్ పోటీలు.....

### బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాల విద్యార్థుల ఘన విజయం

ఖాజీపేట మేజర్ న్యూస్ : ప్రధాన మంత్రి కేంద్రీయ పాఠశాలల ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు 'ఆపరేషన్ సింధూర్' అంశంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ సీబీఎస? పాఠశాలలకు చెందిన 70 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

ఈ పోటీల్లో బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాల విద్యార్థులు అసాధారణ ప్రతిభను కనబరుస్తూ తొలి మూడు స్థానాలను పూర్తిగా కైవసం చేసుకోవడం విశేషం. ఫలితాలలో మొదటి బహుమతిను యు. దీపక్ రెడ్డి, రెండో బహుమతిను ఎం. సౌమ్య మరియు బి. నితిక్ పరిణయ్ రెడ్డి సంయుక్తంగా, మూడో బహుమతిను ఎ. ధ్రుతి సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి విజేతలైన విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి జ్ఞానవర్ధక పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల విజయం వెనుక కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల డైరెక్టర్ శ్రీమతి స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో సమాజం పట్ల అవగాహన, దేశం పట్ల బాధ్యతాభావం, గౌరవం పెరుగుతాయని తెలిపారు. తమ విద్యార్థులు జిల్లా స్థాయిలో ఇంతటి ఘన విజయం సాధించడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్వేతా , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు.



## విలేజ్ హెల్త్ క్లినిక్ భవనానికి భూమి పూజ

**ముఖ్యఅతిథిగా కేకే చౌదరి, విశ్వనాథం నాయుడు**



చిట్వేలి మేజర్ న్యూస్ : చిట్వేలి మండల పరిధిలోని సి కందులవారిపల్లి, గ్రామపంచాయతీ భవనానికి విలేజ్ హెల్త్ క్లినిక్ అవునా నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ఖాది చైర్మన్ కేకే చౌదరి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కస్తూరి విశ్వనాథం నాయుడు, గ్రామ ప్రజలతో కలిసి శాస్త్రీయబద్ధంగా భూమి పూజ నిర్వహించారు, ప్రజలతో కలిసి చిట్వేలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను కూడా ఘనంగా నిర్వహించి భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుజాతి గర్వించదగ్గ వ్యక్తి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ , అనిఅన్నారు. అలాంటి నాయకుడి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం ఎంతగానో గర్వంగా భావిస్తున్నామన్నారు. యువతకు స్ఫూర్తి నింపే నాయకుడు అహర్నిశలు రాష్ట్ర అభివృద్ధి కోసమే కృషి చేసే తత్వం ఉన్న వ్యక్తి తండ్రికి తగ్గ తనయుడిగా రాష్ట్రంలో కాక దేశంలోనే గుర్తింపు తెచ్చుకున్న నారా లోకేష్, ఆయన నిండు నూరేళ్లు పుట్టినరోజులు జరుపుకోవాలని వారు ఆ భగవంతుని కోరినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆ గ్రామ ప్రజలు తెలుగు మహిళామణులు తదితరులు పాల్గొన్నారు.

## కలకడ లో ఘనంగా యువనేత నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



కలకడ మేజర్ న్యూస్: కలకడ మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు, యువ నాయకుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు కలకడ మండల ప్రెసిడెంట్ ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. భారీ కేక్?ను కట్ చేసిన అనంతరం ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ ఎన్నో అవమానాలను, అవరోధాలను ఎదుర్కొని యువగళం పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషించారన్నారు. ఏపీలో యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు అనేక కంపెనీలను ఒప్పించి పరిశ్రమలను తీసుకురావడంలో లోకేష్ పాత్ర అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కలకడ మండల టిడిపి నాయకులు , బరకం శ్రీనివాసులు రెడ్డి,కమలాకర్, ఆనంద రెడ్డి, మిషన్ పెద్దన్న, కోట రమణ, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విక్టరీ హైస్కూల్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ : రైల్వే కోడూరులోని విక్టరీ హైస్కూల్?లో వసంత పంచమి సందర్భంగా శుక్రవారం అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విక్టరీ విద్యాసంస్థల అధినేతలు విక్టరీ నరసింహారెడ్డి, విక్టరీ రామకృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు షేక్ మహమ్మద్ హుస్సేన్, ఉపాధ్యాయులు,పలు గ్రామా ప్రాంతాల నుంచి వచ్చిన జనసందోహంతో ఈ కార్యక్రమం ద్వారా పలు రకాల విషయాలు తెలుస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు విద్యార్థునీ విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయ వంతం చేసారు.

# తపస్య పాఠశాలలో అక్షరాభ్యాస మహోత్సవం

కలికిరి మేజర్ న్యూస్ : కలికిరి మండలం కే రెడ్డివారి పల్లిలో గల తపస్య పాఠశాల నందు కరస్పాండెంట్ రామాంజులు నాయుడు, మరియు ఇంచార్జ్ శివప్రసాద్ ల ఆధ్వర్యంలో అక్షరాభ్యాస మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాఘ శుద్ధ పంచమి (వసంత పంచమి) శుభ సందర్భంగా సరస్వతీదేవి జన్మదినాన్ని పురస్కరించుకొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ విద్యా వినాయకుడి సన్నిధానమున మూడు సంవత్సరాల పైబడిన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ మహోత్సవానికి కలికిరి శ్రీ ప్రసన్న పార్వతీ సమేత సోమేశ్వర స్వామి ఆలయ అర్చకులు శివ కుమార్ శాస్త్రి విచ్చేసి వేద మంత్రోచ్ఛారణ గావిస్తూ పిల్లలచే ఓనమాలు దిద్దించడం జరిగింది. సరస్వతి దేవి కరుణాకటాక్షాలతో విద్యా వినాయకుడి ఆశీస్సులతో పిల్లలందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దీవించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే మా లక్ష్యం అని, ప్రతి విద్యార్థికి ఉన్నత విద్యను అందించడంలో అగ్రస్థానంలో ఉంటామని అన్నారు. అక్షరాభ్యాసానికి హాజరైనటువంటి చిన్నారులకు పలక బలపం వితరణ చేశారు. అనంతరం పంచామృత తీర్థ ప్రసాద ఫలహారాలనుపంచి




పెట్టి కార్యక్రమానికి జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి, ప్రేమలత, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఆదిత్య కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి




బి.కొత్తకోట,మేజర్ న్యూస్: పట్టణంలోని స్థానిక రంగసముద్రం రోడ్డు నందు గల ఆదిత్య డిగ్రీ కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులలో సుభాష్ చంద్ర బోస్ గొప్ప వీరుడు మరియు ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి వీరోచితంగా ఆంగ్లేయులపై పోరాడిన మహనీయుడని కొనియాడారు.జై హింద్ అనే నినాదాన్ని తీసుకొచ్చి భారతీయులలో దేశభక్తిని,అంకితభావాన్ని గొప్ప స్ఫూర్తిని నింపాడన్నారు.ఇటువంటి మహనీయుల పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థిని,విద్యార్థులు అందరూ దేశం యొక్క సర్వతోముఖాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ బి.రాజేంద్ర నాయక్,అధ్యాపకులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## జ్ఞానప్రదాయిని... సరస్వతీదేవి



నందలూరు మేజర్ న్యూస్ : సకల మానవులకు జ్ఞానాన్ని ప్రసాదించే విద్యాధిదేవత సరస్వతీ దేవి జ్ఞానప్రదాయిని అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక సౌమ్యనాథ స్వామి దేవాలయంలో ఆయన వసంత పంచమి ప్రాధాన్యతపై ధార్మికోపన్యాసం గావించారు. టెంపుల్ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్, హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ డాక్టర్ టి. గోపి బాబుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసంత ఋతువుకు ముందు శిశిర ఋతువులో వచ్చే మాఘ శుద్ధ పంచమిని వసంత పంచమి గాను, శ్రీ పంచమి గాను పిలుస్తారని ఆయన చెప్పారు. రాబోవు వసంత కాలానికి నాందిగా ఈ వసంత పంచమిని జరుపుకుంటామని, ఇది సర్వ శుభాలకు, సకల కార్యాలకు శ్రీకారం వంటిదని ఆయన తెలిపారు. వసంత పంచమిని సరస్వతీ దేవి పుట్టినరోజుగా జరుపుతూ అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించడం అనవాయతీ అని, అయితే ఇది కేవలం చిన్న పిల్లలకే కాకుండా పెద్దలకు సైతం అభ్యాసంగా ఉండాలని, ఆ చదువుల తల్లిని వేడుకుంటూ జరిపే గొప్ప వేడుక అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సాయి స్వామి, సుమంత్ స్వామి, భక్తులు పాల్గొన్నారు.

## విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయస్థాయి ఐడియా స్ప్రింట్

**- హాజరైన కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి**



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజినీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో ఐడియ స్ప్రింట్ జాతీయస్థాయి ఆవిష్కరణ సవాలును ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం ఈ సమ్మిట్ - 26 నిర్మాణాత్మక ప్రభావ కార్యక్రమంలో భాగంగా,ఐఐటి తిరుపతి నవ ఆవిష్కార్ ఐహబ్ ఫౌండేషన్ మరియు ఈ సెల్,ఐఐటి తిరుపతి సహకారంతో జరుగుతోంది.ఈ పోటీ రెండు దశల్లో నిర్వహించనున్నారు.రౌండ్-1 జనవరి 23 అండ్ 24,2026 తేదీలలో రౌండ్ - 2 జనవరి 31,2026న విశ్వం ఇంజినీరింగ్ కాలేజీ కాన్ఫరెన్స్ హాల్లో ఆఫ్లైన్ విధానంలో జరుగనుంది.విజేతలకు రూ. 50 వేల నగదు బహుమతులతోపాటు ఐఐటి తిరుపతిలో ఇంటర్న్షిప్ అవకాశాలు కల్పించనున్నారు.ఈ పోటీలో సీఎస్,సీ.ఎస్.ఈ,సీ.ఎస్.టి,ఏఐ అండ్ డిఎస్,ఈఈఈ,ఈసీఈ విభాగాల విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్,డీన్ (ఆర్ అండ్ డి),హెచ్.ఓ.డిలు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణ రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి పోటీలు విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులందరూ కొత్త ఆవిష్కరణలు చేసే విధంగా విద్యార్థుల ప్రతిభను వెలికితీయాలని సూచించారు.

## విశ్వ మేధా స్కూల్లో వైభవంగా అక్షరాభ్యాస కార్యక్రమం



సుండుపల్లె మేజర్ న్యూస్ : సుండుపల్లి మండల కేంద్రంలోని విశ్వ మేధా స్కూల్?లో వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమం అలాగే నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా అధిక సంఖ్యలో విద్యార్థులు పాఠశాలలో చేరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల కారస్పాండెంట్ విశ్వనాద , ప్రధానోపాధ్యాయులు శివ మరియు ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వెన్నెల యూపీ పాఠశాలలో ఘనంగా సరస్వతి దేవి పూజలు



కమలాపురం మేజర్ న్యూస్ : వసంత పంచమి సందర్భంగా కమలాపురంలోని వెన్నెల యూపీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సరస్వతి దేవి పూజలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ ప్రవీణ్ అప్పాజీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో చేపట్టారు, ఉదయం నుంచి గణపతి పూజ, గణపతి హోమం, సరస్వతి దేవి పూజ, సరస్వతి హోమం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు, ఈ సందర్భంగా 12 మంది చిన్నారులకు అక్షరాభ్యాసన కార్యక్రమాన్ని నిర్వహించి విద్యారంభానికి శుభారంభం కల్పించారు, అలాగే పాఠశాల విద్యార్థులు చదువులో మెరుగ్గా రాణించి అన్ని రంగాల్లో విజయం సాధించాలని ప్రత్యేక పూజలు చేశారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. మాధవి మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంచడం, విద్యతో పాటు సంస్కారం అలవర్చడమే లక్ష్యంగా ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం అని తెలిపారు, అదేవిధంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రవీణ్ అప్పాజీ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ముందంజలో ఉంటేనే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారు అనే సదుద్దేశంతో సరస్వతి దేవి పూజలు, అక్షరాభ్యాసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని అన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే ప్రధాన బలం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెలో వారానికి ఒక రోజు పార్టీ కార్యకర్తలు,నాయకులకు అందుబాటులో ఉంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.శుక్రవారం మదనపల్లె రోడ్లు భవనాల శాఖ అతిథి గృహము నందు మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాష,టిడిపి జిల్లా అధ్యక్షులు ప్రసాద్ బాబుతో కలసి ఆయన పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉన్నారు.ఈ సందర్భంగా మదనపల్లి,తంబళ్లపల్లి,పీలేరు,పుంగనూరు నియోజకవర్గాల నుంచి పెద్దఎత్తున పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మదనపల్లికి తరలివచ్చి వారిని కలుసుకోవడం జరిగింది.అంతేకాకుండా పార్టీలో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని వారి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లెను ఏర్పాటు చేయడం,జిల్లా కేంద్రంలో కలెక్టర్,ఎస్పీ మరియు జిల్లాస్థాయి అధికారులు అందుబాటులో ఉండటం వల్ల పార్టీ నాయకులు కార్యకర్తల సమస్యలను తెలుసుకోవడంతోపాటు ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడేందుకు వారానికి లేదా పది రోజులకు ఒకసారైన జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉండాలనే నిర్ణయానికి రావడం జరిగిందని ప్రకటించారు.అంతే కాకుండా కార్యకర్తలకు నాయకులకు ఉన్న సమస్యల పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలనేదే ప్రధాన ఉద్దేశ్యమన్నారు.ఇప్పటికి గ్రామాలలో పార్టీలో చిన్నచిన్న సమస్యలు ఉన్నాయని,టిడిపి అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రతిపక్ష పార్టీ నుంచి అధికార పార్టీలోకి చాలామంది వచ్చారని,దీనివల్ల తెలుగుదేశం పార్టీకి నిస్వార్ధంగా సేవలు అందించిన వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.దీని పై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి లోకేష్ బాబుల నాయకత్వంలో సమస్యలను పరిష్కరించి పార్టీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి నిర్ణయించామన్నారు. అంతేకాకుండా జిల్లా అధ్యక్షులు ప్రసాద్ బాబు కూడా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం జిల్లా కేంద్రంలో అందుబాటులో వుంటూ అందరిని సమన్వయం చేస్తారని తెలిపారు.జిల్లా అధ్యక్షులు ప్రసాద్ బాబు మాట్లాడుతు నాలుగు నియోజకవర్గాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నేడు జిల్లా కేంద్రంలోని రావడం జరిగిందని తెలిపారు.పార్టీలో గాని,ప్రజలకు గాని ఏదైనా సమస్యలు ఉన్నా పార్టీ ఇన్చార్జులు శాసనసభ్యుల సమక్షంలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాజంపేట పార్లమెంట్ పరిధిలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలన్నింటిలోనూ తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడే విధంగా పార్టీని అభివృద్ధి చేసి,కార్యకర్తలను కార్యోన్ముఖులను చేయడమే సమావేశం ఉద్దేశ్యమన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి ప్రముఖులు రాటకొండ బాబురెడ్డి,ఎస్.కె.రమణా రెడ్డి,కంభం నిరంజన్ రెడ్డి,కొండ్రెడ్డి మద్దిరెడ్డి,నాదెండ్ల విద్యాసాగర్,ఆర్.జె.వెంకటేష్,నాగూర్ వలి,కంచర్ల శ్రీనివాసులు నాయుడు,జగదీశ్,పి.సురేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారుల పీఎం ఆత్మ నిర్భర్ నిధి కింద 4 కోట్ల76 లక్షల చెక్కులను పంపిణీ

**టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి.. మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి.**




బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వీధి వ్యాపారులకు ప్రధానమంత్రిఆత్మ నిర్బర్ నిధి పథకం కింద 4 కోట్ల76 లక్షల చెక్కును శుక్రవారం అందజేసిన బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గౌరవ శ్రీ రితేష్ రెడ్డి. ఈ సందర్భంగా రితిష్ రెడ్డి మాట్లాడుతూ పీఎం ఎస్ వి ఎ ఎన్ నిధి పథకం 2.0 కింద లబ్ధిదారులకు మూడు దశల్లో కలిపి 2097 మంది లబ్ధిదారులకు 4కోట్ల76లక్షల రూపాయల చెక్ లను లబ్ధిదారులకు అందజేశారు. వీధి వ్యాపారులకుసులభంగా రుణాలు, డిజిటల్ చెల్లింపులు, ఆర్థిక భద్రత అందించి వారిని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలపరచడం అంతే గాకుండా వీధి వ్యాపారులు వ్యాపారం పెంచుకొని, నగదు లేని (ఖూ×, =భూఖుఎ కార్డు) లావాదేవీలకు అలవాటు పడుతూ, బ్యాంకింగ్ వ్యవస్థలోకి చేరి స్థిరమైన జీవనోపాధి పొందేలా చేయడమే పీఎం ఎస్ వి ఎ ఎన్ నిధి పథకం 2.0 ముఖ్యలక్ష్యం అనిఅన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులతో పాటు బద్వేల్ మున్సిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి , యూనియన్ బ్యాంక్ మేనేజర్ వెంకట సుబ్బయ్య కెనరా బ్యాంక్ మేనేజర్ బాలనరేష్ బద్వేల్ పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు మెప్మా సి.యం.యం, సీఓలుమరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



సుండుపల్లె మేజర్ న్యూస్ : రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా తెదేపా రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు,సుండుపల్లె మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు లు సుండుపల్లె తెదేపా కార్యాలయం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 253మంది రక్తదానం చేశారు. తిరుపతి లోని యన్ టి ఆర్ మెమోరియల్ ట్రస్ట్ రక్త నిల్వ కేంద్రం సిబ్బంది మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన పలువురి నుంచి రక్తం సేకరించారు.రక్త ఇచ్చిన వారికి తెదేపా నేతలు మహేష్ నాయుడు, రమేష్ నాయుడు లు సర్టిఫికెట్లు అందజేశారు. ఇందులో భాగంగా రక్తదానం చేసిన వారికీ జ్యూస్ పాకెట్లు, ఆపిల్ పండ్లు అందజేశారు. మంత్రి లోకేష్ జన్మదినాన్ని నిరాదంబ రంగా నిర్వహించి కేక్ కట్ చేశారు రక్తదాన శిబిరం, మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలకు వచ్చిన సుమారు 800వందల మందికి తెదేపా నేతలు చప్పిడి సోదరులు మహేష్ నాయుడు, రమేష్ నాయుడులు భోజన వసతి ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాలలో తెదేపా,నాయకులు, కార్యకర్తలు, చప్పిడి కుటుంబ అభిమానులు, భాజపా, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా యువసారధి నారాలోకేష్ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి రక్తదాన శిబిరన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి**

**వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే, టిడిపి నాయకులు**



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారాలోకేష్ బాబు జన్మదినం సందర్భంగా శుక్రవారం స్థానిక కొర్రపాడురోడ్డు లో జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడుల కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు మంత్రి నారా లోకేష్ బాబు అని, యువగళం పాదయాత్రతో రాష్ట్ర చరిత్రను తిరిగిరాశారని, రాబోయే కాలానికి లోకేష్ ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య, మాజీ యంపిపి నంద్యాల రాఘవరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, రాజుపాలెం మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వరరెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, టిడిపి ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు పేట చంద్ర శేఖర్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జబిబుల్లా, బోయ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టిడిపి రాజుపాలెం మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి, బొగ్గుల సుబ్బారెడ్డి, ఘంటశాల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్లు, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన జిల్లా టిడిపి అధ్యక్షుడు భూపేష్ రెడ్డి

కాగా కొర్రపాడు రోడ్డు లో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో కడప జిల్లా టిడిపి అధ్యక్షుడు చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొని రక్తదానం చేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ఐటి శాఖ మంత్రిగా లోకేష్ రాష్ట్రానికి గూగుల్, అదానీ, రిలయన్స్ వంటి డేటా సెంటర్లతో పాటు పలు రకాల పెట్టుబడులను విదేశీ సంస్థల ద్వారా తెప్పించి పారిశ్రామికీకరణ, ఉపాధి కల్పించడంతో పాటు, విద్యా వ్యవస్థ లో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని వివరించారు. అటువంటి నాయకుడు రాష్ట్రానికి అవసరం అన్నారు. అన్నదానం : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో యర్రగుంట్ల బైపాస్ రోడ్డులోని శ్రీ విజయేశ్వరి వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ఘనంగా నేతాజీ జయంతి.... ఏ.బీ.వీ.పీ, ఆధ్వర్యంలో ఘన నివాళి..




వై. వి. యూ.. పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : యోగి వేమన యూనివర్సిటీ,అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ూదీవూ) ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ సేన స్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి ని ఘనంగా నిర్వ హించడం జరిగింది,ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా ప్రొఫెసర్ రామసుబ్బారెడ్డి గారు హాజరు అయ్యి ,ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ూదీవూ యోగి వేమన యూనివర్సిటీ అధ్యక్షుడు దేవ గుడి మల్లికార్జున మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ చేసిన త్యాగాలు, ధైర్యసాహసాలు నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. “నాకు రక్తం ఇవ్వండి, మీకు స్వేచ్ఛను ఇస్తాను” అనే నినాదంతో యువతలో దేశభక్తి జాగృతమైందని పేర్కొన్నారు. నేతాజీ చూపిన క్రమశిక్షణ, దేశసేవ భావనను విద్యార్థులు తమ జీవితాల్లో అమలు చేయాలని ఏ.బీ.వీ.పీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో ఏ.బీ.వీ.పీ కార్యకర్తలు, ఏ.బీ.వీ.పీ యువశక్తి యువత కోసరౌ యూనివర్సిటీ కోసరౌ సమాజం కోసరౌఎబివిపి యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ దేవ గుడి మల్లికార్జున, వైస్ ప్రెసిడెంట్, ప్రభాస్ చింతకుంట షరీఫ్, సెక్రెటరీ సుభాష్, జాయింట్ సెక్రెటరీ శివ సాయి పాల్గొన్నారు

## జిల్లా ప్రభుత్వాసుపత్రిలో పండ్ల పంపిణీ



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ టీడీపీ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి రోగులకు, గర్భిణీలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహమ్మద్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, కౌన్సిలర్లు కంకర గౌస్, నూరి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : స్త్రీ మరియు శిశు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి కె.హైమావతి హాజరై అంతర్జాతీయ బాలిక దినోత్సవం ప్రాముఖ్యతను బాలికల హక్కుల గురించి వివరించారు.బాలికను రక్షిదాం - బాలికను చదివిద్దామనే వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి బి.వినోద్ మాట్లాడుతూ పిల్లల రక్షణ సంరక్షణ కొరకు 1098,112,181,100 కాల్ చేసి రక్షణ పొందలని పిల్లల చట్టాలను వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది రక్షణ అధికారి వెంకట రవికుమార్,సోషల్ వర్కర్ శైలజ,కౌన్సిర్ షకీలా,సురేష్,కళాశాల సిబ్బంది,కళాశాల విద్యార్థినీలు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె కోర్టులో జోగి బ్రదర్స్ కు బెయిల్ మంజూరు..



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: ములకలచెరువు నకిలీ మద్యం కేసులో రాష్ట్రంలో సంచలనం సృష్టించి నిందితులుగా ఉన్న మాజీ మంత్రి జోగి రమేష్ ఆయన సోదరుడు జోగి రాము లకు ఎట్టకేలకు శుక్రవారం సాయంత్రం 4:30 గంటలకు తంబళ్లపల్లె కోర్టు 480 సెక్షన్ కింద ఆన్ కండిషనల్ బెయిల్ మంజూరు చేసింది. మాజీ మంత్రి జోగి రమేష్, జోగి రాములు గతంలో ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం కేసులో గత ఏడాది అక్టోబర్ ఆరో తేదీన అక్కడి ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేసి విజయవాడ సబ్ జైలుకు రిమాండ్ కు తరలించారు. ఈ నేపథ్యంలో తంబళ్లపల్లె నియోజకవర్గం లోని ములకలచెరువు లో నకిలీ మద్యం కేసులో కీలక మొదటి ముద్దాయిగా నిలిచిన జనార్దన్ రావు వాంగ్మూలంతో మాజీ మంత్రి జోగి రమేష్ ఏ 32, ఆయన సోదరుడు జోగి రాము ఏ33 నిందితులుగా చేర్చి గత ఏడాది నవంబర్ మూడవ తేదీన పీ.టి వారెంట్ పై ములకలచెరువు ఎక్సైజ్ పోలీసులు తంబళ్లపల్లె కోర్టులో హాజరు పరిచారు. జోగి బ్రదర్స్ కు ఇప్పటికే ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం కేసులో బెయిల్ మంజూరు ఆయన విషయం పాఠకులకు తెలిసిందే. గత 85 రోజులుగా విజయవాడ సబ్ జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్న జోగి సోదరులకు తంబళ్లపల్లె కోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేయడంతో వారికి భారీ ఊరట లభించింది. జోగి సోదరులకు తంబళ్లపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలుసుకున్న తంబళ్లపల్లె వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

## ఘనంగా నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు.



నందలూరు మేజర్ న్యూస్: నందలూరు మండలం లో తెలుగుదేశం పార్టీ నాయకుల అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర ఐ టి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు ఘనాం నిర్వహించారు.శుక్రవారం ఆర్ అండ్ బి బంగ్లా సమీపం లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధికారం లోనికి వచ్చి ఏడాదిన్నర కాలంలో అభివృద్ధి వైపు దూసుకుపోతుంది అని అన్నారు. ఐ టి కంపెనీ లను ఆంధ్ర రాష్ట్రం నకు తీసుకు రావడం లో కీలక పాత్ర పోషించిన ఘనత నారా లోకేష్ కే దక్కుతుంది. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు పాల్గొన్నారు..

## మాతృశ్రీ దినోత్సవం వేళ ప్రత్యేక కార్యక్రమం




మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మాతృశ్రీ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వాస్థ్య హాస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నక్కలదిన్నెలోని అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలు మరియు చిన్నారుల తల్లుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్లు,హెల్పర్ల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భధారణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,పోషకాహారం ప్రాముఖ్యత,తల్లి,శిశు ఆరోగ్య సంరక్షణపై స్వాస్థ్య హాస్పిటల్ వైద్యులు విలువైన సూచనలు,పిల్లల ఆరోగ్యం పట్ల తల్లులు పాటించవలసిన జాగ్రత్తలను చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో స్వాస్థ్య హాస్పిటల్ వైద్యులతోపాటు అంగన్వాడి సిబ్బంది,స్వాస్థ్య హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అండ్ ఫీల్డ్ ఆఫీసర్ పవన్,రెండు అంగన్వాడి కేంద్రాల పరిధిలో సుమారు 40 మందికిపైగా గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం-సవాళ్ళు సదస్సు కరపత్రాల ఆవిష్కరణ



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: జెవివి, ఐలూ సంయుక్త ఆధ్వర్యంలో వి జ యఁ ం ఎా డఁ యం.బి.వి.కెలో ఈనెల 25న భారత రాజ్యాంగం-సవాళ్ళుపై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ తెలిపారు. శుక్రవారం ఈ విషయమై వారు స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో ఈ జాతీయ సదస్సు పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ,ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలూ) సంయుక్తంగా ఈనెల జనవరి 25వ తేదీన విజయవాడలోని ఎం బి విజ్ఞాన కేంద్రం నందు 'భారత రాజ్యాంగం- సవాళ్లు'అంశంపై ఒకరోజు జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విచ్చేస్తారని వివరించారు. 75 సంవత్సరాల మన రాజ్యాంగం ప్రజాస్వామ్యం,లౌకిక తత్వం, సామాజిక న్యాయం, సమాఖ్య విధానాలు మౌలిక అంశాలుగా కలిగివున్నదనీ,అభివృద్ధికర ఉన్నత సమాజ ఏర్పాటుకు మన రాజ్యాంగం ఎంతో కీలకమైనదని అన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన ఈ సందర్భంలో 'భారత రాజ్యాంగం- సవాళ్లు' అనే అంశంపై జనవరి 25న నిర్వహిస్తున్న జాతీయ సదస్సును జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరగనున్న ఈ సదస్సులో 'భారత రాజ్యాంగం- లౌకికవాదం' పై ప్రొఫెసర్ కె. నాగేశ్వర్, భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య హక్కులపై సుంకర రాజేంద్రప్రసాద్ (ఐలూ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు), భారత రాజ్యాంగం -ఫెడరలిజంపై ప్రొఫెసర్ చక్కా బెనర్జీ(డీన్,విఐపి స్కూల్ ఆఫ్ లా), శాస్త్రీయ దృక్పథం-రాజ్యాంగం పై మాజీ ఎమ్మెల్సీ వితపు బాల సుబ్రహ్మణ్యం ఉపన్యసించనున్నారని తెలిపారు. జెవివి పట్టణ కార్యదర్శి నంగా రాజేష్ మాట్లాడుతూ ఈ సదస్సులో పాల్గొన్నవారికి సర్టిఫికెట్లు అందజేయబడతాయని, మరిన్ని వివరాలకు 8309965083, 9705333305 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జెవివి నాయకులు మురళీ గుప్త, దేవమణి, మధుసూదన్ రెడ్డి, ఉషారాణి, రవిబాబు, పద్మ పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు.



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలంలో టిడిపి నాయకులు గ్రూపులు వీడి ఐక్యతారాగంతో కలిసికట్టుగా ఐటి మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, తెలుగు యువత రాజంపేట ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్రమోహన్, బీసీ నాయకుడు పురుషోత్తం బాబు,యువ గళం నేత బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టి మంత్రి లోకేష్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాలు వర్ధిల్లాలి నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్రమోహన్, బీసీ నాయకుడు పురుషోత్తం బాబు, రాజంపేట టిడిపి రైతు నాయకుడు ముద్దలదొడ్డి వెంకటరెడ్డి,రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జి లు బేరి శ్రీనివాసులు, తరుగు శివారెడ్డి, వీరాంజనేయులు,కాలా నారాయణ, తెలుగు యువత నరసింహులు, నిజాముద్దీన్, ఆనంద్,శివకుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు శివకృష్ణ, సురేంద్ర, మహేష్, రెడ్డప్ప నాయుడు, సోమశేఖర్,కోటకొండ చిన్నరెడ్డప్ప, రామలింగారెడ్డి, ఆదిరెడ్డి,మధు నాయుడు, రామచంద్రారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేక్ కట్ చేసిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగారెడ్డి




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక వైఎంఆర్ కాలనీలోని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి కార్యాలయంలో శుక్రవారం యువగళం రథసారథి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగారెడ్డి కేక్ కట్ చేసి పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లెల లక్ష్మీ ప్రసన్న, కామిశెట్టి బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జూటూరు అల్లా బకాష్, గోపవరం మాజీ సర్పంచ్ ఆవుల రాజేశ్వర రెడ్డి, టీడీపీ నాయకులు రాము నాయుడు, కస్తూరి సుధాకర్, మాజీ వార్డు సభ్యులు గోపవరం అడ్వకేట్ లత, కదిరి రామకృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

## నేతాజీ జయంతి నిర్వహించిన బిజెపి పట్టణాధ్యక్షులు నరేంద్ర



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తానని నినదించి, బ్రిటిష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ధీరుడు, భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాట పటిమను, దేశభక్తిని రగిలించిన ఆజాద్ హింద్ ఫౌజ్ అధినేత నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా శుక్రవారం బిజెపి పట్టణ అధ్యక్షులు వంకదార నరేంద్ర రావు ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ నేతాజీకి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీశ్రీ, భారతీయ జనతా పార్టీ నాయకులు భూమి రెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కంబగిరి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పరమేశ్వరరావు, సుధాకర్ రెడ్డి, నాగ మునిరెడ్డి, పుల్లారెడ్డి, ప్రశాంత్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి గూగుల్ గంగాధర్ రెడ్డి, చలపతిరావు, రాగాల రమణయ్య, గురివిరెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పైప్ లైన్ లీకేజీ -- మరమ్మతులు చేపట్టండి --- ఎంపీజే డిమాండ్



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణంలోని రాజీవ్ సర్కిల్ సమీపాన పైప్ లైన్ లీకేజీ వలన నీరు వృధాగా పోయి పెద్ద గొయ్యి ఏర్పడిందని, వెంటనే ప్రజా ప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి పైప్ లైన్ లీకేజీని మరమ్మతులు చేయాలని ప్రజలు మరియు మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాయలసీమ ఇన్చార్జ్ ఎండి అయుబ్ ఖాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం లీకేజీ ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన వెంటనే మరమ్మత్తులు చేసి ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ జిలాని భాష, ఎంపీజే పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాషా, కార్యదర్శి రఫీక్, సభ్యులు నాయబ్ రసూల్, ఫరాన్ తదితరులు పాల్గొన్నారు.

## రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో వివిధ సంస్థల ఉద్యోగుల ఎంపిక



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్; స్థానిక మైదుకూరు రోడ్డులోని రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగిన జాబ్ మేళాలో ఐటీ, నాన్ ఐటి చెందిన 12 రకాల సంస్థలు పాల్గొని వారికి కావలసిన ఉద్యోగ బృందాన్ని ఎంపిక చేశారు. ఈ జాబ్ మేళాలో 304 మంది నిరుద్యోగ అభ్యర్థులు వివిధ కంపెనీలకు రిజిస్ట్రేషన్లు చేసుకొనగా వారిలో 142 ఉద్యోగ అభ్యర్థులు వివిధ రకాల సంస్థల ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ టి చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు. అందులో రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల కు చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థిని, విద్యార్థులు 38 మంది ఎంపిక కావడం తో కళాశాల కరస్పాండెంట్ ఎల్ తరుణ్ ఇంద్ర శేఖర్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ ఎస్. వెంకటేశ్వర రెడ్డి, ఏ.వో రాజు వారిని ప్రత్యేకంగా అభినందించారు.

## నైతిక విలువలు పెంపొందించేదే సాంఘిక శాస్త్రం




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: విద్యార్థులలో దేశభక్తి, నైతిక విలువలు పెంపొందించేది సాంఘిక శాస్త్రం అని ప్రొద్దుటూరు ఉప విద్యాశాఖ అధికారి యు. మీనాక్షి పేర్కొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 వ జయంతి ని పురస్కరించుకుని ఈరోజు ప్రొద్దుటూరులోని నేతాజీ సోషల్ స్టడీస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల జిల్లా స్థాయి ప్రతిభా పరీక్షకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గురుకుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ చరిత్ర, భౌగోళిక ,ఆర్థిక ,రాజకీయ అంశాలను బోధిస్తూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో సాంఘిక శాస్త్రము ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులందరూ 10వ తరగతి విద్యార్థులకు గత 17 సంవత్సరాలుగా ఎలాంటి ఆటంకం లేకుండా ఇటువంటి టాలెంట్ టెస్ట్ నిర్వహించి విద్యార్థులను సాంఘిక శాస్త్రం పట్ల ఉత్తేజులుగా చేయడం ఎంతో శుభ పరిణామం అని తెలిపారు. కడప ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సోషల్ స్టడీస్ క్లబ్ ద్వారా విద్యార్థులకు ప్రతిభా పరీక్ష పెట్టి వారిని సాంఘిక శాస్త్రం పట్ల మక్కువ పెంచుతున్నందుకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయు లందరికీ ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా క్లబ్ కన్వీనర్ భాస్కర్ రావు మాట్లాడుతూ అన్ని రకాల పోటీ పరీక్షలకు మూలము సాంఘిక శాస్త్రమేనని సాంఘిక శాస్త్రంలో రాజకీయ, ఆర్థిక, పరిపాలన వంటి ఎన్నో అంశాలు ఇమిడి ఉన్నాయని అవన్నీ విద్యార్థులు అవగాహన చేసుకోవాలని తెలిపారు. ప్రొద్దుటూరు మండల విద్యా శాఖాధికారి కె శోభారాణి మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి కుటుంబ అభివృద్ధికి ఉపయోగపడే సాంఘిక శాస్త్రాన్ని నిర్లక్ష్యం చేయకూడదన్నారు. క్లబ్ అధ్యక్షులు ఆర్ గురుకుమార్ మాట్లాడుతూ సమాజం లో నిత్యం ఉపయోగ పడే విజ్ఞానాన్ని అందించేదే సాంఘిక శాస్త్రం అని విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో సోషల్ టీచర్ ముందుంటాడని తెలిపారు.

## ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం



కడప క్రైమ్ మేజర్ న్యూస్: జనవరి 25న నిర్వహించనున్న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ముందస్తుగా శుక్రవారం కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యాలయ అధికారులు, సిబ్బంది, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి రాకేష్ చంద్ర బూత్ లెవెల్ అధికారులు, సిబ్బంది చేత ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను వారికి వివరించారు. ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు. బి ఎల్ వో లు ఓటర్ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని అర్హులైన యువతి, యువకులకు అవగాహన కలిగించి ఓటరుగా నమోదు చేసేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. నేటి యువత ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొని బాధ్యతాయుతమైన ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



ఖాజీపేట మేజర్ న్యూస్ : యువగళం పాదయాత్రతో టిడిపిని అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడు అని నిరూపించారని టిడిపి రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కమలాపురం షేక్ ఫరూక్ అన్నారు. శుక్రవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను కమలాపురం షేక్ ఫరూక్ ఆధ్వర్యంలో పుల్లూరు పంచాయతీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ , మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన మొదటి నాయకుడు నారా లోకేష్ అని కొనియాడారు. యువగళం పాదయాత్రతో రాష్ట్ర ప్రజల అభిమానాన్ని పొందడం ద్వారా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికీ తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుని నారా లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, దాసరి అభివృద్ధి సంక్షేమ సొసైటీ డైరెక్టర్ గోవిందు సుబ్బయ్య, ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, రహమత్ ఖాన్ పల్లె రవి, పల్లె గంగాధర్, ఉపసర్పంచ్ ముత్తూరు వెంకటరమణ, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

## పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు



దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు మండలంలోని వెంకుపల్లె గ్రామపంచాయతీలో పశు ఆరోగ్య శిబిరాలు శుక్రవారం కానగూడూరు పశు వైద్యాధికారి డాక్టర్ రవీంద్రారెడ్డి అద్వర్యం లో ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ శిబిరం లో 11 పశువులకు గర్భకోశవ్యాధులకు చికిత్స, 29దూడలకు నట్టల నివారణమందులు, 53సాదారణ చికిత్స, 920గొర్రెలుడమేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు.అలాగే పశు భీమా, లింగ నిర్ధారణ వీర్యం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో వియల భగీరది, వి ఏ లక్ష్మి కాంత్ ,విహెచ్ ఏ లు అరిఫ్, మహిత , సుప్రజ, హరి జీవ మిత్ర మరియు ,పాడి రైతులు, జీవాల సంరక్షకులు పాల్గొన్నారు

## నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



ఖాజీపేట మేజర్ న్యూస్ : కువైట్‌లో ఉంటున్న ఖాజీపేట గ్రామానికి చెందిన అచ్చుకట్ల పెద్ద నాగూర్ బాషా, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ మరియు మున్సిపల్ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని మానవతా సేవలకు నాంది పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వస్థలం ఖాజీపేట మండలం భూమాయపల్లి వద్ద ఉన్న వృద్ధాశ్రమంలో వారి కుమారుడు ఇస్మాయిల్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు భోజనం వడ్డించడంతో పాటు, వారి ఆరోగ్యం, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. సమాజంలో సేవా కార్యక్రమాలే నిజమైన పుట్టినరోజు వేడుకలని ఆయన పేర్కొన్నారు. నారా లోకేష్ యువతకు ఆదర్శంగా నిలుస్తూ ప్రజాసేవలో ముందుండటం అభినందనీయమని నాగూర్ బాషా తెలిపారు. వృద్ధుల ముఖాల్లో చిరునవ్వులు తెప్పించడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



ఖాజీపేట మేజర్ న్యూస్ : ఖాజీపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. “నాకు రక్తం ఇవ్వండి మీకు స్వాతంత్ర్యం ఇస్తాను” అంటూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారత స్వాతంత్ర్య పోరాటానికి కొత్త దిశను చూపిన మహానాయకుడు నేతాజీ అని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కొనియాడారు. ఐసిఎస్ వంటి అత్యున్నత ఉద్యోగాన్ని వదిలి దేశసేవకే జీవితాన్ని అంకితం చేసిన ఆయన త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో యువత దేశభక్తి భావనను పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చరిత్రకారులు షేక్ ఇంతియాజుద్దీన్, వి. లక్ష్మి రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, కె. యూసఫ్, టి. సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ జన్మదిన వేడుకలు



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలో శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి నివాసంలో, ఆయన సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి, యువనాయకుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం అంకితభావంతో పని చేస్తున్న నారా లోకేష్ నాయకత్వాన్ని కొనియాడారు. యువతకు ఆదర్శంగా నిలుస్తూ, సంక్షేమం--అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు, మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజాసేవే ధ్యేయంగా నారా లోకేష్ నాయకత్వంలో ముందుకు సాగుతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఘనంగా ఐటీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



దువ్వూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రమైన దువ్వూరులో ఘనంగా నిర్వహించామని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, దువ్వూరు పట్టణ ఇంచార్జి పాపినేని రాంబాబు లు పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ, విద్య మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు దువ్వూరు మూడు రోడ్ల కూడలి నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు .తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఈ వేడుకలను పండుగలా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి ఒకరికొకరు మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటీడీపీ నాయకులు మాట్లాడుతూ లోకేష్ యువ నాయకత్వంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని, ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ కోనేటి హరినాథ్, సొసైటీ చైర్మన్ పోలు రామ్మోహన్ రెడ్డి, తాహర్ హుస్సేన్, బందే ఖాన్, కొట్టే నాగేశ్వరరావు, పెంచికలపాటి వెంకటసుబ్బయ్య, గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమణయ్య, గడ్డం గురు ప్రసాద్, మచ్చ శ్రీనివాసులు, చాగంరెడ్డి వీరనారాయణరెడ్డి ,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ అర్బన్ సమావేశం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టుకు సంబంధించిన సమావేశం స్థానిక ఎన్జీవో హోం లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అంగన్వాడీ పిడి రమాదేవి మాట్లాడుతూ ప్రీ స్కూల్ పిల్లలకు మంచిగా అక్టివిటీస్ నేర్పించాలని, ఆర్ ఎల్ ఎం సిలబస్ ప్రకారం పిల్లలకు విద్య నేర్పాలని సూచించారు. అంగన్వాడీ లంతా బాల్యవివాహాలకి వ్యతిరేకంగా పనిచేయాలని వివరించారు. అనంతరం ఆమె బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం కృషి చేసేలా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ భాగ్యలక్ష్మి, అంగన్వాడీ సూపర్ వైజర్లు పాల్నోన్నారు.

## కార్మిక హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వాలు



వేంపల్లె మేజర్ న్యూస్: కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నట్లు ఏఐటియూసి నేత బాదుల్లా, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు మండిపడ్డారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్పొరేట్ల ప్రయోజనాలకు కార్మిక హక్కులు కాలరాస్తూ 29 కార్మిక చట్టాల స్థానంలో 4 లేబర్ కోడ్ లు తెచ్చిందని, వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పని గంటలు పెంచి అసెంబ్లీలో చట్టం చేయడం దుర్మార్గం అన్నారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఇఎస?, గ్రాట్యూయిటీ తదితర సౌకర్యాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ, శీను, వెంకట సుబ్బయ్య, బాబాఫకృద్దీన్ తదితర యూనియన్ నాయకులు ప్రసాద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్థసారథి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు

### రాయలసీమ ఎత్తిపోత పథకం ద్రోహి చంద్రబాబు కాదా..! వైకాపా నాయకులు



పులివెందుల, మేజర్ న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం మండల ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసా రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని , లేకుంటే సహించేది లేదని వేముల మండల జెడ్పిటి సభ్యుడు భయపు రెడ్డి, మండల కన్వీనర్ సాంబశివారెడ్డి, చల్ల వెంకట్ నారాయణ హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని జగన్మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూనీకు మీ పార్టీ లో విలువ , ఏదైనా పదవి కావాలంటే చంద్రబాబు పాదాలు కడిగి ఆ నీళ్ల తలమీద పోసుకొని పదవి వచ్చేంతవరకు చంద్రబాబు ముందు తాండవం ఆడుకో పార్థసారథి అంతేకానీ అధికారం , నోరు ఉందనే అహంకారంతో నోటికి ఏది వస్తే అది జగన్ గురించి మాట్లాడితే సహించేది లేదు కరోనా వలన రెండు సంవత్సరాల జగన్ మోహన్ రెడ్డి పాలన కుంటుపడిన రాష్ట్రం లో వైద్యం, విద్య, వ్యవసాయం,సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు , నాడు నేడు వంటి అభివృద్ధి తో అన్ని వర్గాల వారికి మేలు చేకూర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి , 4 సార్లు ముఖ్యమంత్రి అయిన కేవలం క్రెడిట్ చోరీ, ఓట్ చోరీ తప్ప గుండె మీద చేయి వేసుకొని పలాన పథకం, పలాన ప్రాజెక్ట్ మేము ఇచ్చాము అని చెప్పుకోలేని దుస్థితి లో ఉన్న దుర్మార్గపు ముఖ్య మంత్రి చంద్రబాబు , ఎవ్వరి గోటికి ఎవ్వరు సమానమో ఎవ్వరి చిటికెన వేలి వెంట్రుకకు ఎవ్వరు సమానమో ప్రత్యేకంగా చెప్పకుండా ఇక నీ విజ్ఞత కే వదిలేస్తున్నాం .మొన్నటికి మొన్న సొంత గ్రామం నారావారి పల్లి కి సంక్రాంతి పండుగ కు వెళ్తే పరదాలు వేసుకొని చుట్టూ బ్లాక్ కమాండో లను పెట్టుకుని వెళ్లిన చంద్రబాబు లోకేష్ ను గురించి మాట్లాడుపార్థసారథిరాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో చంద్ర బాబు చే రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో చంద్ర బాబు చేసిన ద్రోహం గురించి సాక్షాత్తు తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డే స్వయంగా చెప్తుంటే ఇక సిగ్గు శరం లేకుండా మాట్లాడటం చూస్తే సీమ ప్రజలు పౌరుషం తో నీ వీపులు మీద గుద్దితే నువ్వు నీ పార్టీ రక్తం కక్కుకుని కనుమరుగు అయ్యే పరిస్థితి వస్తుంది .కాంగ్రెస్ తో అంట కాగి ఏ తప్పు చేయని జగన్ ని 16 నెలలు జైల్లో పెట్టించిన చంద్రబాబు, నిజంగా వివేకా కేసు లో ఇసుమంత ప్రమేయం ఉంటే జగన్ ని, అవినాష్ ని వదిలేవారా.వివేకా హత్య కేసు లో అత్యంత ఖరీదైన న్యాయవాది సిద్దార్థ్ లుథ్రా ను నియమించి వెనుక ఉండి ఆటలు ఆడిస్తున్నది ఎవ్వరూ అని ప్రజల అందరికి తెలుసు ,కోర్టు లో వ్యవహారాన్ని వక్తిత్వ హననం చేస్తూ ఇంకిత జ్ఞానం లేకుండా రాక్షస ఆనందం కోసం ఒక న్యాయవాది గా మీడియా తో మాట్లాడటం సిగ్గుచేటు. నోరు తెరిస్తే అబద్ధాలు,డైవర్షన్, రాజకీయాలు తప్ప సొంత నియోజకవర్గానికి, సొంత మండలానికి ఏమీ చేయలేని దద్దమ్మలు కూడా సూటు బూటు వేసుకొని పదవి కోసం నీ పాట్లు, ఫీట్లు చూస్తుంటే నిన్ను చూసి జాలి వేస్తోంది పార్థా.ఈ.కార్యక్రమం లో మండల కన్వీనర్ సాంబశివ రెడ్డి,, జెడ్పిటీసి బయపు రెడ్డి, ఎంపీపీ భర్త వెంకట నారాయణ, మాజీ సర్పంచ్ లు మల్ రెడ్డి, రాఘవ రెడ్డి,వైసిపి నాయకులు చలమా రెడ్డి, రామచంద్ర రెడ్డి, వెంకట రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా శ్రీ శ్యామలా మాతంగీదేవి నవరాత్రి మహోత్సవాలు

### శివాలపల్లిలో ఘనంగా శ్రీ శ్యామల మాతంగి అమ్మవారి గ్రామోత్సవం - భక్తులను అక్కట్టుకున్న కోలాటం



చెన్నూరు మేజర్ న్యూస్: చెన్నూరు మండల పరిధిలోని కడప--పుష్పగిరి ప్రధాన రహదారి వద్ద గోపవరం గ్రామ సమీపంలోని కాశీపురంలో వెలసిన శ్రీ శ్యామలా మాతంగీదేవి ఆలయంలో నవరాత్రి మహోత్సవాలు ఈనెల 19వ తేదీ నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ మహోత్సవాలు ఈనెల 28వ తేదీ వరకు కొనసాగనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.నవరాత్రి వేడుకల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు జగద్గురు శ్రీ అభినవోద్దండ విద్య శంకర భారతి స్వామివారి దివ్య కరములతో నవరాత్రి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి.స్వస్తిశ్రీ చంద్రమాన విశ్వావసు నామ సంవత్సరం మాఘ శుద్ధ పాడ్యమి సోమవారం నుంచి మాఘ శుద్ధ దశమి అయిన 28వ తేదీ వరకు శ్రీ శ్యామలా మాతంగీదేవి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు,పూజలు,పలు రకాల పూల అలంకరణలు జరుగుతున్నాయి.శ్రీ శ్యామలా మాతంగీదేవిని దర్శించి 51 ప్రదక్షిణలు చేస్తే ఐశ్వర్యం, అధికార ప్రాప్తి,ఆకర్షణ శక్తి,విద్య, ఉద్యోగం,వ్యాపార అభివృద్ధి, వివాహం,దాంపత్య సౌఖ్యం, సంతానం వంటి అనేక వరాలు ప్రసాదిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.అమ్మవారి దర్శనంతో గురుకృప అనుగ్రహాలు లభిస్తాయని భక్తులు విశ్వసిస్తున్నారు.నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీ, రథంపై కొలువై ఊరేగిస్తూ గ్రామగ్రామాల్లో పురవీధుల గుండా గ్రామోత్సవాలు నిర్వహిస్తున్నారు. మంగళ వాయిద్యాలు,డీజే కోలాటాలు,భక్తుల నృత్యాలు వంటి కార్యక్రమాలతో ఆయా గ్రామాల భక్తులు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ గ్రామోత్సవాలు ఈనెల 19న చెన్నూరు బెస్త కాలనీలో,20న బుడ్డాయపల్లె,21న ఉప్పరపల్లి, 22న గోపవరం,శుక్రవారం శివాలపల్లి హరిజనవాడలో అమ్మవారి గ్రామోత్సవం డప్పు వాయిద్యాల నడుమ కొండూరు ఓబులేసు బృందం చే కోలాటం నృత్యాలతో ఘనంగా అంగరంగ నిర్వహించారు.24న శివాలపల్లిలో కొనసాగగా,25వ తేదీన ఏడవ రోజు ప్రధాన ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజలు,పూల అలంకరణ నిర్వహించనున్నారు. 26వ తేదీ సోమవారం విశేష పూజలు,27వ తేదీ మంగళవారం ప్రత్యేక అభిషేకాలు జరగనున్నాయి.28వ తేదీ బుధవారం పదవ రోజు పుష్పగిరి పీఠాధిపతులు జగద్గురు శ్రీ అభినవోద్దండ విద్య శంకర భారతి స్వామివారి చేతుల మీదుగా అమ్మవారికి మహా పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని దర్శించే భక్తులకు ప్రతిరోజూ తీర్థప్రసాదాలు, అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.రాత్రి వేళల్లో చెక్క భజనలు,లలితా సహస్రనామ పారాయణం,కూచిపూడి, భరతనాట్యం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పది రోజుల పాటు జరుగుతున్న ఈ నవరాత్రి మహోత్సవాలు బుధవారం రాత్రితో ముగియనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయంలో చలువ పందిర్లు వేసి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగా సుందరంగా అలంకరించారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి - యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు



దువ్వూరు, మేజర్ న్యూస్ : యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ మైదుకూరు డివిజన్ కమిటీ సమావేశం దువ్వూరు సెక్షన్ ఆఫీస్ నందు శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు డివిజన్ అధ్యక్షులు బండి రామ్మోహన్ ,ప్రధాన కార్యదర్శి నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బి ఎన్ నాగ సుబ్బయ్య మాట్లాడుతూ, పెండింగ్ లో వున్న కరువు బత్యం విడుదల చేయాలనీ, నూతన వేతన సవరణ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. డిస్కం ఉపాధ్యక్షులు శీలం సుబ్బరాయుడు మాట్లాడుతూ విద్యుత్ శాఖలో ఖాళీగా వున్న పోస్టులు భర్తీ చేయాలని, రిటైర్ అయిన ఈపీఫ్ పెన్షన్ పొందే ఉద్యోగులకు కూడా మెడికల్ సౌకర్యం కల్పించాలని తెలియజేశారు. బి నాయబ్ రసూల్ మాట్లాడుతూ ఎనర్జీ అసిస్టెంట్ లకు కోర్టు తీర్పును పరిశీలించి, వారు జూనియర్ లైన్ మెన్ గా కొనసాగెందుకు చర్యలు తీసుకువాలని, అలాగే కాంట్రాక్ట్ కార్మికులను తెలంగాణ తరహాలో మూడవ వ్యక్తి ప్రమేయం లేకుండా వేతనాలు ఇవ్వాలని పేర్కొన్నారు. పైన సమస్యల పరిస్కారం కోసం పరిష్కారం కాణిపక్షంలో యూనియన్ పోరాటం చేసేందుకు ఉద్యోగులు కార్మికులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు నర్సింహులు, సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్, శివ తేజ వరద రెడ్డి, మౌలాలి, శివరాం కుమార్, శ్రీనివాసులు రెడ్డి, రమణారెడ్డి, వినోద్, రఘురాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
శనివారం 24 జనవరి 2026

## వై.వీ.యూ....లో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు




వై .వి యు... పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ ఆధ్వర్యంలో శుక్రవారం యోగివేమన విశ్వవిద్యాలయం ముఖ ద్వారం వద్ద టీఎన?స?ఫ్ నాయకులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేలా విద్యా శాఖ పథకాలకు ఆయా రంగాల్లో విశేష సేవలు అందించిన మహనీయులు పేర్లు పెట్టిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించి, యువత భవితకు బంగారు బాట చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి నారా లోకేష్ కు భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరారు. నారా లోకేష్ నాయకత్వాన ఆంధ్ర రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చేతన్ రెడ్డి, భరత్‌సింహా, అమృత్, సాయిరెడ్డి, జస్వంత్, వంశీ, రమేశ్, శివ, హరీష్, కార్తీక్ పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



రాజంపేట మేజర్ న్యూస్ : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ లోని రోడ్లుభవనాల అతిథి గృహం సమీపంలో నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సూర్యనారాయణ తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు కానకుర్తి వెంకటయ్య జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ కార్యదర్శి సయ్యద్ అమీర్ ల ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి పంచిపెట్టారు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు గంధం గంగాధర్ తెలుగుదేశం నాయకులు ఉప్పుటూరు సుధీర్ డాక్టర్ కుర్ర మణి యాదవ్ ముమ్మడి వేణుగోపాల్ రెడ్డి బెస్త సుబ్రహ్మణ్యం తుమ్మా ది శివకుమార్ శివ నరసింహులు లాయర్ సుబ్బరామయ్య చామంచి పెంచలయ్య తాటి సుబ్బరాయుడు రమేష్ రాంబాబు వెంకటేష్ మక్కామభసా మేస్త్రి గోపాల్ రాంబాబు శివ బాబు రెడ్డి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## వెల్లాల వృద్ధాశ్రమంలో బట్టలు పంపిణీ



రాజుపాళెం,మేజర్ న్యూస్; పుణ్యక్షేత్రమైన వెల్లాలలోని వృద్ధుల ఆశ్రమంలో శుక్రవారంచీరలు పంచలు పంపిణీ చేశారు విజయ డైరీ రిటైర్డ్ ఎండి పొన్నతోట పరమేశ్వరరెడ్డి మండల టిడిపి నాయకులు దుద్దేలసుబ్బిరెడ్డి ఆధ్వర్యంలో వారి అత్త ఏరాశి వెంకటసుబ్బమ్మ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదానం వస్త్ర దానం చేశారు ఆమె జ్ఞాపకార్థం ప్రతి ఏడాది ఆమె వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలను వెంకటసుబ్బమ్మ అల్లుళ్ళు నిర్వహిస్తున్నారు. ఎలాంటి ఆధారం లేని వృద్ధులకు సహాయం అందించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో వెల్లాల ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ చైర్మన్ సుంకు గారి రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అట్టహాసంగా లోకేష్ జన్మదిన వేడుకలు




మైదుకూరు మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మైదుకూరు తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు మైదుకూరు పట్టణ అధ్యక్షులు దాసరి బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.విద్యా రంగంలో ఆయన విప్లవాత్మకమార్పులు తీసుకొచ్చారని కితాబిచ్చారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు, ఐటీ సంస్థల స్థాపనకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బియన్ శ్రీను, ఆకుల క్రిష్ణయ్య, పాశం మారుతి, బండి అమర్, ఎరికలయ్య, నాగ మోహన్, సలీమ్, ముడియం ప్రసాద్, అక్బర్, బెల్లం బుజ్జి, నూర్, ఐటీడీపి ఆన్వర్ , పీరా, చంద్ర, రమణ, రాజా, బ్రహ్మ రెడ్డి, బి.ప్రసాద్, ఆసీఫ్ ,వీరా రెడ్డి, ప్రసాద్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## పీఎం స్వానిధి పథకం పేదలకు వరం




ఎర్రగుంట్ల, వీఎన్‌పల్లె, మేజర్‌న్యూస్ : పీఎం స్వానిధి పథకం ద్వారా వీధి విక్రయదారులకు, పేదలకు, స్వయం సహాయక సంఘాల మహిళలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రుణాలు వారి వ్యాపార అభివృద్ధికి కల్పతరువని మున్సిపల్ కమిషనర్ శేష ఫణి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మెప్మా కార్యాలయంలో మెప్మా టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఆర్ నాగేంద్ర అధ్యక్షతన పిఎం స్వానిధి పథకం 3వ విడత రుణాలు తీసుకునే వారికి క్రెడిట్ కార్డు మంజూరు అయిన కార్డులు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మున్సిపల్ కమిషనర్ శేష ఫణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల పిఎం స్వామి ది నెలవారీ కంతులు కచ్చితంగా చెల్లించి మూడో విడత తీసుకునే వారికి క్రెడిట్ కార్డు సౌకర్యం కూడా కల్పించడం సంతోషించదగ్గమని తెలిపారు. కార్యక్రమం లో మెప్మా కార్యాలయ సిబ్బంది సిఓ హరిత, మెప్మా ఆర్పీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం యొక్క ధ్యేయం

### టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా, నరసింహారెడ్డి



కమలాపురం, **వీఎన్‌పల్లె,** మేజర్ న్యూస్ : రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా,నరసింహారెడ్డి తెలిపారు.శుక్రవారం మండల పరిధిలోని దేవరాజు పల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ పశువర్ధక శాఖ సంయుక్తంగా నిర్వహించిన రైతులకు ఒంగోలు జాతి గిత్తలు, ఉచిత వేరుశనగ విత్తన కాయల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పు త్తా, కృష్ణ చైతన్యరెడ్డి కలిసి ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రైతు సంక్షేమం కోసం ఒంగోలు జాతి గిత్తలను ఉచితంగానే అందిస్తుందని వీటి పోషణకు రెండు బస్తాల దాన కూడా ఉచితంగా ఇస్తుందని తెలిపారు. అదేవిధంగా ఈ గిత్తలను తీసుకెళ్లిన రైతులు వాటిని పోషించి ఆదాయాన్ని పొందవచ్చునున్నారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడుతుందని రైతులకు అన్ని విధాలుగా మేలు చేసేందుకే రైతు భరోసా కేంద్రం లో జాతీయ ఆహార, పోషకాల భద్రత వంట నూనెలు, నూనె గింజలు జాతీయ పథకం2025,2026 కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేసి రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ప్రతి రైతు అధికారుల సూచనల మేరకు పాత పద్ధతిలో పంటలు వేసి అధిక దిగుబడులు తీయాలని రైతులకు తెలిపారు. ప్రతి రైతు తమ భూమిని సారవంతం ఆయే విధంగా ఎరువులు వాడాలన్నారు అధికంగా ఎరువులు పురుగుల మందులు వారణ వలన భూమి 10 సంవత్సరాలలో చౌడు భూమ్మీగా మారే అవకాశం ఉందని రైతులు అవసరమేరకే ఎరువులు పురుగుల మందులు వాడాలన్నారు పకృతి వ్యవసాయం ద్వారా వ్యవసాయం చేస్తే మంచి దిగుబడి వచ్చి లాభాలు చేకూరుతుందని ప్రతి రైతు ఎక్కువ భాగం ప్రకృతి వ్యవసాయమే అలవాటు చేసుకోవాలన్నారు. ప్రతి రైతు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా ప్రస్తుతము ఇక్కడ రైతులకు ఇస్తున్న ఉచిత వేరుశనగ కాయలు తీసుకువెళ్లను రైతులు తమ పొలంలో పండించి వాటిని దాచుకోవాలని మరుసటి ఏడాది అవే విత్తనాలతో పంటలు పండించుకుంటే రైతులకు విత్తనాలు కొనే బాధాత తప్పుతుందన్నారు అధిక శాతం నూనె గింజలను ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని అలా దిగుమతిని తగ్గించి మన ప్రాంతంలోనే నూనె శాతం పెంపొందించేందుకు ఇలాంటి కొత్తరకం విత్తనాలను అందిస్తుందన్నారు మన కమలాపురం మండలంలోని దేవరాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో దాదాపు 159 క్వింటాల దాదాపు పదివేల రూపాయలు విలువ చేసే వేరుశనగ విత్తన కాయలను ఈ కార్యక్రమాన్ని మొదటిగా ఉచితంగా పంపిణీ చేసి ప్రారంభిస్తున్నామన్నారు ప్రస్తుతము ఒక రైతుకు 90 కేజీల ప్రకారం 159 మంది రైతులకు ఇతర అందిస్తున్నామన్నారు.మీకున్న భూమిలోనే ప్రస్తుతం మీరు తెలుసుకున్న తీసుకెళుతున్న విత్తనాలను పండించుకోవాలని వాటిని అలాగనే ఎత్తిపెట్టుకొని మరుసటి ఏడాది కూడా వాటితో పంటలు పండించుకోవడం ద్వారా ఆర్థిక భారాన్ని తగ్గించుకోవచ్చు అన్నారు. ప్రస్తుతము మీకు అందిస్తున్న వేరుశన విత్తనాలు ఎక్కువ శాతం తెగులను ఎదుర్కొంటాయని అదేవిధంగా మచ్చ తెగులు దరి రాకుండా అన్ని రకాల తెగులను ఎదుర్కొని పంట అధిక దిగుబడి వస్తుందన్నారు. రైతులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేపడుతుందన్నారు, త్వరలో కమలాపురం క్రాస్ రోడ్ నుంచి దేవరాజు పల్లి గ్రామం వరకు డబుల్ రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదన పంపామని అవి రాగానే రోడ్డు విస్తరణ చేసి తారు రోడ్డు వేస్తామని వారు తెలిపారు.అదేవిధంగా కమలాపురం ప్రజల చిరకాల కళ అయిన రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని మరో 10 రోజులలో ప్రారంభిస్తున్నామన్నారు. ఇప్పుడు శంకుస్థాపనలకు పరిమితం కాకుండా వెంటనే పనులు ప్రారంభిస్తున్నామని ఆ బ్రిడ్జి పూర్తి అవ్వగానే ప్రజల కల నెరవేర్చడమే అవుతుందన్నారు. ఎక్కడైనా సిసి రోడ్లు అవసరమైతే ఇంకా నిధులు ఉన్నాయని తమ దృష్టికి తీసుకొస్తే ఆ ప్రాంతాలలో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పశువర్ధక శాఖ జెడి ఎన్ ఎ శ్రీనివాసులు, డాక్టర్ తిమ్మారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,ముత్తయ్య,మల్లికార్జున్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడిఏ నరసింహారెడ్డి, ఏవో సరస్వతి, నాగిరెడ్డి,రాఘవరెడ్డి,వాసుదేవరెడ్డి,ఓబయ్య, రైతులు వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణ ఒలంపియాడ్ ఘనంగా వసంత పంచమి వేడుకలు..!



బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ పట్టణం లోని తెలుగుగంగ కాలనీలో నారాయణ ఒలంపియాడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు శుక్రవారం చదువుల తల్లి, అక్షరాల అధిదేవత, విద్యాధి దేవత, పుస్తకపానిని, జ్ఞానప్రదాయని, శ్రీ సరస్వతీ దేవి జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రిన్సిపల్ రెడ్డి ప్రవీణ్ శర్మ సార్ గారి ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు మూడు సంవత్సరములు పైబడిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడానికి వేద పండితులు నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ రెడ్డి ప్రవీణ్ శర్మ సార్ విద్యార్థులను ఒడి లో కూర్చోబెట్టుకొని అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వదించారు. విద్యార్థులను తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ వసంత పంచమి నాడు అక్షరాభ్యాసం చేయించుకున్న చిన్నారులలో గ్రహణశక్తి, జ్ఞాపకశక్తి, ధారణ శక్తి, మేధాశక్తి పెంపొంది చక్కటి విద్యావంతులుగా జీవితంలో బహుముఖ ప్రజ్ఞాశాలురై రాణిస్తారని తెలిపారు. ఈ వసంత పంచమి పర్వదినం మాఘమాసం శుక్లపక్ష పంచమి రోజున ప్రతి సంవత్సరం నిర్వహించుకుంటామని, అక్షరము అంటే నాశనం లేనిదని, మనం సంపాదించే సంపదల్లో ఏదైనా నశిస్తుంది కానీ అక్షర సంపద, విద్యాసంపద నశించదని, నారాయణ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు నేడు అత్యున్నతమైనటువంటి స్థానాల్లో ఉన్నారని తెలియజేస్తూ సకల విద్యా స్వరూపిణి సరస్వతీదేవి కృపా కటాక్షములు అందరిపై ఉండాలని తెలియజేశారు. తొమ్మిదో తరగతి మరియు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని సరస్వతి దేవి మరియు ఉపాధ్యాయుల ఆశీర్వచనాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ రెడ్డి ప్రవీణ్ శర్మ, అకాడమిక్ డీన్ నరసింహ, వైస్ ప్రిన్సిపల్స్ రఘురామిరెడ్డి,పావని, రాజేశ్వరి,భారతి, ఏవో శ్రీనివాసులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దేవర శ్రీకృష్ణ

కడప రూరల్, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఐటి, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్న లోక్సత్తా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దేవర శ్రీకృష్ణ యువనేత నారా లోకేష్ కు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు భగవంతుడు ప్రసాదించాలని, ఇటువంటి పదవులు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షిస్తూ, లోకేష్ కు ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పంట నమోదులో జియో ఫెన్సింగ్ పెంచాలని జేడిని కలిసిన వ్యవసాయ శాఖ మహిళా ఉద్యోగులు



వీరపునాయునిపల్లె, మేజర్‌న్యూస్ : కడప జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ చంద్ర నాయక్ సార్ గారిని కడప గ్రామ వ్యవసాయ సహాయకుల సంఘం కలవడం జరిగింది. పంట నమోదులో 20 మీటర్ల జియో ఫెన్సింగ్ వలన మహిళా ఉద్యోగులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కావున 500 మీటర్లకు పెంచాలని కోరడం జరిగినది. అలాగే ఒకే టైంలో వ్యవసాయ శాఖ సంబంధించిన పనులు మరియు సచివాలయం కి సంబంధించిన సర్వేలను చేయలేకపోతున్నామని మమ్మల్ని పూర్తిగా వ్యవసాయ శాఖలో విలీనం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆర్ఎస్‌కేలకి రూ.2000 మెయింటెనెన్స్ ఇవ్వాలని కోరారు అలాగే పంట నమోదు కాని వ్యవసాయ సంబంధించిన అన్ని పనులను నిర్వర్తించడానికి మాకు మొబైల్ ఫోన్ మరియు సెల్ఫోన్ అందించగలరని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో జి చిట్టిబాబు కడప గ్రామ వ్యవసాయ సహాయకుల సంఘం అధ్యక్షుడు, కడప జిల్లాలో ఉన్న గ్రామ వ్యవసాయ శాఖలు గౌరవ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సార్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# ఓటరు నమోదుపై అవగాహన అవసరం

## సీనియర్ ఓటర్లకు సన్మానం
## తహసీల్దార్ సంజీవరెడ్డి




దువ్వూరు, మేజర్ న్యూస్ : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ముందస్తుగా శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంజీవరెడ్డి , డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్, కార్యాలయ అధికారులు, సిబ్బంది, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తహసిల్దార్ సంజీవరెడ్డి బూత్ లెవెల్ అధికారులు, సిబ్బంది చేత ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను వివరించారు. ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు. బి ఎల్ వో లు ఓటర్ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని అర్హులైన యువతి, యువకులకు అవగాహన కలిగించి ఓటరుగా నమోదు చేసేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. నేటి యువత ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొని బాధ్యతాయుతమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్, మండల సర్వేయర్ మదన్ కుమార్ రెడ్డి, ఏ ఎస్ ఓ గురు మోహన్, జూనియర్ అసిస్టెంట్ షేక్ చాందిని, వీఆర్వోలు, బిఎల్వోలు, వీఆర్ఏ తదితరులు పాల్గొన్నారు.

# స్థాయిని మరచి మాట్లాడడం - వీర శివారెడ్డికి తగదు

## టిడిపి యువ నాయకుడు అంబవరం రామాంజనేయరెడ్డి



**కడప, మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి తన స్థాయిని మరిచి తమ టిడిపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డిని ఉద్దేశించి విమర్శించడం తగదని టిడిపి యువ నాయకులు అంబవరం రామాంజనేయరెడ్డి అన్నారు, శుక్రవారం కడప ప్రెస్ క్లబ్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వీర శివారెడ్డి తన గత చరిత్ర ఏమిటో తెలుసుకోవాలని హితవు పలికారు.ప్రొద్దుటూరులో మట్కా, జూదం, గంజాయి అమ్మిన చరిత్ర నీకుందనే విషయం జిల్లా ప్రజలం దరికీ తెలుసన్నారు. నేటికీ తమ నాయకుడు ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్నాడు కాబట్టే తన కుమారుడు ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి అతి చిన్న వయసులోనే అత్యధిక మెజార్టీతో గెలుపొం దారని చెప్పారు. నాలుగుసార్లు ఓడిపోయిన పుత్తా నరసింహారెడ్డి అని విమర్శించడం తన స్థాయికి తగదని హితవు పలికారు. వీర శివారెడ్డి తన గురువైన కిరణ్ కుమార్ రెడ్డి ద్వారా బిజెపిలో చేరుతానని, చెప్పడం మంచిదే కానీ గతంలో వైయస్సార్ తన గురువు అని చెప్పి ఇప్పుడు కిరణ్ కుమార్ రెడ్డి తన గురువు అని చెప్పుకో వడం సిగ్గుచేటన్నారు. వీరశివారెడ్డి వయసు రీత్యా పెద్దవాడైనందున తాము దిగజారి మాట్లాడలేక పోతున్నామని రామాంజుల రెడ్డి అన్నారు భవిష్యత్తులో పత్తా కుటుంబం పై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తాము కూడా తగిన రీతిలో బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరిం చారు. అనంతరం టిడిపి కడప నేత కొండా సుబ్బయ్య మాట్లాడుతూ బిజెపిలో చేరి ఎమ్మెల్యే అయినట్లు మాజీ ఎమ్మెల్యే వీరి శివారెడ్డి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. కలలు కనడం మంచిదే కానీ ఓర్వలేని తనం పెట్టుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదని హితవు పలికారు రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమేనని ప్రజాభిమానం ఉంటే వీర శివారెడ్డి ఏ పార్టీలోనైనా చేరి గెలవచ్చుని చెప్పారు. భవిష్యత్తులో పుత్త నరసింహ్మారెడ్డి పై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు జాఫర్ వలి, కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్లలో ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు





పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలో రాష్ట్ర ఐ. టీ మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ 43వ పుట్టినరోజు వేడుకలను బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి వర్గం మరియు డిసిసి బ్యాంకు చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి వర్గం పోటాపోటీగా భారీ స్థాయిలో ర్యాలీలు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణం అంతా భారీ స్థాయిలో ఏర్పాటు చేసిన జెండాలు, ఫ్లెక్సీలతో పసుపు మయంగా మారింది. పట్టణంలోని వేణుగోపాల్ స్వామి దేవాలయం నుంచి ఆర్టిసి బస్టాండ్ వరకు డీజే, డప్పులతో వేలాది మందితో రితేష్ రెడ్డి వర్గం భారీ ర్యాలీ అలాగే ఆర్టీసీ బస్టాండ్ నుండి కమ్మవారిపల్లె వరకు సూర్యనారాయణ రెడ్డి వర్గం భారీ ర్యాలీలు నిర్వహించారు.పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఏర్పాటుచేసిన ప్రాంగణంలో రితేష్ రెడ్డి వర్గం భారీ కేక్ కట్ చేసి ఆనందోత్సవాల మధ్య లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అక్కడే మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మహిళలు భారీ స్థాయిలో అక్కడికి చేరుకున్నారు. అనంతరం బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ రితేష్ కుమార్ రెడ్డి మరియు కూటమి, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం టిడిపి నాయకులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ప్రజలు కార్యకర్తలు వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై కొండారెడ్డి మరియు సిబ్బంది ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న వారి సతీమణి, పట్టణ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ రాష్ట్ర డైరెక్టర్ సాధన కారి రంతు మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ నాగేంద్ర, వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డి మండల సొసైటీ బ్యాంకు చైర్మన్ కల్లూరి కృష్ణారెడ్డి రంగసముద్రం ఎంపిటిసి కల్వకూరి రమణ పార్టీ సీనియర్ నాయకులు కొండా కృష్ణారెడ్డి సీత వెంకటసుబ్బయ్య ఎస్ ఎం భాష, ఇమామ్ హుస్సేన్ గడ్డం వెంకటేశ్వర్లు సెట్టెం ప్రతాప్, మస్తాన్, మండల తెలుగు యువత అధ్యక్షులు సీతా బాలాజీ, మాదా రమణ, కరిముల్లా, అన్వర్, నాయబ్, నాగేంద్ర మరియు పోరుమామిళ్ల కాశినాయన కలసపాడు మండలాల నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీగా పాల్గొన్నారు

# పార్నపల్లి గ్రామంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని పార్నపల్లి గ్రామంలో టీడీపీ నాయకులు జొన్నగడ్ల ధనంజయ నాయుడు, యూత్ లీడర్ మోదుపల్లి యశ్వంత్, మొరుసు శ్రీనివాస్ నాయుడు, మోదుపల్లి పుల్లా నాయుడు, యూత్ ఆరవేటి సోమశేఖర్, వంశి దాసరి నారాయణస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం యువగళం రథసారథి, విద్యాశాఖ మరియు ఐటీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, నారా లోకేష్?కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వం రాష్ట్ర అభివృద్ధికి మరింత దోహదపడాలని కార్యకర్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన తెలుగు తమ్ముళ్లు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ముద్దనూరులో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**ముద్దనూరు, మేజర్‌న్యూస్:** ముద్దనూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కేకు కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముద్దనూరు మండల టిడిపి అధ్యక్షుడు శివరామిరెడ్డి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, నాయకులు చంద్ర ఓబుల రెడ్డి, చంద్రశేఖర్ నాయుడు, పెద్ద ఆంజనేయులు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ప్రొద్దుటూరు ఫారెస్ట్ డివిజన్ పునఃస్థాపనకు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి హామీ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్.: ప్రొద్దుటూరు అటవీ విభాగాన్ని కడప అటవీ డివిజన్‌లో విలీనం చేసిన నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న అటవీ విభాగ పునర్వ్యవస్థీకరణలో భాగంగా, కడప డివిజన్ నుంచి ప్రొద్దుటూరును విడదీసి పాత ప్రొద్దుటూరు అటవీ డివిజన్‌ను తిరిగి ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రొద్దుటూరు యూనిట్ అటవీ సంఘం నాయకులు నేడు ప్రొద్దుటూరు శాసనసభ్యులు  నంద్యాల వరదరాజుల రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి స్పందిస్తూ, ప్రొద్దుటూరు అటవీ డివిజన్ పునఃస్థాపన అంశంపై తాము ఇప్పటికే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే ఉప ముఖ్యమంత్రిని కలిసి ఈ విషయాన్ని వివరంగా చర్చిస్తానని, శాసనసభలో కూడా ఈ అంశాన్ని ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. అవసరమైతే ముఖ్యమంత్రిని కూడా కలిసి ప్రొద్దుటూరు అటవీ డివిజన్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే ఇచ్చిన హామీకి గాను అఖిల భారత మానవ హక్కుల సంఘం కార్యదర్శి శ్రీ ఫణిరావు , ప్రొద్దుటూరు యూనిట్ అటవీ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు యూనిట్ అటవీ సంఘం ఉపాధ్యక్షుడు కరుణాకర్, కార్యదర్శి జి.వి. రమణ, ఖజానాదారు పద్మనాభయ్య, సంఘటనా కార్యదర్శి సుంకయ్య, సంయుక్త కార్యదర్శి మునాఫ్, సీనియర్ అటవీ బీట్ అధికారులుగా సుబ్బారాయుడు, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



**వీరపునాయునిపల్లె, మేజర్‌న్యూస్ :** పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం శ్రీ సరస్వతీ దేవి అమ్మవారికి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యాదేవతగా పూజించబడే సరస్వతీ దేవి అమ్మవారి కటాక్షం కోరుతూ జరిగిన ఈ పూజా విధానాల్లో ప్రధానోపాధ్యాయులు, అందరూ పాల్గొని శ్రద్ధగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ జ్ఞాన ప్రదాయకురాలైన సరస్వతీ దేవి పాదపద్మాలకు మనస్ఫూర్తితో నమస్కారాలు అర్పించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వసంత పంచమి పండుగ విద్యా బలం, కళారూపాలు , సృజనాత్మకతను ప్రోత్సహించే పవిత్ర దినం అని అన్నారు. చదువు కంటే విద్యార్థుల కు సంస్కారం ఎంతో ముఖ్యమన్నారు. దేశభక్తి, దైవభక్తి అలవర్చుకుంటే విద్యార్థులు అనుకున్న లక్ష్యాలు చేరుకుంటారన్నారు. మన పాఠశాల విద్యార్థులు ఎల్లప్పుడూ జ్ఞాన సాధనలో ముందుండాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తుపాకుల చంద్ర ఓబులరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీరో గ్యాప్ శానిటేషన్ పై అవగాహన

### మున్సిపల్ కమిషనర్ సురేష్



**పులివెందుల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర లో భాగంగా జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పులివెందుల మున్సిపల్ కమిషనర్ సురేష్ వెల్లడించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు నేడు శనివారం ఉదయం 9.30 గంటలకు, మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు.

## శ్రీ యాదాల శేషగిరి మెమోరియల్ స్కూల్లో - వసంత పంచమి వేడుకలు

### విద్యకు శుభారంభంగా చిన్నారులకు అక్షరాభ్యాసం - కరస్పాండెంట్ ఆంజనేయులు (అంజి)





వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని శ్రీ యాదాల శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం వసంత పంచమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో సరస్వతి దేవి పూజలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు, విద్యాధిదేవత సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యారంభానికి శుభారంభంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు, చిన్నారులు ఉత్సాహంగా అక్షరాలు నేర్చుకుంటూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషంగా నిలిచింది, ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ఆంజనేయులు (అంజి) మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్నతనంనుంచి చదువుపై ఆసక్తి, సాంస్కృతిక విలువలు పెంపొందించడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు, విద్యతో పాటు సంస్కారం, సంప్రదాయాలు కూడా విద్యార్థుల్లో నాటాలని స్కూల్ యాజమాన్యం కృషి చేస్తోందన్నారు, ఇలాంటి పండుగలు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదపడతాయని, విద్యా జీవితానికి ఇది మంచి ఆరంభమని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## నేషనల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్జీఓలు




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఏపీ.ఎన్జీజీవోస్ రాష్ట్ర అధ్యక్షులు  విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ తో  కలసి కడప జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు బృందం ర్యాలీ గా వెళ్లడం జరిగినది. 18వ అల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అసోసియేషన్ సమావేశాలు ఈ నెల 23 నుండి 26 వరకు మహారాష్ట్ర రాష్ట్రంలోని షిర్డీలో నిర్వహించనున్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ అల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అసోసియేషన్ సమావేశానికి జిల్లా నుంచి హాజరు కావడం జరిగినది.ఈ కార్యక్రమంలో కడప జిల్లా సెక్రటరీ నిత్యపూజయ్య, కోశాధికారి శ్రీనివా సులు, ఉపాధ్యక్షులు సిద్దయ్య, జాయింట్ సెక్రటరీ పద్మనాభయ్య, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, సెక్రటరీ శ్రీనివాసన్, సహాయ అధ్యక్షులు శివారెడ్డి, ఉపాధ్యక్షులు మహాదేవ్, అన్నమయ్య జిల్లా బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు జయచంద్ర, రాజంపేట తాలూకా అధ్యక్షులు వరదయ్య రు పాల్గొన్నారు.ఈ సమావేశంలో సంఘ సమస్యలు, ఉద్యోగుల హక్కులు, సంక్షేమ అంశాలపై చర్చించనున్నారు.

## నూనెగింజల ప్రాధాన్యతపై అవగాహన

### ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ యన్. కృష్ణప్రియ



దువ్వూరు, మేజర్‌న్యూస్ :కడప జిల్లా దువ్వూరు మండలం కృష్ణం పల్లి గ్రామంలో నూనెగింజల ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాన్ని ఏరువాక కేంద్రం  కడప  సమన్వయకర్త డా. ఎన్. కృష్ణ ప్రియ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణప్రియ మాట్లాడుతూ నూనెగింజల పంటల సాగు వల్ల కలిగే ఆర్థిక లాభాలు, పోషక విలువలు, పంట వైవిధ్యీకరణ ప్రాముఖ్యత, సమగ్ర పంట యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. ప్రత్యేకంగా వేరుశనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు వంటి నూనెగింజల పంటలలో ఆధునిక సాగు పద్ధతులు, మెరుగైన విత్తనాల వినియోగం, ఎరువులు మరియు సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. నూనెగింజల సాగు ద్వారా రైతుల ఆదాయం పెంచుకోవచ్చని డాక్టర్ కృష్ణ ప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని, చురుకుగా చర్చల్లో పాల్గొన్నారు. రైతుల సందేహాలకు సమాధానాలు ఇవ్వడం ద్వారా కార్యక్రమం రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

## లబ్ధిదారులకు పిఎం స్వానిధి ఎంతో మేలు

### మున్సిపల్ కమిషనర్ సి.సురేష్ బాబు




**పులివెందులం, మేజర్‌న్యూస్:** లబ్ధిదారులకు పిఎం స్వానిధి పథకం కింద ఎంతో మేలు జరుగుతుందని పులివెందుల మున్సిపల్ కమిషనర్ సి.సురేష్ బాబు అన్నారు. శుక్రవారం పిఎం స్వానిధి 0.2 కింద మంజూరైన లబ్ధిదారులకు క్రెడిట్ కార్డు, మెగా చెక్ లను కమిషనర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పథకం వల్ల వీధి వ్యాపారస్తులకీ జీవనోపాధి కల్పిస్తోందన్నారు. దీని ద్వారా రుణ ఉపశమనం లభిస్తుందన్నారు. అలాగే ఈ పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకుని లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మునికుమార్, కెనరా బ్యాంక్ మేనేజర్ కృష్ణచైతన్య, ఎస్బిఐ ఫీల్డ్ అసిస్టెంట్ మోహన్ కృష్ణ, మోప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వామి స్థైర్యానంద సరస్వతీ పీఠాధిపతి చేతులమీదుగా ఘనంగా జరిగిన అక్షరాభ్యాస మహోత్సవం



**వీరపునాయునిపల్లె, మేజర్‌న్యూస్ :** నగర పంచాయతీ పరిధిలోని సి ఎస్ ఎస్ ఆర్, ఎస్ఆర్ఆర్ఎమ్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈరోజు ఉదయం సరస్వతి దేవి అమ్మవారి సన్నిధిలో చిన్నారులకు అక్షరాభ్యాసం స్వామి స్థైర్యానంద సరస్వతీ పీఠాధిపతి  చేతుల మీదుగా ఘనంగా చైతన్య పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ డా. లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ చైర్మన్ డాక్టర్ లక్ష్మయ్య , ప్రొద్దుటూరు నుండి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి విచ్చేశారు. మొదటగా చిన్నారులకు అక్షరాభ్యాస మహోత్సవం జరిగింది. తర్వాత ఏర్పాటు చేసిన సభలో డాక్టర్ లక్ష్మయ్య  మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి విద్యార్థులను ఐఏఎస్ స్థాయికి సివిల్స్ ప్రిపరేషన్ చేయించే విధంగా ప్రోత్స హించడం, ఆ దిశగా ఒక క్రమశిక్షణతో ప్రతి ఒక్క విద్యార్థిని ఉన్నత స్థానాలకు వెళ్లే విధంగా ప్రేరేపించడం జరుగుతుందన్నారు. చైతన్య పబ్లిక్ స్కూల్ ద్వారా నిర్వాహకులు ఆదర్శవంతమైనటువంటి అంశాలతో చిన్నారులకు మానసిక, శారీరక వికాసం లక్ష్యంగా కరికులం తయారు చేసి వారి బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దుటకు ఒక గమ్యంగా చైతన్య పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయడం చాలా గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గీతా ప్రియా , కళాశాల చైర్మన్ సి.వి.రాజగోపాల రెడ్డి పాల్గొన్నారు.

## కడపలో ఘనంగా పరాక్రమ్ దివాస్ వేడుకలు

### యువతకు స్ఫూర్తిగా నేతాజీ జీవితం



**కడప మేజర్‌న్యూస్:** నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతిని పురస్కరించుకుని పరాక్రమ్ దివాస్?ను మై భారత్ కడప సహకారంతో కానాల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం వివేకానంద మహిళా డిగ్రీ కాలేజ్?లో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొలతలు �', తూకాలు శాఖ సర్కిల్ ఇన్?స్పెక్టర్ ఎం.బి. రమేష్ కుమార్ రెడ్డి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిలర్ ఎం. సౌజన్య, వివేకానంద మహిళా డిగ్రీ కాలేజ్ కరెస్పాండెంట్ డి.ఎస్.ఆర్. మనోహర్ రెడ్డి, డైరెక్టర్ ఎన్.పీ. మధుసూదన్ రెడ్డి, కానాల సేవా ట్రస్ట్ చైర్మన్ కానాల ఈశ్వరయ్య హాజరయ్యారు, అతిథులు తమ ప్రసంగాలలో మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్ర బోస్ దేశ స్వాతంత్ర్య సాధనకు చేసిన త్యాగాలు, ఆయన చూపిన అసమాన దేశభక్తి యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు, యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, దేశం కోసం త్యాగభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా విద్యార్థినులకు ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య, విజయ్ భాస్కర్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## జగన్నాథుని జనయాత్ర పుస్తక ఆవిష్కరణ



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు పట్టణం కు చెందిన వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రాచమల్లు రవిశంకర్ రెడ్డి పొందు పరచిన జగన్నాథుని జనయాత్ర పుస్తక ఆవిష్కరణ విజయవాడలోని తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ పుస్తకం లో 06/11/2017 నుండి 09/01/2019 వరకు, “ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం దిశగా దాదాపు 341 రోజులపాటు 3648 కి.మీ. సాగిన ప్రజాసంకల్ప యాత్ర లో, అప్పటి 13 జిల్లాలలోని దాదాపు కొన్ని లక్షల మంది ప్రజానీకంతో వయో, వర్గ, వర్ణ బేధం లేకుండా సాగిన ఆ నాటి పాదయాత్రకు సచిత్ర రూపమే ఈ “జగన్నాథుని జన యాత్ర”. ఎంతో మంది ప్రజల గుండె చప్పుళ్ళు, ఎన్నో వర్గాల వినతులు, మరెందరో సంక్షేమానికి నోచుకోని బడుగుల వెతలు వెరసి “నవ రత్నాల” పథక అంకురార్పణ, ఇలా ప్రతి అంశం స్పృశించబడడం ఈ పుస్తక విశేషం. అంతేగాక, ఈ పుస్తకం లో మనసు కదిలించే వెతలు, మరెన్నో ఆత్మీయ అనుభూతులు, యాత్ర సాగిన తీరు ప్రతి అంశం రోజూ వారీగా పొందుపరచటం జరిగింది. భవిష్యత్తు భావి రాజకీయాలకు, నాయకుల పాదయాత్రలకు మా “జగన్నాథుని జన యాత్ర”పుస్తకం ఒక దిక్సూచి లా ఉండగలదని, ఎంతో విలువైన సమయాన్ని వెచ్చించి, ఎన్నో చిత్రాలు, ఎంతో సమాచారంతో తన పాదయాత్రకు అమూల్యమైన పుస్తక రూపం ఇచ్చిన నన్ను వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించడం జరిగింది అని రాచమల్లు రవిశంకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యులు వై.యస్.అవినాష్ రెడ్డి పాల్గొన్నారు.

## పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

### మహిళలకు భారీ ఎత్తున చీరలు పంపిణీ చేసిన – సతీమణి పాలకొండు లక్ష్మీదేవి





**అట్లూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్ కోసం నిరంతరం శ్రమిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు కార్య కర్తల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్న యువనాయకుడు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43వ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం అట్లూరు మండలం కుంభగిరి పంచాయతీ పరిధిలోని ఎస్?.వెంకటాపురం లో పుట్టినరోజు వేడుకలను అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు పాలకొండు రాజశేఖర్ రెడ్డి సతీమణి పాలకొండు లక్ష్మీదేవి పాల్గొని 43 కేజీల భారీ కేక్‌ను కట్ చేశారు అనంతరం పాలకొండు రాజశేఖర్ రెడ్డి మహిళలకు ఏర్పాటు చేసిన 800 చీరలను ఆయన సతీమణి పాలకొండు లక్ష్మీదేవి చేతుల మీదుగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాజారెడ్డి, జెసిబి సుబ్బారెడ్డి,కృష్ణారెడ్డి పరశురాముడు, మల్లెం కొండయ్య, వెంకటసుబ్బయ్య, సాంబశివారెడ్డి, పెంచలయ్య, నరసింహులు, రొండా చంద్రమ్మ, పాలకొండ సావిత్రి, వెంకటసుబ్బమ్మ, రాధమ్మ, చిన్నక్క జయమ్మ తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం యొక్క ధ్యేయం

### టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి





కమలాపురం, మేజర్‌న్యూస్: రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుతా నరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని దేవరాజు పల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ పశువర్ధక శాఖ సంయుక్తంగా నిర్వహించిన రైతులకు ఒంగోలు జాతి గిత్తలు, ఉచిత వేరుశనగ విత్తన కాయల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి కలిసి ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రైతు సంక్షేమం కోసం ఒంగోలు జాతి గిత్తలను ఉచితంగానే అందిస్తుందని వీటి పోషణకు రెండు బస్తాల దాన కూడా ఉచితంగా ఇస్తుందని తెలిపారు. అదేవిధంగా ఈ గిత్తలను తీసుకెళ్లిన రైతులు వాటిని పోషించి ఆదాయాన్ని పొందవచ్చునున్నారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడుతుందని రైతులకు అన్ని విధాలుగా మేలు చేసేందుకే రైతు భరోసా కేంద్రం లో జాతీయ ఆహార, పోషకాల భద్రత వంట నూనెలు, నూనె గింజలు జాతీయ పథకం2025,2026 కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేసి రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ప్రతి రైతు అధికారుల సూచనల మేరకు పాత పద్ధతిలో పంటలు వేసి అధిక దిగుబడులు తీయాలని రైతులకు తెలిపారు. ప్రతి రైతు తమ భూమిని సారవంతం ఆయే విధంగా ఎరువులు వాడాలన్నారు అధికంగా ఎరువులు పురుగుల మందులు వారణ వలన భూమి 10 సంవత్సరాలలో చౌడు భూమ్మీగా మారే అవకాశం ఉందని రైతులు అవసరమేరకే ఎరువులు పురుగుల మందులు వాడాలన్నారు పకృతి వ్యవసాయం ద్వారా వ్యవసాయం చేస్తే మంచి దిగుబడి వచ్చి లాభాలు చేకూరుతుందని ప్రతి రైతు ఎక్కువ భాగం ప్రకృతి వ్యవసాయమే అలవాటు చేసుకోవాలన్నారు. ప్రతి రైతు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా ప్రస్తుతము ఇక్కడ రైతులకు ఇస్తున్న ఉచిత వేరుశనగ కాయలు తీసుకువెళ్లను రైతులు తమ పొలంలో పండించి వాటిని దాచుకోవాలని మరుసటి ఏడాది అవే విత్తనాలతో పంటలు పండించుకుంటే రైతులకు విత్తనాలు కొనే బాధాత తప్పుతుందన్నారు అధిక శాతం నూనె గింజలను ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని అలా దిగుమతిని తగ్గించి మన ప్రాంతంలోనే నూనె శాతం పెంపొందించేందుకు ఇలాంటి కొత్తరకం విత్తనాలను అందిస్తుందన్నారు మన కమలాపురం మండలంలోని దేవరాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో దాదాపు 159 క్వింటాల దాదాపు పదివేల రూపాయలు విలువ చేసే వేరుశనగ విత్తన కాయలను ఈ కార్యక్రమాన్ని మొదటిగా ఉచితంగా పంపిణీ చేసి ప్రారంభిస్తున్నామన్నారు ప్రస్తుతము ఒక రైతుకు 90 కేజీల ప్రకారం 159 మంది రైతులకు ఇతర అందిస్తున్నామన్నారు. మీకున్న భూమిలోనే ప్రస్తుతం మీరు తెలుసుకున్న తీసుకెళుతున్న విత్తనాలను పండించుకోవాలని వాటిని అలాగనే ఎత్తిపెట్టుకొని మరుసటి ఏడాది కూడా వాటితో పంటలు పండించుకోవడం ద్వారా ఆర్థిక భారాన్ని తగ్గించుకోవచ్చు అన్నారు. ప్రస్తుతము మీకు అందిస్తున్న వేరుశన విత్తనాలు ఎక్కువ శాతం తెగులను ఎదుర్కొంటాయని అదేవిధంగా మచ్చ తెగులు దరి రాకుండా అన్ని రకాల తెగులను ఎదుర్కొని పంట అధిక దిగుబడి వస్తుందన్నారు. ఒకవేళ పండించిన పంట అధికంగా ఉంటే రైతే మార్కెట్ ద్వారా హెచ?ఎల్ కంపెనీ హైదరాబాదులో ఉందని ఆ కంపెనీ ద్వారా మీరు పండించిన పంటలను కొనుగోలు చేస్తారన్నారు దీని ముఖ్య ఉద్దేశం వేరుశనగలు నూనె శాతం పెంపొందించుకోవాలన్నా మంచి దిగుబడి సాధించాలన్న రైతులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేపడుతుందన్నారు, వీటితోపాటు గ్రామాల్లో అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తున్నామని కోట్ల రూపాయలు నిధులు తెప్పించి అన్ని గ్రామాలలో సిసి రోడ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు,ప్రస్తుతము అన్ని ప్రధాన రహదారులలో తారు రోడ్లు వేశామని అదేవిధంగా త్వరలో కమలాపురం క్రాస్ రోడ్ నుంచి దేవరాజు పల్లి గ్రామం వరకు డబుల్ రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదన పంపామని అవి రాగానే రోడ్డు విస్తరణ చేసి తారు రోడ్డు వేస్తామని వారు తెలిపారు. అదేవిధంగా కమలాపురం ప్రజల చిరకాల కళ అయిన రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని మరో 10 రోజులలో ప్రారంభిస్తున్నామన్నారు. ఇప్పుడు శంకుస్థాపనలకు పరిమితం కాకుండా వెంటనే పనులు ప్రారంభిస్తున్నామని ఆ బ్రిడ్జి పూర్తి అవ్వగానే ప్రజల కల నెరవేర్చడమే అవుతుందన్నారు. ఎక్కడైనా సిసి రోడ్లు అవసరమైతే ఇంకా నిధులు ఉన్నాయని తమ దృష్టికి తీసుకొస్తే ఆ ప్రాంతాలలో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పశువర్ధక శాఖ జెడి ఎన్ ఎ శ్రీనివాసులు, డాక్టర్ తిమ్మారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,ముత్తయ్య,మల్లికార్జున్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడిఏ నరసింహారెడ్డి, ఏవో సరస్వతి, నాగిరెడ్డి,రాఘవరెడ్డి,వాసుదేవరెడ్డి,ఓబయ్య, రైతులు వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఈసీ గంగిరెడ్డి జయంతి వేడుకలు



పులివెందుల మేజర్ న్యూస్ : ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ ఈసీ గంగిరెడ్డి జయంతి వేడుకలను పులివెందుల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈసీ గంగిరెడ్డి జయంతి సందర్భంగా మెకానిక్ శేఖర్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని అందుల ఆశ్రమం వద్ద ఈసీ గంగిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి. వైఎస?ర్సిపి పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యంలో గంగిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య వృత్తిలో ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు వైద్యులు అందరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని వైద్య వృత్తిని కొనసాగించాలన్నారు కార్యక్రమంలో వైఎస?ర్సిపి సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి కనక శ్రీరాములు జగదీష్ వీరారెడ్డి మహిళలు తదితరులు పాల్గొన్నారు

## వివేకానంద సేవాశ్రమంలో అవ్వ,తాతలతో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**కాశినాయన మేజర్ న్యూస్ :** కాశినాయన మండలం ఓబులాపురం సగిలేరు ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమంలో హాలో బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను అవ్వ తాతలతో కలిసి ఘనంగా నిర్వహించారు. అవ్వ తాతలతో కలసి కేక్ కటింగ్ చేశారు. అనంతరం ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం దేశ విదేశాలకు వెళ్లి పెట్టుబడును తీసుకువస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక నాయకుడు నారా లోకేష్ అన్నారు. విద్యావ్యవస్థలో నూతన వరవడులు సృష్టిస్తూ పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభివృద్ధి కోసం ఎంతో పాటుపడుతున్నారు అన్నారు. రితేష్ రెడ్డి నాయకత్వం లో అవ్వ తాతల మధ్య నారా లోకేష్ అన్న జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా సంతోషంగా ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**కలసపాడు మేజర్న్యూస్ :** మండలంలోని కలసపాడు మండలం లో వసంత పంచమి వేడుకలను ప్రిన్సిపల్ చిత్తా, ప్రభావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రారంభమైన వసంత పంచమి రోజున సుమారు 40 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసాన్ని ప్రారంభించటం గొప్ప శుభ పరిణామం ఆమె అన్నారు. ఈ అక్షరాభ్యాసంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఈ సంవత్సరం అంతయు భగవంతుడు మంచి జ్ఞానమును అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాయలసీమ అభివృద్ధి కోసం ఫిబ్రవరి 11,12,13 తేదీల్లో ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బైక్ జాత

కడప ఎడ్యకేషన్ మేజర్ న్యూస్: రాయలసీమ ప్రాంత అభివృద్ధికి కీలకమైన కడప ఉక్కు పరిశ్రమ, కడప--బెంగళూరు రైల్వే లైన్, పులివెందుల మెడికల్ కళాశాలపై పాలకుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ప్రజలు ప్రతిఘటనకు సిద్ధం కావాలని రాయలసీమ అభివృద్ధి వేదిక కన్వినర్ ఓబుల్ రెడ్డి, ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జోగిరామిరెడ్డి, ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్ పిలుపునిచ్చారు.శుక్రవారం కడప ప్రెస్ క్లబ్‌లో ఫిబ్రవరి 11,12,13 తేదీల్లో జరగనున్న బైక్ జాతకు సంబంధించి ఆర్ఎస్ఎఫ్ రూపొందించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ బైక్ జాత కన్యాతీర్థం నుండి ప్రారంభమై పులివెందుల మెడికల్ కళాశాల, కడప--బెంగళూరు రైల్వే లైన్ ఆగిపోయిన పెండ్లిమర్రి వరకు కొనసాగుతుందని, అనంతరం కడపలో బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధికి కీలకమైన కడప ఉక్కు పరిశ్రమకు శిలాఫలకం వేసి రెండు దశాబ్దాలు పూర్తైనా ఇప్పటికీ నిర్మాణం ప్రారంభం కాకపోవడం తీవ్ర అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నా శిలాఫలకాలు వేయడం, హామీలు ఇవ్వడం తప్ప పరిశ్రమ నిర్మాణం చేయలేదని విమర్శించారు. ఈ పరిశ్రమ పూర్తయితే 10 వేల మందికి ప్రత్యక్షంగా, లక్ష మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని, కానీ ప్రభుత్వాల నిర్లక్ష్యంతో యువత బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్నారని తెలిపారు. అలాగే కడప--బెంగళూరు రైల్వే లైన్?కు 2008లో రూ.2700 కోట్ల బడ్జెట్‌తో కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఐదేళ్లలో పూర్తి చేస్తామని శిలాఫలకం వేశారని గుర్తు చేశారు. ఇప్పటివరకు రూ.358 కోట్లు ఖర్చు చేసి పెండ్లిమర్రి వరకు కేవలం 21 కిలోమీటర్ల రైల్వే లైన్ మాత్రమే పూర్తయిందని, రాయచోటి, మదనపల్లి ప్రాంతాల్లో భూసేకరణ జరిగినప్పటికీ ప్రాజెక్ట్ నిలిచిపోయిందని తెలిపారు. ఈ రైల్వే లైన్ పూర్తయితే బెంగళూరుకు రవాణా సులభతరం అవడంతో పాటు ఉద్యోగాలు, వ్యాపారాలు, విద్య, వైద్య అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా



ఉంటుందని అన్నారు. ఇప్పటికే ఖర్చు చేసిన వందల కోట్ల రూపాయలు నిరుపయోగంగా మారాయని విమర్శించారు. పులివెందుల మెడికల్ కళాశాలను పీపీపీ విధానంలో ప్రయివేటీకరణ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. దీనివల్ల తక్కువ ఖర్చుతో వైద్య విద్య, వైద్యం పొందే అవకాశం కోల్పోతారని, వైద్య విద్య మరియు వైద్యం పూర్తిగా ధనికుల చేతిలోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ అంశాలపై ప్రజల ఆక్రోశాన్ని ప్రభుత్వానికి తెలియజేయడానికే బైక్ జాత నిర్వహిస్తున్నామని, జిల్లా యువత, విద్యార్థులు, మేధావులు, ప్రజలు ఈ ఉద్యమాన్ని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనతాదళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు సంగటి మనోహర్, అఖిలపక్ష కమిటీ కన్వినర్ సీఆర్‌వీ ప్రసాద్, దళిత మిత్ర సంఘం అధ్యక్షులు కైపు రామాంజనేయులు, లోకసత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు దేవర శ్రీకృష్ణ, హైకోర్టు అడ్వకేట్ అమీన్ పీరా, జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక జిల్లా నాయకులు ఎస్.వి.రమణ, ఆర?స?ఫ్ జిల్లా అధ్యక్షులు వంశీ, ఉపాధ్యక్షులు బాలు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యారణ్య గురుకులం పాఠశాలలో వసంత పంచమి వేడుకలు



**కలకడ మేజర్ న్యూస్ :** మాఘ మాస శుక్లపక్షం వసంత పంచమి వేడుకలు శ్రీ విద్యారణ్య గురుకులంలో ప్రముఖ కవి, అష్టావధాని శ్రీ లోకా జగన్నాథ శాస్త్రి ముఖ్య అతిథిగా వచ్చి, జ్యోతి ప్రజ్వలనం తో మొదలు అయిన తర్వాత విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు వసంత పంచమి రోజున అక్షరాభ్యాసంలో వారి పిల్లల చేత ఓం నమఃశివాయ సిద్ధం నమః అని అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. జగన్నాథ శాస్త్రి గారు సరస్వతీ శ్లోకం విద్యార్థుల చేత వల్లె వేయించి ,మంచి విద్యాబుద్ధులు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని దీవించారు .ఈ రోజు విద్యార్థులు పుస్తకాలకు మరియు కలములకు పూజ చేయించారు. ప్రశాంతతకు నిలయమైన శ్రీవిద్యారణ్య గురుకులం సరస్వతి,లక్ష్మి కటాక్షములతో శోభిల్లాలని జగన్నాథ శాస్త్రి గారు దీవించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు వై.వి.రమణ గారు పాల్గొని విద్యార్థులను దీవించారు .ఈకార్యక్రమంలో విద్యార్థులు,తల్లితండ్రులు, ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు పాఠశాల చైర్మన్ వీరమ నాయుడు గారు మరియు డైరెక్టర్లు పుల్లారెడ్డి,శివారెడ్డి గార్లు పాల్గొని వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

## సచివాలయం ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా వైద్యాధికారికి వినతి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : గ్రామ,వార్డు సచివాలయాలలో పనిచేస్తున్న హెల్త్ సెక్రటరీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అన్నమయ్య జిల్లా కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసరుకి గ్రామ,వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.లీలావవతి మాట్లాడుతూ సచివాలయం ఏఎన్ఎంలకు అనేక సర్వేలతో మానసికంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి ఇస్తున్నటువంటి ఎన్సీడీసీడీ సర్వే,ఆర్.బీ ఎస్కె,ఎం.సీ.హెచ్ సర్వీసెస్,రొటీన్ ఇమ్యూనిజషన్ ప్రోగ్రాం, ఆర్.సీ.హెచ్,ఏఎన్ఎం ఏపీ హెల్త్ యాపులో దాదాపు 40 సబ్ యాపులలో డేటా అప్లోడ్ చేయాల్సి ఉన్నందున ఎంఏయుడి డిపార్ట్మెంటులో,ఇంటి పన్ను వసూలు చేయటం,పెన్షన్ పంపిణి,కౌశలం,యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే,జియో టాగ్,డోర్ టు డోర్ క్యాంపెయిన్,పురమిత్ర యాప్ డౌన్లోడ్ వర్క్,సర్వేలు కేటాయించటం వలన సచివాలయ ఏఎన?ంలకు ఒత్తిడితో కూడిన పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.దీని వలన దాదాపు రాష్ట్రవ్యాప్తంగా ఏఎన?ంలు అధిక ఒత్తిడి కారణంగా చనిపోతున్నారని తెలిపారు.కావున పంచాయతీరాజ్ నుంచి ఇస్తున్నటువంటి సర్వేలు మరియు ఇతర పనుల నుంచి మినహాయింపునివ్వాలని కోరారు.ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పెద్దమండ్యంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

పెద్దమండ్యం,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గం,పెద్దమండ్యం లో ఏపీ ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.మండలం అధ్యక్షులు జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తమ అభిమాన నాయకుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. జిట్టా వెంకటరమణ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా రాష్ట్ర విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని,అదేవిధంగా ఐటీ శాఖ మంత్రిగా అనేక పరిశ్రమలను తీసుకొచ్చి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు..ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నారా శ్రీనివాసులు,అవికే నాయక్ తాండ సర్పంచ్ నటరాజ్ నాయక్,యూనిట్ ఇంచార్జిలు బిక్కా మధూకర్ యాదవ్,ప్రదీప్,ఎల్.ఐ.సి శ్రీనివాసులు,తాలూకా తెలుగు యువత నాయకులు వీర ఓబులేసు,గ్రామఅధ్యక్షులు పాపేపల్లి పెద్దన్న,అడపా రామాంజులు, ఇస్మాయిల్, కోటకొండ ఆనందా, మహేశ్వర్ రెడ్డి, రౌనక్ హుస్సేన్,భరత్, చౌడప్ప, రామ్మోహన్, తులసీధర్ నాయుడు, కలిచెర్ల అక్బర్, గరి బున్నీషా, ఉదయ్ భాస్కర్, ఆర్.ఎం.పి డాక్టర్ రమేష్, మండల 17 గ్రామాల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

